




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 295, పేజీలు : 10+4 వెల : 6.50


చిరంజీవిని అభినందించిన గవర్నర్ 2లో

కోర్టు పత్రాల చోరీ కేసు సిబిఐకి




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.


## ఇసి గోయల్ నియామకం తీరు సరైనదేనా?



### కేంద్రాన్ని మళ్లీ ప్రశ్నించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషనర్ల నియామకంలో వ్యవహరిస్తున్న తీరుపై రెండు రోజులుగా నిప్పులు చెరుగుతున్న సుప్రీం కోర్టు గురువారం మరోసారి అదేస్థాయిలో స్పందించింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ను మెరుపు వేగంతో నియమించాల్సిన అవసరం ఏమొచ్చిందని సుప్రీంకోర్టు కేంద్రాన్ని నిలదీసింది.

ఎన్నికల కమిషనర్ల స్వతంత్ర ప్రతిపత్తిని విచారణ జరుపుతున్న ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వరుసగా మూడవ రోజు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషనర్‌గా మాజీ ఐఎఎస్ అధికారి అరుణ్ గోయల్ నియామకానికి సంబంధించిన ఫైల్లను తమ ముందు ఉంచాలని బుధవారం ఆదేశాలు ఇచ్చింది. దీంతో కేంద్రం గురువారం సదరు ఫైళ్లను సుప్రీంకోర్టుకు అందించింది. ఎన్నికల కమిషనర్ నియామకం కోసం షార్ట్ లిస్ట్ చేసిన నలుగురిలో ఒకరిని న్యాయమంత్రి ఎంపిక చేస్తారని, మే 15వ తేదీ నుంచి కేంద్ర ఎన్నికల కమిషనర్ పోస్టు ఖాళీగా ఉందని, నాటి నుంచి నవంబరు 18వ తేదీ వరకు ఏం జరిగిందో చెప్పాలని రాజ్యాంగ ధర్మాసనం ఏజీని నిలదీసింది. కానీ ఈ నెల 18న అరుణ్ గోయల్ పేరుపై ప్రతిపాదన రాగానే అదే రోజు కేంద్రం ఆమోదించాల్సిన అవసరం ఏమొచ్చిందని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది. ప్రధాన మంత్రి కూడా అదే రోజు ఈప్రతిపాదనకు ఆమోదం తెలపడాన్నీ తప్పు బట్టింది. తాము కేంద్రంతో ఘర్షణ కోరుకోవడం లేదని కానీ ఇదంతా తప్పని అనిపించడం లేదా అని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ సందర్భంగాతాము గోయల్ అర్హతల గురించి ప్రశ్నించడంలేదని, కేవలం ఆయన నియామకం జరిగిన తీరుపైనే అభ్యంతరాలు ≫2

## గుజరాత్ మొదటిదశ ఎన్నికల్లో 21% నేర చరితులే 5లో

# సకాలంలో 'జగనన్న ఇళ్లు'

- ఈ ఆర్థికవత్సరంలో రూ. 5655 కోట్ల వ్యయం
- గృహ నిర్మాణం, టిడ్కో ఇళ్లపై సిఎం జగన్ సమీక్ష
- మొదటివిడతలో 1,10,672 మంది లబ్ధిదారులకు అప్పగింత
- వ్యర్థ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంట్ ప్లాంట్లు



**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగనన్న ఇళ్ళ నిర్మాణం మరింత వేగవంతగా, మంచి నాణ్యత్తో జరగాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇప్పటి వరకు ఈ ఇళ్ళ నిర్మాణానికి రూ.5,655 కోట్లును ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యయం చేసామన్నారు. మనం ఇస్తామన్న నిర్దిష్ట వ్యవధిలో లబ్దిదారులకు ఇళ్ళను అందించాలన్నారు. ఇళ్లులేని వారందరికి ఇళ్లు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మనం అనుకున్నట్లుగానే మొదటి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణ శాఖపై సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం గురించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణను నిర్వహించాలన్నారు. లే అవుటుల్లో పర్యటన సందర్భంగా వెళ్లిన అధికారులు ఇళ్ళ నిర్మాణంపై ప్రగతిని సమీక్షించాలన్నారు. ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సిఎం జగన్ అభిప్రాయపడ్డారు. ఇళ్ళ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే లబ్దిదారులకు మనమీద నమ్మకం కలుగుతుందన్నారు. ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం, విద్యుత్తు. మురుగునీటి పారుదల అనుకూలత ఉండాలన్నారు. ఆప్షన్-3ని ఎంపిక చేసుకున్న లబ్దిదారులు ఇళ్ళ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. వారికి లేఅవుట్ల వారిగా ప్రాధాన్యత పరంగా పనులు గుర్తించి. అనుకున్న సమయానికి ఆ పని పూర్తయ్యేలా చూడాలన్నారు. దీని వల్ల ఇళ్ళ నిర్మాణంలో చెప్పుకోగదగ్గ ప్రగతి కనిపిస్తోందన్నారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దు అన్నారు. ప్రతి దశలోను నాణ్యతా నిర్ధారణ పరీక్షలు జరగాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో క్వాలిటీని నిరంతరం పాటించడానికి ఎస్ఓపీలను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ సచివాలయాల్లో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను విస్తృతంగా వాడుకోవాలన్నారు.

ఇళ్ల నిర్మాణంలో క్వాలిటీ ప్రమాణాలు పాటించే విషయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ఇళ్ళు పూర్తయ్యే సరికి మూడు రకాల మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. విద్యుత్తు, మంచినీరు, డ్రైనేజీ సదుపాయాలు తప్పని సరిగా ఉండాలన్నారు. మిగిలిన మౌలిక సదుపాయాలను వృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ పనులకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్‌ల సిద్ధం అయ్యాయని సమావేశంలో అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రాష్ట్రంలో ఎట్టి పరిస్దితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళు అప్పగిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.

ఇప్పటికే 40,576 మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళను అప్పగించినట్లు వివరించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్ళను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు, మొదటి విడుతలో ఇళ్ళను అందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు. పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్వహణ బాగుండాలన్నారు. టిడ్కో ఇళ్ళను పట్టించుకోకపోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన ఏరకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు. ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు.

విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ళ నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సీఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకో ≫2

## 26 జిల్లాలకు వైఎస్సార్సీ సారథులు

- పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి
- రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం


చెవిరెడ్డి భాస్కరరెడ్డి


చెరుకువాడ శ్రీరంగనాథరాజు


పేర్ని నాని


ఆళ్ల నాని


వెల్లంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ, నవంబరు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు జాబితాను వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. వారితోపాటుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లును ప్రకటించింది. ఈ జాబితాను అనుసరించి 26 జిల్లాలకు జిల్లాల వారిగా నియమితులైన పార్టీ అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం ధర్మాన కృష్ణదాస్, విజయనగరానికి మజ్జి శ్రీనివాస రావు, పార్వతీపురం మన్యం జిల్లాకు పరీక్షిత్‌రాజు, అల్లూరి సీతారామరాజుకు కోటగుళ్ల భాగ్యలక్ష్మి, విశాఖపట్టణానికి పంచకర్ల రమేష్, అనకాపల్లికి కరణం ధర్మశ్రీ. కాకినాడకు కురసాల కన్నబాబు, అంబేద్కర్ కోనసీమకు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, తూర్పుగోదావరి జిల్లాకు జక్కంపూడి రాజా, పశ్చిమగోదావరి జిల్లాకు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఏలూరుకు ఆళ్ళనాని, కృష్ణాకు పేర్ని నాని, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాకు వెల్లంపల్లి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లాకు డొక్కా మాణిక్య వర ప్రసాద్, బాపట్లకు మోపిదేవి వెంకటరమణ, పల్నాడుకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ప్రకాశం జంకె వెంకటరెడ్డి, నెల్లూరుకు ≫2



## హైకోర్టు జడ్జిల బదలీకి సిఫారసు

### ఎపి, తెలంగాణ, తమిళనాడు నుంచి న్యాయమూర్తుల మార్పులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** దేశంలోని పలు హైకోర్టుల జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు ఎపి, తెలంగాణ, తమిళనాడు హైకోర్టులకు చెందిన ఏడుగురు జడ్జీలను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం గురువారం నాడు సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ కన్నెగంటి లలితను కర్ణాటక హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టుకు చెందిన మరో జడ్జీ జస్టిస్ నాగార్జున్‌ను మద్రాసు హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మద్రాసు హైకోర్టుకు, ఏపీ హైకోర్టుకు చెందిన మరో జడ్జీ జస్టిస్ ≫2

## 'వసంత', రమేష్‌ల రగడకు తెర



### రాజీ కుదిర్చిన సజ్జల

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మైలవరం నియోజకవర్గంలో సిటింగ్ వైకాంగ్రెస్ ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, మంత్రి పెడన ఎంఎల్ఏల నడుమ తలెత్తిన విభేదాలకు ఒక రకంగా తెరపడింది. ఈ ఇద్దరు నేతల వైఖరిపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కృష్ణప్రసాద్, జోగి రమేష్‌లను వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విడివిడిగా పిలిపించి మాట్లాడారు. కెపి కొన్నిఅంశాల్లో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. 2018 పార్టీ అభ్యర్థిగా టిడిపికి చెందిన దేవినేని ఉమాపై కృష్ణప్రసాద్ గెలిచారు. తెలుగుదేశం పార్టీ కచ్చితంగా మేజార్టీని ఇచ్చే స్థానాల్లో కెపిమంచి మేజార్టీ సాధించారు. టీడీపీకి సంప్రదాయకఓటును వసంత కొల్లగొట్టారు. ఆయన నానయనమ్మ పుట్టిన ఊరు నియోజకవర్గంలో ఉండటం, విస్తారంగా నియోజకవర్గంలో ఉన్న బంధుత్వం కలిసి వచ్చాయి.

జగన్ ప్రభంజనం కుడా ఆయనను 10వేలకుపైగానే ఓట్ల మేజార్టీతో గెలిచారు. ఇదే నియోజకవర్గంకు చెందిన జోగి రమేష్ అప్పటికి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుల సహకారంతో పెడన నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే 2014లో ఆయన పట్టుబట్టి మరి మైల వరంలో పోటీ చేసి, దేవినేని ఉమాతో ఓడిపో యారు. ఆయన 2019లో పెడన నుంచి గెలిచారు. రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. కొద్ది నెలలుగా ఆయన మైలవరం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. అందుకు అనుగుణంగా ఆయన క్యాడర్ హంగామా చేస్తోంది. ఈ పరిణామం తనకు ఇబ్బందిగా ఉందని వసంత కృష్ణ ప్రసాద్ అదిష్టానానికి తెలుపుతున్నారు. నియోజకవర్గంలో ఆయన మంచి పట్టునే సాధించారు. మూడు రాజధానుల పరిణా ≫2

## 14 మంది పింఛనుదారులకు రూ. 4 లక్షల జరిమానా

### ఇప్పటం కేసులో పిటిషనర్లకు హైకోర్టు చురకలు

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయం వివాదాలకు దారి తీసిన ఇప్పటంలో నిర్మాణాలను అక్రమంగా కూల్చి వేసారనే అభియోగ ఘటనలో పిటిషనుదారులకు ఏపీ హైకోర్టులో చెదు అనుభవం ఎదురయింది. ఇప్పటం గ్రామంలో అక్రమ నిర్మాణాల తొలిగించారంటూ హైకోర్టుకు వెళ్ళిన 14 మంది పిటిషనర్లు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున హైకోర్టు జరిమానా విధించింది. కోర్టును తప్పుదోవ పట్టించినందుకు 14 మందికి 14 జరిమానాను కోర్టు విధించింది. అయితే తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని కోర్టుకు అబద్దం చెప్పి పిటిషనర్లు స్టే తెచ్చుకున్నారు. ఈ కేసును విచారిస్తున్న సందర్భంలో హైకోర్టుకు పిటి షన్ తరవు న్యాయవాది అక్రమణల కూల్చివేతకు సంబంధించి ముందస్తు నోటీసులు ఇచ్చినట్లు న్యాయస్దానం ఎదుట అంగీకరించారు. షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికి ఇవ్వలేదంటూ కోర్టుకువచ్చి కూల్చివేతపై పిటిషన్ దారులు స్టేపొందారు. వారిలా చేయడంపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో క్రిమినల్ కోర్టుధిక్కరణ కింద ఎందుకు తీసుకోరాదో వివరించాలని పిటిషనర్లును ఆదేశించారు. 14మంది పిటిషన్లు తమ ఎదుట హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది.


# కళాకారులకు ఇతోధిక ప్రోత్సాహం

### జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలలో మంత్రి రోజా

### జోనల్‌స్థాయి పోటీలు ప్రారంభం


గురువారం గుంటూరులో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జోనల్‌స్థాయి పోటీలను జ్యోతివెలిగించి ప్రారంభించిన మంత్రి రోజా. చిత్రంలో మంత్రి అంబటి , ఎమ్మెల్సీలు తదితరులు

**గుంటూరు, నవంబరు24, ప్రభాతవార్త ప్రతినిధి:** కళామతల్లి ముద్దుబిడ్డలకు సరైన గుర్తింపు కల్పించటం కోసమే జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు ద్వారా ఒక గొప్ప వేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్రపర్యాటక, యువజన సర్వీసులు, క్రీడలు, సాంస్కృతి శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జోనల్‌స్థాయి పోటీల ప్రారంభ సభను మంత్రులు రోజా, అంబటి రాంబాబు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ వంగపండు ఉషా, గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిప్రారంభించారు. మంత్రి రోజా మాట్లాడుతూ, గుంటూరు జిల్లాకు చెందిన బుర్రిపాలెం బుల్లోడు, అందాల నటుడు సూపర్‌స్టార్‌కృష్ణ, కళారంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రానికి సిఎంగా సేవలందించిన ఎన్టీఆర్ పుట్టిన ఎన్టీఆర్ జిల్లాకు చెందిన కళాకారులు జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో కళాకారుల వివరాలు నమోదు కోసం పోటీలో పాల్గొంటున్న కళాకారులందరూ వారి వివరాలను నమోదుచేసుకోవాలన్నారు. దీని ప్రకారం కళాకారులకు సంక్షేమ పథకాలు అమలు చేయటంతో పాటు జాతీయ, అంతర్జాతీయ ≫2



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ప్రి-బడ్జెట్ సమావేశం దృశ్యం

## నెల్లూరు కోర్టులో పత్రాలు చోరీ కేసును
# సిబిఐకి అప్పగించిన హైకోర్టు

**విజయవాడ,నవంబర్24,ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరు కోర్టులో పత్రాలు చోరీ కేసు విషయంలో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకొంది. కేసును సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పికె మిశ్రా ఆదేశాలు జారీ చేసారు.ఈ కేసులో రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సరైన దిశలో జరగడంలేదని నెల్లూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి (పీడిజె) హైకోర్టు నివేదికను సమర్పించారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన హైకోర్టుకు తన నివేదికలో వివరించారు.ఈ నివేదిక ఆధారంగా హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. విచారణను చేపట్టింది.కేసును సిబిఐకి అప్పగించినా తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఏపీ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ రామ్ ఇప్పటికే ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు.

ఆ సందర్భంలో ఇప్పటి వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తిరిగి గురువారం మళ్లీ ఈ కేసు విచారణకు హైకోర్టు చేపట్టింది. చోరీ కేసును సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్న పోర్జరీ, చీటింగ్, తప్పుడు పత్రాల సృష్టి కేసుకు సంబంధించిన ఆధారాలు ఈ ఏడాది ఏప్రిల్‌లో నెల్లూరు నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి చోరీకి గురయ్యాయి.

# చిరంజీవిని అభినందించిన గవర్నర్

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 పురస్తారానికి ఎంపికైన చిరంజీవికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవ కమిటీ మెగాస్టార్ చిరంజీవిని ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2022 పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అభినందనలు తెలిపారు. గోవాలో ప్రారంభమైన 53వ అంతర్జాతీయ బారత చలనచిత్రోత్సవాల సందర్భంగా చిరంజీవికి ఈ అరుదైన గౌరవాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. మెగాస్టార్‌గా అభిమానులతో పిలుపునందుకునే చిరంజీవి 150కి పైగా చిత్రాలలో తనదైన నటనతో అందరినీ అలరిస్తున్నారని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కేవలం నటునిగానే కాక, రక్తనిధి నిర్వహణతో పరోపకారిగా,కేంద్ర మంత్రిగా విభిన్న రూపాలలో సేవలందించారని ప్రస్తుతించారు. నాలుగు దశాబ్ధాలుగా 150కి పైగా చలనచిత్రాలలో నటించి అద్భుతమైన రికార్డులను సొంతం ఏస్తున్న చిరంజీవి ఈ అవార్డుకు అర్హుడని గవర్నర్ పేర్కొన్నారు. చిరంజీవి భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్ నుండి ఒక ప్రకటనను విడుదల చేసారు.

# 'జగనన్న ఇళ్లు'

వాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ళ పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలా జీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం.అందుబాటులో విద్యా,వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు.ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లను వ్యయమవుతుందన్నారు,ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు,.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు ఈ సమీక్షా సమావేశంలో గృహనిరా ్మణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్‌శర్మ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇతోధిక ప్రోత్సాహం

స్థాయిలో మన రాష్ట్ర సాంస్కృతిక, సంప్రదాయాలు ప్రతిభించేందుకు నిర్వహించే కార్యక్రమాల్లో వీరికి అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయ కళలనుభావితరాలకు అందించటమే లక్ష్యంగా ఒక కళాకారిణిగా కళాకారులకు అండగా ఉంటామన్నారు. సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని మొదటగా జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు రాయలసీమ జోనల్‌స్థాయి పోటీలు వెంకన్న పాదాల చెంత ప్రారంభించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో కళలను ప్రోత్సహించటంలో భాగంగా సాంస్కృతిక శాఖ కూచిపూడి నాట్యం పితామహులు వెంపటి చినసత్యం పేరుతో రూ.5లక్షల పురస్కారం, రచయితలకు రెండు లక్షల నగదుబహుమతితో బోయిబీమన్న పురస్కారం అందిస్తున్నామన్నారు. విశాఖలో వంగపండు విగ్రహాన్ని ఆవిష్కరించటంతోపాటు వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం అందించామని, రెండు లక్షలతోప్రతి ఏటా నగదుపురస్కారాన్ని జాతీయ పతాక రూపశిల్పి పింగళివెంకయ్యకుటుంబానికి రూ.75 లక్షల నగదుసాయం అందించి గౌరవించటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల స్రామాట్ అయిన సిఎం జగన్ కళాకారులకు అండగా నిలుస్తూ కళాకారుల పెన్షన్, అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు అందిస్తున్నారని అన్నారు. జోనల్‌స్థాయి పోటీలకు సంబంధించి గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్ కృష్ణాజిల్లాల కళాకారులకు గురు,శుక్రవారాలు పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 29, 30, డిసెంబర్1న రాజమండ్రి, 7,8,9 తేదీల్లో విశాఖలో జోనల్ పోటీలు, ఫైనల్స్ 19, 20 విజయవాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

పోటీల్లో పాల్గొన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందించటంతోపాటు విజేతలకు నగదుబహుమతి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు, రాష్ట్ర సాంస్కృతి శాఖ చైర్మన్ వంగపండు ఉషా,ఎమ్మెల్సీ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, బాపట్ల ఎంపి నందిగం సురేష్, గుంటూరు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌హెనీ క్రిస్టీనా, గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు మహ్మద్ ముస్తఫా,మద్దాళి గిరిధర్ రావు, కిలారి వెంకట రోశయ్య, నంబూరు శంకరరావు,డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ప్రసంగించారు.

కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి సిఇఒ మల్లికార్జునరావు, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, నగర పాలక సంస్థ డిప్యూట మేయర్లు సజీలా, బాలవజ్రబాబు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, ఎన్టీఆర్‌కృష్ణాజిల్లాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.



గురువారం గోవాలో జరిగిన 'ఇఫి' చిత్రోత్సవాల్లో మీడియాతో మాట్లాడుతున్న తమిళ, హిందీ చిత్రాల దర్శకులు

# వైఎస్సార్సీ సారథులు

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కర్నూలుకు బీవై రామయ్య, నంద్యాల కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అనంతపురానికి పైలా నరసింహయ్య,శ్రీ సత్యసాయి జిల్లాకు మాలగుండ్ల శంకరనారాయణ,కడపకు కొట్టమద్ది సురేష్‌బాబు, అన్నమయ్యకు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చిత్తూరుకు కె.నారాయణస్వామి, తిరుపతికి నెదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటరుగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి నియమితులయ్యారు. శ్రీకాకుళం, పార్వతీపుకం, అల్లూరి జిల్లాల కోఆర్డినేటరుగా బొత్స సత్యనారాయణ,విజయనగరం.విశాఖ, అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా వైవీ సుబ్బారెడ్డి, కాకినాడ,తూర్పుగోదావరి. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి,ఏలూరు జిల్లాల కోఆర్డినేటరుగా పిల్లిసుభాష్, మిథున్‌రెడ్డి. కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్లుగా మర్రి రాజశేఖర్, ఆళ్ల అయోధ్యా రామిరెడ్డి, పల్నాడు,బాపట్ల, ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్లుగా బీద మస్తాన్‌రావు,భూమన కరుణాకర్‌రెడ్డి, నెల్లూరు,తిరుపతి,కడప జిల్లాల కోఆర్డినేటర్లుగా బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, అన్నమయ్య, చిత్తూరు. అనంతపురం, సత్యసాయి జిల్లాల కోఆర్డినేటరుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,కర్నూలు.నంద్యాల జిల్లాల కోఆర్డినేటర్లుగా ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలను వైకాంగ్రెస్ పార్టీ అదిష్టానం నియమించింది.

# బదలీకి సిఫారసు

డి.రమేష్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. మద్రాస్ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ వి.ఎం.వేలుమణిని కోల్‌కత్తా హైకోర్టుకు, మరో జడ్జీ జస్టిస్ టి.రాజాను రాజస్తాన్ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం పేర్కొంది. తెలంగాణ హైకోర్టు నుంచి జస్టిస్ అభిషేక్‌రెడ్డిని బదిలీ చేయొద్దని కోరుతూ హైకోర్టు లాయర్లు ధర్నాలు చేశారు, ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా కలిసి వినతిపత్రం అందజేశారు. అయినప్పటికీ అభిషేక్‌రెడ్డి బదిలీ తప్పలేదు.

## వారం - వర్జ్యం

25-11-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,

మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ

విదియ రా.12-44; జ్యేష్ఠ రా.07-50

వర్జ్యం లేదు

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 123685
2nd Prize Rs.7000/- 48205
3rd Prize Rs.3500/-
03347 25966 26182 49141 49721
70077 75143 89645 90236 96376
4th Prize Rs.200/-
0106 0714 2317 2942 5005 5018 5580
7667 9009 9349
5th Prize Rs.100/-
1435 2365 2638 3334 3965 4514 5936
6605 6839 8077
6th Prize Rs.50/-
0101 1544 3181 4594 6261 7615 9244
0120 1669 3203 4606 6315 7690 9351
0145 1683 3390 4811 6333 7719 9375
0286 1692 3463 4833 6430 7742 9530
0400 1828 3486 5039 6442 7885 9710
0437 1913 3599 5124 6732 8057 9779
0601 1933 3899 5289 6762 8378 9794
0684 2089 3987 5295 6870 8439 9843
0688 2226 3988 5341 7171 8708 9931
0824 2354 4121 5509 7295 8759 9965
0867 2460 4248 5738 7311 8954
0911 2660 4344 5884 7363 9007
0966 2712 4527 5900 7391 9041
1251 2900 4540 5902 7464 9065
1429 3089 4545 5921 7614 9088

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 979169
2nd Prize Rs.7000/- 88481
3rd Prize Rs.3500/-
07138 11351 26747 43494 43958
44929 49095 89804 95786 98660
4th Prize Rs.200/-
1620 2794 2984 4307 4497 4674 4877
5827 6458 9521
5th Prize Rs.100/-
2474 4398 4427 6085 6142 7316 7528
8947 9006 9806
6th Prize Rs.50/-
0042 1497 3113 4742 5707 6913 8538
0120 1564 3137 4781 5751 7050 8624
0148 1595 3172 4814 5925 7084 8644
0215 2228 3215 4906 5929 7111 8676
0284 2230 3326 4925 5930 7197 9027
0561 2521 3560 5167 6046 7230 9136
0574 2533 3605 5261 6055 7448 9203
0681 2626 3806 5262 6258 7458 9547
0717 2639 3927 5314 6265 7901 9823
0808 2697 4011 5322 6321 7923 9890
0823 2778 4041 5334 6512 7975
0827 2841 4153 5388 6586 8031
1143 2991 4236 5422 6592 8099
1271 3055 4273 5503 6841 8429
1352 3082 4474 5516 6880 8487

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:24/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 963798
2nd Prize Rs.7000/- 90007
3rd Prize Rs.3500/-
12452 20492 38277 56335 72913
79025 81941 85118 89350 92174
4th Prize Rs.200/-
0304 1568 1732 3473 3561 4556 5476
6403 7460 8506
5th Prize Rs.100/-
0908 1995 2432 2848 3560 3589 3756
3884 8421 9282
6th Prize Rs.50/-
0060 1334 2771 4460 5940 7980 9090
0099 1337 2862 4500 6001 8140 9104
0105 1361 2903 4523 6080 8159 9190
0127 1383 3001 4591 6238 8224 9193
0137 1488 3328 4730 6503 8404 9294
0358 1658 3519 4785 6638 8416 9646
0437 1753 3547 4836 6651 8502 9771
0513 1827 3579 4847 6844 8505 9793
0687 2320 3605 4973 7472 8545 9849
0707 2382 3635 5303 7553 8570 9969
0803 2540 3688 5335 7622 8635
0857 2563 3943 5485 7634 8665
1088 2586 4103 5624 7659 8887
1105 2613 4152 5791 7689 8912
1244 2697 4346 5812 7694 9002

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 482321
2nd Prize Rs.7000/- 01216
3rd Prize Rs.3500/-
05288 05334 05899 07660 08088
10196 19849 37850 51260 97875
4th Prize Rs.200/-
0534 1566 3896 4019 4854 5450 6073
6608 8466 9109
5th Prize Rs.100/-
0662 0836 1747 2243 3453 3781 4566
4877 4985 7265
6th Prize Rs.50/-
0129 1570 2916 4418 5775 7200 8462
0222 1771 2934 4431 5816 7287 8820
0289 1794 3047 4463 5873 7414 8931
0305 1878 3116 4657 5944 7427 9301
0615 1984 3146 4808 6019 7587 9391
0627 2064 3174 4954 6034 7590 9505
0655 2182 3412 5063 6113 7604 9721
0858 2187 3536 5359 6389 7677 9758
0923 2249 3566 5411 6445 7770 9850
0930 2330 3653 5506 6570 7833 9981
0947 2394 3725 5567 6573 7943
1001 2470 3771 5592 6576 8040
1100 2661 4132 5599 6814 8263
1164 2689 4249 5600 6833 8269
1407 2909 4342 5720 7023 8326

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 545247
2nd Prize Rs.7000/- 88087
3rd Prize Rs.3500/-
00283 01682 05425 17161 46696
58129 63491 64708 82258 92565
4th Prize Rs.200/-
1724 1776 2933 3073 3566 5101 5670
7296 7436 8951
5th Prize Rs.100/-
0403 0971 2530 2690 5889 6572 8437
8832 9443 9589
6th Prize Rs.50/-
0124 1564 3015 4692 6042 6889 8293
0134 1596 3327 4740 6063 7065 8397
0142 1859 3409 5068 6072 7068 8446
0198 1879 3484 5132 6079 7079 8469
0205 1937 3518 5150 6109 7184 8833
0546 1997 3533 5224 6151 7243 8988
0917 2165 3593 5334 6185 7446 9152
1015 2170 3646 5371 6385 7500 9530
1083 2197 3659 5392 6394 7722 9729
1111 2216 3727 5395 6395 7855 9972
1187 2300 3833 5458 6439 7912
1201 2337 3872 5630 6451 7950
1367 2511 4077 5673 6468 8133
1421 2629 4108 5810 6539 8252
1477 2995 4357 5842 6561 8276

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 341862
2nd Prize Rs.7000/- 85930
3rd Prize Rs.3500/-
03910 04291 18569 34612 37122
37149 50935 56895 67281 69934
4th Prize Rs.200/-
0521 1351 1881 2553 3083 3956 4367
5386 5814 7905
5th Prize Rs.100/-
0150 2016 4928 5615 6051 7427 9062
9272 9421 9756
6th Prize Rs.50/-
0268 1430 2886 4545 6904 7786 9139
0322 1488 2899 4935 6930 7839 9151
0332 1540 2906 4951 6939 7958 9238
0548 1670 2950 5073 7077 8139 9254
0695 1750 3139 5162 7115 8180 9260
0769 1939 3302 5613 7124 8204 9316
1034 1948 3359 5614 7148 8462 9361
1049 2170 3457 6209 7203 8469 9446
1050 2267 3517 6341 7250 8473 9524
1224 2274 3579 6348 7267 8493 9682
1312 2415 3590 6585 7373 8709
1319 2567 3755 6646 7495 8844
1343 2580 3762 6680 7531 8847
1394 2614 3991 6881 7584 8895
1409 2846 4077 6887 7613 8910

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347380
2nd Prize Rs.7000/- 93688
3rd Prize Rs.3500/-
03982 10042 20474 38046 40784
57896 60459 72519 73650 82819
4th Prize Rs.200/-
0149 2143 3648 4000 4235 5940 6156
7917 7995 9641
5th Prize Rs.100/-
0831 2021 3188 3655 4099 4376 4895
5619 5967 6714
6th Prize Rs.50/-
0164 1373 2675 4279 6131 7741 8920
0226 1471 2726 4368 6197 8051 8987
0297 1568 3011 4608 6256 8062 9093
0342 1963 3063 4683 6313 8176 9339
0392 2067 3303 4775 6369 8222 9417
0406 2088 3374 4855 6538 8347 9513
0457 2173 3421 4959 6660 8364 9744
0502 2205 3543 4999 6670 8383 9775
0512 2206 3610 5103 6800 8503 9837
0600 2303 3719 5245 6810 8506 9851
0992 2324 3850 5262 7061 8537
1195 2414 3909 5266 7189 8761
1210 2523 4036 5438 7459 8794
1225 2546 4068 5545 7611 8802
1246 2556 4232 6031 7709 8804

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 751964
2nd Prize Rs.7000/- 73142
3rd Prize Rs.3500/-
10443 30169 70305 73489 74583
88402 94131 95884 98384 99090
4th Prize Rs.200/-
0133 1764 2201 3177 3477 5810 6995
8617 8687 9269
5th Prize Rs.100/-
0125 3453 4579 4702 5460 5754 7765
8596 8899 9339
6th Prize Rs.50/-
0079 1641 3110 5366 6647 7884 9482
0092 1746 3204 5498 6765 7932 9513
0109 1748 3398 5618 6871 7991 9514
0128 1840 3567 5780 6887 7998 9521
0257 1908 3592 5796 6914 8006 9710
0316 2075 3607 5801 6924 8076 9767
0351 2206 3643 5866 7066 8124 9888
0438 2349 3736 5976 7195 8261 9928
0510 2460 3748 6222 7322 8738 9931
0848 2695 3795 6261 7354 8763 9956
0953 2769 3844 6330 7356 8873
1036 2871 4920 6335 7488 8879
1354 3037 4997 6414 7775 9234
1501 3054 5126 6473 7810 9342
1528 3059 5266 6503 7834 9446

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 522835
2nd Prize Rs.7000/- 36878
3rd Prize Rs.3500/-
01744 04317 23892 26104 28916
44050 61162 85340 86358 93484
4th Prize Rs.200/-
0723 2832 3009 3635 3729 5345 5769
8319 8812 9036
5th Prize Rs.100/-
0656 2564 3305 3666 5109 6798 7285
7409 9473 9602
6th Prize Rs.50/-
0094 1245 2772 4376 5812 7026 8653
0119 1313 2817 4566 5930 7039 8739
0150 1487 3214 4572 6000 7283 8817
0153 1588 3224 4655 6020 7545 8910
0191 1612 3326 4690 6171 7712 9134
0199 1624 3488 4983 6188 8090 9432
0267 1721 3578 5040 6269 8199 9533
0454 1724 3603 5042 6327 8207 9891
0529 1767 3629 5248 6561 8219 9954
0591 1768 3642 5298 6630 8238 9998
0664 1913 3788 5355 6666 8489
0702 2178 4068 5604 6697 8515
0823 2182 4072 5630 6721 8539
0927 2390 4195 5656 6892 8581
1188 2496 4347 5749 6936 8600

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 937483
2nd Prize Rs.7000/- 53106
3rd Prize Rs.3500/-
02116 24493 30558 36695 53910
56304 58513 62183 80485 84009
4th Prize Rs.200/-
0071 2086 2718 3276 6370 8871 8936
9519 9664 9744
5th Prize Rs.100/-
5102 5547 6270 6422 6782 7802 8004
8549 8750 9543
6th Prize Rs.50/-
0044 1394 2442 4239 5739 7757 9295
0134 1452 2462 4317 6143 7785 9358
0246 1459 2535 4330 6237 7845 9389
0293 1475 2577 4554 6363 7853 9415
0392 1799 2658 4834 6451 8031 9417
0431 2012 2947 4910 6865 8076 9649
0702 2030 2959 5038 6892 8085 9699
0708 2135 3047 5136 6932 8173 9738
0727 2141 3151 5207 7186 8472 9759
0784 2161 3295 5320 7368 8558 9877
0790 2216 3438 5344 7524 8645
0912 2237 3848 5468 7567 8654
1027 2365 4024 5516 7604 8763
1277 2390 4127 5618 7704 8771
1296 2437 4234 5674 7725 9156

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 913219
2nd Prize Rs.7000/- 79126
3rd Prize Rs.3500/-
13627 24428 35246 46307 46845
57122 68427 79541 81786 92660
4th Prize Rs.200/-
0156 1073 2635 2704 3131 4644 7178
8398 8885 9442
5th Prize Rs.100/-
0323 0743 3741 4516 5145 5291 6762
7537 9120 9229
6th Prize Rs.50/-
0063 2484 3719 4657 6262 7409 8270
0137 2792 3804 4887 6277 7440 8307
0140 2865 3811 4936 6314 7492 8706
0370 2869 3876 5001 6319 7503 8876
0903 2921 4002 5017 6388 7560 8883
1199 2941 4075 5057 6466 7712 8953
1249 2989 4119 5080 6541 7898 9220
1366 3098 4371 5086 6588 7932 9458
1619 3144 4383 5151 6632 7948 9544
1905 3239 4396 5206 6732 7966 9660
1957 3253 4471 5509 6745 7994
1958 3375 4507 5649 6857 8109
2071 3377 4548 5935 7067 8166
2247 3449 4577 5975 7172 8225
2315 3566 4591 6000 7403 8262

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 745432
2nd Prize Rs.7000/- 89142
3rd Prize Rs.3500/-
12300 23537 34480 45859 56438
67508 78219 89334 91107 91413
4th Prize Rs.200/-
0068 0356 1280 3719 3738 5963 6545
7207 9707 9925
5th Prize Rs.100/-
0166 0554 1152 2792 3009 4662 5187
6532 7928 9330
6th Prize Rs.50/-
0073 1983 2986 4884 6589 7761 8797
0081 1993 3002 5366 6616 7892 8807
0496 2114 3142 5389 6709 7908 8889
0500 2119 3293 5490 6762 8036 9029
0622 2193 3378 5560 6838 8056 9051
0648 2215 3430 5568 6845 8127 9114
0692 2287 3514 5569 6887 8172 9649
0904 2372 3726 5774 6967 8257 9756
1068 2382 3754 5782 7344 8286 9892
1164 2454 3821 5995 7430 8337 9978
1252 2596 3896 6043 7503 8432
1777 2675 3900 6275 7547 8557
1790 2774 4340 6318 7591 8579
1800 2857 4347 6477 7678 8604
1843 2866 4518 6478 7688 8615

## బిసి కులాల తొలగింపుపై
# తెలంగాణా గవర్నర్‌కు వినతి
## ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

**హైదరాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 26 కులాలతో పాటు గౌడ కులంలో ఒకటైన శెట్టిబలిజ కులాన్ని బిసి/ఓబిసి జాబితా నుంచి తొలగించడం ద్వారా 26 కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటూ, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, జాతీయ బీజేపీ పార్లమెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌తో కలిసి తెలంగాణా రాష్ట్ర గవర్నర్ తమిళసైను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాధవ్, లక్ష్మణ్‌లు మీడియాతో మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ కోల్పయిన 26 కులాలకు వెంటనే బిసి రిజర్వేషన్ కల్పించకపోతే ఆలిండియా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కొప్పుల వెలమ, తూర్పు కాపు, కాళింగ, నగరాలు, నాగవంశి, గవర, శెట్టి బలిజ తదితర ఉప కులాలను కలుపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు. త్వరలో తెలంగాణా ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉద్యోగ నియామకాల్లో 26 కులాలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణా గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఇప్పటికే బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాల విద్యార్థుల అడ్మిషన్లు, స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్సు మెంట్ కోల్పోవడమే కాకుండా, వివిధ రంగాల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో కూడా తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ.ముత్యాలనాయుడు, గేదెల శ్రీనుబాబు, పాతాశారది, ఓబీసీ మోర్చ జాతీయ కార్యదర్శి కంటిభక్త రామునాయుడు, గాదు వెంకటప్పదు, హేమసుందర్, పివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రగడకు తెర

మాల అనంతరం కుడా ఒక కీలక సామాజిక వర్గం అధికంగా ఉండే ప్రాంతం కొండపల్లి ఇబ్రహింపట్టణ మున్సిపాలిటీని టై చేయగలిగారు.ఈ క్రమంలో జోగి రమేష్ బంధువర్గం పార్టీ కార్యక్రమాల విషయంలో వేరుకుంపటి రాజకీయాలు చేస్తున్నాయి.కెపి,జోగి వర్గాలు ఈ సందర్భంలో వాగ్వాదాలకు దిగుతున్నాయి.కెపి తన సామాజిక వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యతను బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.ఈ క్రమంలో కెపి వర్గం ఈ విషయాన్ని ఖండించాయి. బీసీ,ఎస్టీ,ఎస్సీ వర్గాలు కెపిని సమర్ధించాయి.ఈ నేపథ్యంలో ఇటీవల కెపి తండ్రి మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు ప్రసార మాధ్యమాలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రభుత్వంలో కమ్మవారికి ప్రాధాన్యత లేకపోవడాన్ని తప్పుపట్టారు.ఆయన దాదాపు ప్రతి మీడియాకు అంశాన్ని ఫోన్ చేసి తప్పారు.1994 నుంచి 1999 వరకు వసంత నాగేశ్వరరావుకు మధ్య రాజకీయం కొన్ని వైరుధ్యాలు ఉండేవి.అప్పట్లో రాజశేఖరెడ్డి 1999లో నందిగామలో వసంత నాగేశ్వరరావును కాదని కేపికే కాంగ్రెస్ టిక్కెట్టు ఇచ్చారు.ఆయన గెలవకున్నా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.2004లో వసంత నాగేశ్వరరావు టిడిపి అభ్యర్థి దేవినేని ఉమాచేతిలో ఒడిపోయారు.దేవినేని ఉమాపై ఎక్కడైనా పోటీ చేసి గెలవాలనే తలంపుతోనే వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నుంచి పోటీ చేసి దేవినేని ఉమాపై అనుహ్యంగా గెలిచారు.ఈ విషయంలో ఆయన ఉమాతోనే తన సన్నిహితులను ఉంచి అప్డేట్ సమాచారం తెచ్చుకుని వ్యూహాత్మకంగా గెలుపొందారు. ఇప్పటికి కెపికి అత్యంత సన్నిహితులు ఉమా అనుచరవర్గంలో ఉన్నారంటారు.ఈ పరిణామాల మధ్య తనకు పట్టుగా మారిన మైలవరం నియోజకవర్గంలో ఇతరులకు అవకాశం ఇస్తారనే అంశాన్ని కెపి అధిష్టానం వద్ద ప్రస్తావించారు. తన తండ్రి వ్యాఖ్యలను పట్టించుకోవద్దని ఆయన సజ్జల వద్దకు వెళ్లి మరి చెప్పారు.ఆ తరువాత తాను మైలవరం నుంచి పోటీ చేస్తానన్నారు. బతికున్నంతకాలంలో జగన్‌తో ఉంటానన్నారు. ఇది నిన్న జరిగితే గురువారం మంత్రి జోగి రమేష్‌ను సజ్జల పిలిపించి మాట్లాడారు.ఈ సందర్భంలో తనకు పెదన నియోజకవర్గం మారే ఆలోచన లేదని స్పష్టం చేసారు. కెపిని కలుసుకుని, ఇరు మధ్య చోటు చేసుకున్న మనస్పర్ధలను సరిచేసుకుంటామని తెలిపారు.తమ అనుచరణ వర్గంతోను మాట్లాడ తానని స్పష్టం చేసారు.ఇక ఈ పంచాయతీ స్వస్తి చెప్పాలని సజ్జల ఆదేశించారు. దీంతో మైలవరం పంచాయతీకి పుల్‌స్టాప్ పడినట్లయింది.

# సరైనదేనా?

వ్యక్తం చేస్తున్నట్లు రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత కేసులు తీసుకోవడం సరికాదని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వ్యక్తంచేసిన అభ్యంతరాలను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే సుప్రీం ప్రశ్నలకు అటార్నీ జనరల్ స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియలో ఎక్కడా తప్పు జరగలేదు.

గతంలో కూడా 12 నుంచి 24 గంటల్లో నియామకాలు జరిగిన సందర్భాలున్నాయి. న్యాయశాఖ ప్రతిపాదించిన నాలుగు పేర్లను డిఒపిటి డేటాబేస్ నుంచే తీసుకున్నారు. ఆ వివరాలన్నీ బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయి. ఇక పేరు ఎంపిక సమయంలో సీనియార్టీ, పదవీ విరమణ వయసు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వయసుకు బదులుగా బ్యాచ్ ఆధారంగా సీనియార్టీని పరిగణిస్తారు అని బదులిచ్చారు. సుప్రీం తీరుతో ఎగ్జిక్యూటివ్‌లోని చిన్న చిన్న విషయాలను కూడా సమీక్షిస్తారా అనే ప్రశ్న తలెత్తుతోందని ఏజీ అన్నారు. ధర్మాసనం ఈ కేసులోని పూర్తి అంశాలను పరిశీలించాలని ఏజీ కోరారు. ప్రస్తుతం ఈ కేసులో వాదనలు కొనసాగుతున్నాయి.

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**వృషభం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సంయమనంతో ప్రవర్తిస్తారు.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.

**కర్కాటకం:** దేవాలయాలు సందర్శిస్తారు. వృత్తి వ్యాపారస్తులకు యథాతథం.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** వ్యవసాయదారులకు బాగుంటుంది. వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణం లాభిస్తుంది.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధికమిస్తారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.46కోట్లు
మరణాలు-66.31 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 408
మరణాలు - 5

**తెలంగాణలో**

తాజా కేసులు- 10
మృతులు -0

# అంతరిక్షం నుంచే సముద్ర గర్భంలో చేపల ఉనికి



రాకెట్‌లోని ఉష్ణ కవచంలో భద్రంగా ఇఓఎస్ 06 ఉపగ్రహం

## ఓషన్ శాట్ ఉపగ్రహంతో సాధ్యం

## ఇఓఎస్ 06 శాటిలైట్‌తో మత్స్యకారులకు మహర్దశ

## రేపే పిఎస్ఎల్‌వి సి-54 ద్వారా షార్ నుంచి ప్రయోగం

## నేటి నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), నవంబరు 24 ప్రభాతవార్త:** అంతరిక్షం నుంచి సముద్ర గర్భంలోని చేపల ఉనికిని తెలుసుకోవడానికి ఓషన్ శాట్ ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయి. ఇప్పటికే రెండు ఓషన్ శాట్ ఉపగ్రహాలను భారత్ స్వయంగా అభివృద్ధి చేసి ప్రయోగించి ఉంది. ముచ్చటగా మూడవ ఓషన్ శాట్‌ను శనివారం మధ్యాహ్నం 11.56 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. వాస్తవానికి ఇఓఎస్ 06 పేరుతో 1117 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని నిర్మించారు. ఇది ఓషన్ శాట్ ఉపగ్రహం. సముద్రాల అధ్యయనం కోసం దీన్ని ఇస్రో అభివృద్ధి చేసింది. ప్రస్తుతం ఈ ఉపగ్రహం పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌లోని నాలుగు దశలకు పైన అమర్చిన ఉష్ణ కవచం (హీట్ షీల్డ్)లో భద్రంగా ఉంది. అంతరిక్షంలోని సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో చేరిన తర్వాత అందులోని సోలార్ ప్యానళ్లు విచ్చుకొని ఈ ఉపగ్రహంలో శక్తివంతమైన కెమెరాలు పనిచేయడం ప్రారంభిస్తాయి. దేశానికి ఐదేళ్ల పాటు ఇది సేవలు అందిస్తుంది.

ఈఉపగ్రహ ప్రయోగం విజయవంతమైతే దేశంలోని మత్స్యకారులకు మరింత ఉపయోగపడుతుందన్న అంచనాలు ఉన్నాయి. మనం ఏదైనా వాహనంలో ప్రయాణిస్తూ గమ్యస్థానాన్ని గూగుల్ ద్వారా ఎలా తెలుసుకుంటామో సముద్రాల్లో మత్స్య సంపద వేటాడేటప్పుడు ఆ విధంగా ఈ ఉపగ్రహ సేవలు అందుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఓడల మీద సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ సెల్‌ఫోన్‌లో అందే సిగ్నల్స్‌ను బట్టి సముద్రంలో ఒకేచోట చేపలు తిరుగాడే ప్రదేశాన్ని గుర్తించి మత్స్యకారులు ఎక్కువ లబ్ధి పొందడానికి ఇది సహకరిస్తుంది. కొన్ని రకాల చేపలు గొర్రెల మందలలాగా సముద్ర గర్భంలో ఒకేచోట తిరుగుతుంటాయని, అటువంటి ప్రదేశాన్ని తెలుసుకోవడం వల్ల జాలర్లకు ఎక్కువ చేపలు దొరికే అవకాశం ఉందని చెప్తున్నారు. దీంతో పాటు సముద్ర గర్భంలోని ఇతర ఆనవాళ్లను ఈ ఉపగ్రహం కనుగొని శాస్త్రవేత్తలకు అందిస్తుంది. ఇప్పటికే నావిగేషన్ తరహా ఉపగ్రహాల తయారీ, వాటి ప్రయోగాలలో భారత్ దూసుకెళ్లింది. శక్తివంతమైన రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి సాయ పడుతున్న ఇస్రో ఉపగ్రహాలు సముద్ర అధ్యయనం, మత్స్య సంపద ఉనికి కనుక్కునేందుకు ఓషన్ శాట్ తరహా ఉపగ్రహాలను మరిన్ని రూపొందించి మన శ్రీహరికోట నుంచి రాకెట్ల ద్వారా ప్రయోగించనుంది.

**నేటి నుంచే షార్‌లో కౌంట్‌డౌన్**

ఇఓఎస్ 06 (ఓషన్ శాట్) ఉపగ్రహంతో పాటు మరో ఎనిమిది నానో ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళుతున్న పిఎస్ఎల్‌వి సి54 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నట్లు గురువారం ఇస్రో వర్గాలు వెల్లడించాయి. 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ నిర్వహించి రాకెట్‌ను శనివారం మధ్యాహ్నం 11.56 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి అంతరిక్షంలోకి ప్రయోగించ నున్నారు. ఇటీవల తుపాను హెచ్చరికలు ఈ ప్రయోగ తేదీని మారుస్తాయన్న సందేహాల మధ్య షార్‌లో ఏర్పాట్లు కొనసాగించగా, గురువారం సాయంత్రానికి వాతావరణం పూర్తిగా మారిపోయి రాకెట్ ప్రయోగానికి అనుకూలంగా మారడంతో నిర్ణీత సమయానికి ఈ ప్రయోగం నిర్వహించడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు.



గురువారం సచివాలయంలో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి

# తడిసిన ధాన్యం కొనుగోలులో రాజీ లేదు

## పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి

**సచివాలయం, నవంబరు 24, ప్రభాతవార్త:** వినియోగదారులు హక్కుల పరిరక్షణకు సంబంధించి పౌర సరఫరాలశాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు అన్నారు. గురువారం సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా వినియోగదారులను మోసగించేవారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ఇందుకు సంబంధించి పెట్రోల్ బంకులు, ఎరువులు, చిల్లర సరుకులు బంగారం దుకాణాలు, షాపింగ్ మాల్స్‌లో నిర్ధేశించిన ధరలకే అమ్మాలని క్వాలిటీ, క్వాంటిటీ సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరినైనా మోసగించినా గ్రామ సచివాలయాల్లో గానీ పౌరసంబంధాల శాఖకుగానీ ఫిర్యాదు నేరుగా చేయొచ్చన్నారు. ఆన్‌లైన్‌లో అందిని ఫిర్యాదులపై తక్ష ణమే చర్యలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే అపరాధ రుసుముతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి వినియోగదారులకు అండగా ఉంటామన్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు 1967, 18004250082 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు.గత పది మాసాల్లో 1748 కేసులు నమోదు అవడం జరిగిందని పాత ఫిర్యాదులతో కలుపుకుని 4407 కేసులు ఉండగా 2139 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం మొత్తానికి ప్రభుత్వం డబ్బులు చెల్లించిందని ఆన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకున్న రైతులకు అదే రోజు డబ్బులు అందించామన్నారు. ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకున్నవారికి 21 రోజుల గడువు ఉందని నిధులు ఉంటే తక్షణమే చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం వెనకాడబోదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాల శాఖ సంచాలకులు విజయ సునీత పాల్గొన్నారు.

# ఆక్వా కల్చర్ సంక్షోభానికి వైఎస్సార్సీ ప్రభుత్వమే కారణం



## టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**మంగళగిరి, నవంబరు 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆక్వా కల్చర్ అంతా సంక్షోభవంలో ఉందని,ఈ సంక్షోభానికి ప్రభుత్వమే కారణ మని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.ఆక్వా రంగ సంక్షోభంపై టిడిపి కేంద్ర కార్యాలయంలో ఇదేం ఖర్మ ఆకా ్వరైతాంగానికి పేరుతో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నారా చంద్రబాబు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలి కానీ ఆయా వర్గా లపై పెత్తనం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.రాష్ట్రాన్ని ఎంతో మంది పరిపాలించారని,కానీ రాష్ట్రంలో ఇప్పుడు ఒక దుర్మార్గమైన ముఖ్యమంత్రి కారణంగా ఆక్వారైతులకు ఈ తీవ్ర అవస్థలు వచ్చాయని మండి పడ్డారు.దేశంలో ఎక్కడా లేని పెట్రోల్,డీజిల్ ధరలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. వంటగ్యాస్, నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు కూడా దేశంలో ఎక్కడా లేనంతగా మన రాష్ట్రంలో ఉన్నాయని విమర్శించారు.ఇంటిపన్ను,మరుగుదొడ్డి పన్ను అంటూ రకరకాల పన్నులతో ప్రజలను బాదేస్తున్నారని ఆరోపించారు.ఆక్వా రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి ఈ ముఖ్యమంత్రి తీసుకువచ్చారన్నారు.దేశంలో ఎక్కువ అప్పులున్న రైతులు మన రాష్ట్ర రైతాంగమే,ఆత్మహత్యలు కూడా మన రాష్ట్ర ంలోనే ఎక్కువ అన్నారు. రాష్ట్రానికి ఈ ఖర్మకు కారణమైన ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మారకపోతే చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని అన్నారు.

# వ్యభిచారం చేయిస్తున్న మహిళా నేత అరెస్ట్

## నేరంలో పాలుపంచుకున్న హై ప్రొఫైల్ వ్యక్తుల్లో ఆందోళన

**విజయవాడ క్రైం,నవంబరు 24,ప్రభాతవార్త:** బెజవాడలో వ్యభిచారం చేయిస్తున్న మహిళా నేతను పోలీసులు అరెస్ట్ చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆమెకు అధికార పార్టీ అండదండలున్నాయని పోలీ సుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. తూర్పు నియోజక వర్గానికి చెందిన సదరు మహిళానేత పటమటలో వస్త్ర దుకాణం నిర్వహిస్తుండేది. షాపుకు వచ్చిన యువతులను మాయమాటలతో బురిడీ కొట్టించి,వారితో స్నేహం పెంచుకుంటూ వారిని కిట్టీ పార్టీలకు ఆహ్వానించేదని,పార్టీలో శీతల పానీయంలో మత్తుమందు కలపి మద్యానికి బానిసలుగా చేసి, మద్యం సేవించే చిత్రాలు,వస్త్రాలు మార్చుకునే సమయంలో రహస్యంగా న్యూడ్ చిత్రాలనుతీసి వారిని బ్లాక్‌మెయిల్ చేసేదని పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచంరం. హైప్రొఫైల్ వ్యక్తులో పరిచయాలు ఏర్పాటు చేసుకొని వ్యభిచార కూపంలోకి వారినినెట్టి తన పబ్బం గుడుపుకునేది. ఇటీవల ఒక యువకునికి సదరు ఫొటోలుచూపి లక్షలు బేరం కుదుర్చు కుంది. అది బయటకు పొక్కడంతో సదరు యువతి మరో భాధితురాలితో కలిసి విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటాను కలిసి,తన వద్ద ఉన్న ఆధారాలన్నీ ఆయనకు అప్పచెప్పడంతో తీవ్రంగా స్పందించిన సిపి క్రాంతి రాణా టాటా దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని టాస్క్ ఫోర్స్‌ను ఆదేశించారు.

పోలీసుల దర్యాప్తులో ఆమె పలువురు యువతులకు వలవేసి వారిని వ్యభిచార కూపంలోకి నెట్టినట్లు వెల్లడైంది. మహిళా నేతను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆమెతో పాటు ఇంకె వరన్నా ఉన్నారా అనే విషయంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మహిళా నేత సెల్‌ఫోన్‌లో పలువురు యువతుల న్యూడ్ ఫొటోలు,హై ప్రొఫైల్ వ్యక్తుల వివరాలను సేకరించిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తును వేగవంతం చేశారు.దీంతో ఈ నేరంలో పాలు పంచుకున్న హై ప్రొఫైల్ వ్యక్తులలో కూడ అలజడి మొదలైంది.

# కార్తీక మాసం దర్శనాలు విజయవంతం

## సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సభలో చైర్మన్



కళాకారులతో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో కార్తీక మాసం సందర్భంగా వచ్చిన భక్తులకు సత్వర సుదర్శనం అవకాశం కల్పించ టంలో ఉద్యోగుల సహకారం అనిర్వచనీయం అన్నారు. అయితే కొన్ని సమయాల్లో తమ అంచనాలకుమించి భక్తులు హాజరు కావటంతో కొందరికి ఇబ్బంది కల్గిందన్నారు.

అయితే ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ భక్తులకు సేవలందించామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. గురువారం కార్తీక మాసో త్స వం సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా కళాకారుల సత్కార సభకు చైర్మెన్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. సభకు ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.

**కార్తీక మాసం కార్యక్రమాలు విజయవంతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా కార్తీక సోమవారాలు, ఆకాశ దీపం,ముఖ్యంగా స్వర్ణముఖి నదిలో 'నదీహారతుల' కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామ న్నారు. మహిళల మనోభావాలకు అనుగుణంగా కార్తీక దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసామన్నారు.ఇక కార్తీక మాసంలో భక్తులకు సుదదర్శనం కోసం లఘుదర్శనం, వచ్చిన భక్తులు అంతరాలయం దర్శనాలకు డ్రెస్‌కోడ్ అమలు చేసామన్నారు. అంతేకాక ఆలయంలో కార్తీకమాసంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకు మార్చన కార్యక్రమాల నిర్వహణకు అధికారులుచక్కటి ఏర్పాట్లు చేసామని భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ధార్మిక కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధ నలతో ఏకాంతంగా నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించటంతో అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారని వివరించారు.

**కళలు అభివృద్ధికే సాంస్కృతిక కార్యక్రమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో దేవాదాయశాఖ ఆదేశాలతో కార్తీక మాసంలో సాంస్కృతిక మాసోత్స వం నిర్వహించమన్నారు.ఇక్కడ నెల రోజుల పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టే 'కళలను కళా కారులను' గుర్తించేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు.

ఈ కార్యక్రమాల్ని నిర్వహించటంతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోలస్వామి స్వర్ణమూర్తి కోఆర్డినేటర్‌గా సమర్ధవంతంగా నిర్వహించినందుకు ఆయన్ను సత్కరించారు. దుశ్శాలువతో సత్కరించారు.నెల రోజుల పాటు చిన్నా రులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారన్నారు.ముగింపు సంద ర్భంగా గురువారం చిన్నారుల నృత్యప్రదర్శనలతో వేదిక దద్దరిల్లింది. ఇలాంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను భావి తరాలకు అందించుటకు ఉపయోగపడతాయని చైర్మెన్ అన్నారు.



## అయ్యవారి నుంచి దేవేరికి చేరిన లక్ష్మీకాసులహారం భక్తితో శోభాయాత్ర

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరునికి ఉత్సవాల్లో ,ముఖ్యంగా గరుడసేవరోజు అలంకరింపజేసే లక్ష్మీకాసుల హారాన్ని గురువారం ఉదయం తిరుమల ఆలయం నుంచి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి చేర్చారు. ఎంతో భక్తిప్రపత్తులతో, వేడుకగా ఈ లక్ష్మీకాసులహారాన్ని తిరుమల ఆలయంలోపల ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంప తులు, అర్చకులు మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో తిరుమల మాఢవీధుల్లో ఊరేగిం పుగా తిరుచానూరుకు తీసుకెళ్ళారు. తిరుచా నూరులో అంగరంగవైభవంగా జరుగుతున్న పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గురువారంరాత్రి జరిగిన గజవాహన సేవలో, శుక్రవారం జరిగే గరుడసేవలో అమ్మ వారికి ఈ కాసుల హారాన్ని అలంకరింపజేస్తారు. తిరుమలలో శోభాయాత్రలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, విజిఓ బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి పాల్గొన్నారు. తిరుచానూరు సమీపంలోకి చేరిన ఈ లక్ష్మీ కాసుల హారాన్ని తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాధం,అర్చకులకు ఇఓ ధర్మారెడ్డి దంపతులు అందజేశారు.



## తలనీలాల ఈ వేలంద్వారా రూ. 48 కోట్లు ఆదాయం

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో సమర్పించుకునే తలనీలాలు ఈ వేలం ద్వారా టిటిడి గురువారం విక్రయించింది. టిటిడి గోదాముల్లో నిల్వఉన్న ఈ తలనీలాలు అన్ని రకాలను 21,100 కిలోలు వేలంవేయగా 48కోట్ల రూపాయలు ఆదాయం లభించింది.

## సనాతన హిందూ ధర్మంలో అర్చకులకు గౌరవస్థానం పదేళ్ల తరువాత పునశ్చరణ తరగతులు

**తిరుమల,నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మంలో అర్చకులకు గౌరవ స్థానం ఉందని, దశాబ్ధకాలం తరువాత అర్చకు లకు తిరుమల తిరుపతి దేవస్థానం పునశ్చరణ తరగతులు నిర్వహించడం సంతోషకరమని టిటిడి జెఇఓ సదాభార్గవి తెలిపారు. తిరుపతి లోని శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీవేదవిశ్వవిద్యా లయంలో మూడురోజుల అర్చకుల పునశ్చరణ తరగతులు గురువారం ప్రారవభమయ్యాయి. ఈ సందర్భంగా జెఇఓ సదాభార్గవి మాట్లా డుతూ అర్చకులుతమ హావభావాలు, ఆహార్యం, వేష,భాషల్లో సంప్రదాయాలు పాటిస్తూ అంద రికీ ఆదర్శంగా ఉండాలని కోరారు. అర్చకులు అప్పుడప్పుడూ ఇలాంటి పునశ్చరణ తరగతుల్లో పాల్గొనడం వల్ల తమకు తెలిసిన విషయాలు ఇతరులతో పంచుకోవడం, తెలియని విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# తిరుమల మొదటి ఘాట్‌లో ప్రమాదం

**తిరుమల, నవంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌లో భక్తుల కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రెయిలింగ్‌ను ఢీ కొంది. ఈ సంఘటనలో కారు ముందుభాగం దెబ్బతింది. విజయవాడకు చెందిన నలుగురు భక్తుల కుటుంబం తిరుమలకు చేరుకుని గురువారం మధ్యాహ్నం స్వామివారి దర్శనానంతరం తిరుగుప్రయాణమయ్యారు. కారు ఘాట్‌లో దిగే సమయంలో మాల్వాడిగుండం పైభాగాన రోడ్డు మలుపు వద్ద అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొని ఆగిపోయింది. స్వల్పగాయాలతో భక్తులు బయటపడ్డారు.

**STATE GAZETTE**
**ANDHRA PRADESH**
**Part - 1 Extraordinary**
**Published by Authority**

सत्यमेव जयते

**No. 13 ONGOLE 15-11-2022**

**Rc. G1/e.41222/2017 Dated : 14-11-2022**

**FORM - VII**

**(U/S 19(1) of the Act read with sub Rule (1) of Rule -25**

**DECLARATION**

Where as it appears to the District Collector, Prakasam District, Ongole that a total extent of **Ac.1.72 Cents** of land is required in **Gudimetta Village, Racherla Mandal,** Prakasam District for Where as it appears to the District Collector, Prakasam District, Ongole that a total extent of a public purpose i.e., for construction of Railway Double Line from Donakonda to Guntakal Sections by South Central Railways, at **Gudimetta Village of Racherla Mandal,** the District Collector, Prakasam District have been satisfied that the lands specified in the schedule below have to be acquired for public purpose, after having heard the objections of the persons interested and after due enquiry as provided U/S 15 of the Act 30 of 2013 and that the Requiring Body viz. i.e. Deputy Executive Engineer, Constructions-IV, South Central Railways, Secunderabad has deposited the amount in full towards the cost of acquisition of lands, the following declaration is made under section 19 (1) of the Act 30 of 2013 (Central Act 30 of 2013).

**DECLARATION**

Under section 19(1) of the Act 30 of 2013 (Central Act 30 of 2013), the District Collector, Prakasam District is hereby declares that the lands specified in the Schedule below and measuring **Ac.1.72 Cents** be the same a little more or less, is/are needed for a public purpose, to wit for construction of Double line of Railway from Donakonda to Guntakal Section at **Gudimetta Village of Racherla Mandal.**

**SCHEDULE**

**District : Prakasam Mandal : Racherla Village : Gudimetta**

| Sl. No. | Sy.No & Sub-Divn. | Type of Land | Total Extent (Ac.) | Area Under acqui-sition (Ac.) | Name and Address of the person Interested Pattadar & Enjoyer | Boundaries | | | | Struc-tures/ Crop Details etc. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | North | South | East | West | |
| 1. | 184B/1 | Patta | 1.75 | 0.30 | Utukuri Venkateswara Rao S/o. Koti Lingam | 210A | 185A | 184B/2 | 1324 | |
| 2. | 210A/ 1A1 | Patta | 2.19 | 0.18 | Kakarla Sampurna W/o. Balaiah | 1325 | 210A/ 1A2 | 210A/ 1B | 1325 | |
| 3. | 210A/ 1A2 | Patta | 2.19 | 0.02 | Duggani Subbaiah S/o. Pedda Subbaiah | 210A/ 1A1 | 184B | 210A/ 1B | 1324 | |
| 4. | 655A/1 | Patta | 4.03 | 0.05 | Bandaru Nageswara Rao S/o. Rosaiah | 1328 | 655/2 | 655/2 | 662B | |
| 5. | 659A/ 1A1 | Patta | 2.42 | 0.07 | Shaik Chinna Moulali S/o. Abdul Sattar | 660B | 659A/ 1A2 | 659A/ 1B | 1326 | |
| 6. | 659A/ 1A2 | Patta | 2.42 | 0.11 | Shaik Nagur Vali S/o. Ghouse Peera | 659A/ 1A1 | 659A/ 2A3 | 659A/ 1B | 665B | |
| 7. | 659A/ 1A3 | Patta | 2.42 | 0.02 | Shaik Ali S/o. Abdul Sattar | 659A/ 1A2 | 210A | 659A/ 1B | 665B | |
| 8. | 660B/ 1A1 | Patta | 3.94 | 0.07 | Shaik Chinna Moulali S/o. Hydar Saheb | 661A | 660B/ 1A2 | 660B/ 1B | 715 | |
| 9. | 660B/ 1A2 | Patta | 3.94 | 0.08 | Shaik Moulali Saheb S/o. Hydar Saheb | 660B/ 1A1 | 660B/ 1A2 | 660B/ 1B | 715 | Bore well& Trans form |
| 10. | 660B/ 1A3 | Patta | 3.94 | 0.08 | Shaik Subhan S/o. Pedda Moulali | 660B/ 1A2 | 660B/ 1A4 | 660B | 715 | |
| 11. | 660B/ 1A4 | Patta | 3.94 | 0.13 | Shaik Chinna Moulali S/o. Hydar Saheb | 660B/ 1A3 | 659A | 660B | 715 | Well& Neem trees4 |
| 12. | 661A/1 | Patta | 2.60 | 0.24 | Shaik Moulali Saheb S/o. Mahaboob Mia | 662B | 660B | 661A/ 2 | 1327 | |
| 13. | 662B/ 1A | Patta | 1.04 | 0.15 | Sjhaik Jafar S/o. Karim Saheb, S. Badabi, W/o. Moulali | 1327 | 662B/ 2A | 662B/ 1B | 1327 | |
| 14. | 662B/ 2A | Patta | 0.86 | 0.09 | Shaik Jafar Saheb S/o. Karim Saheb, S. Badabi, W/o. Moulali | 662B/ 1A | 661A | 662B/ 2B | 1327 | |
| 15. | 1155B /2B1 | Patta | 0.66 | 0.06 | Madire Sivakumari W/o. Eswara Reddy | 1189 | 1156B | 1155B /2B2 | 1155B /2A | |
| 16. | 1156B /2A | Patta | 0.80 | 0.07 | Annapureddy Satya Narayana Reddy S/o. Veera Reddy | 1155B | 1159B | 1156 B/2B | 1156/ 1 | |
| | **Total** | | | **1.72** | | | | | | |

As Plan of the lands are kept in the Office of the Collector, Prakasam District Ongole and Revenue Divisional Officer, Markapur and may be inspected on any working day during office hours.

There are no families likely to be displaced due to land acquisition.

Mines of coal, Iron-stone, slate or other minerals lying under the said land or any particular portion of the said land, except such parts of the mines and minerals which may be required to be dug or removed or used during the construction phase of the project for the purpose of which the land is being acquired, are not needed.

Sd/- **A.S. Dinesh Kumar**
Collector & District Magistrate
Prakasam District :: Ongole.

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

–బాల్జాక్

# మాదకద్రవ్యాల ముప్పు

మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని, దానిపై రాజీలేని పోరాటం చేసి సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉన్నదని పాలకులు ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాదియేడాదికి విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైఏళ్లలోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ, అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. అనేక దేశాలతోపాటు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్ మారుమూల అటవీ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. మెక్సికోలోనే మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యాపారం యేటా ఇరవైవేల కోట్ల డాలర్లకుపైగా పెరిగిందని అనధికార అంచనా. ఇది యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్, ఇతర గల్ఫ్‌దేశాల్లో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఐక్యరాజ్యసమితికి చెందిన మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మత్తుమందు వినియోగదారుల సంఖ్య యేడాదికియేడాదికి పెరిగిపోతున్నదని, భారతదేశానికి సంబంధించి మత్తుబానిసలు దాదాపు పది, పన్నెండు కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమన్‌లో సాగు ఆదిలో ఎనిమిది ఎకరాల్లో కట్ అనే మాదకద్రవ్యం మొక్క నేడు దాదాపు ఎనభై లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలించినా, ఒక్క హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకుపైగా మించి ఉంటుందని మాదకద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక గతంలో వెల్లడించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘానిస్థాన్, టర్కీ, తదితర దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో పదేళ్ల క్రితం హెరాయిన్ వినియోగం ఇరవై, ముప్పై టన్నులుకాగా ఇప్పుడు పది, ఇరవై రెట్లకు పెరిగిపోయింది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కహాల్, ప్రతి నలభై మందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని, ఇది అనేక అనర్థాలకు దారితీస్తున్నదని అధ్యయనాలు వివరిస్తున్నాయి. దీనికితోడు మెదడు, గుండె జీర్ణాశయం కాలేయం వంటి శరీర భాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసుకుంటున్న యువత ఐదుదేశాల్లో భారీగా ఉన్నట్లు బయటపడింది. ఈ జాబితాలో భారత్ కూడా ఉండడం గమనార్హం. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ వంటి దేశాల్లో నిషేధ మత్తుమందులను దాదాపు ముప్పై కోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్ కంబోడియా, మయన్మార్ మాఫియా రాజ్యాంగత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్య మార్గాల ద్వారా బంగ్లాదేశ్‌కు చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి రవాణా అవుతున్నాయి. ఇప్పుడు మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద కేంద్రంగా రూపుదిద్దుకొన్నది. అన్నింటికంటే ముఖ్యంగా కొందరు విద్యార్థినీవిద్యార్థులను ఒక వ్యూహం ప్రకారం ఈ వ్యాపారంలోకి దించుతున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఐటి ఉద్యోగులు ఒకరు వైజాగ్ ప్రాంతం నుండి హాషిష్ ఆయిల్‌ను తీసుకువచ్చి అమ్ముతూ పట్టుబడ్డాడు. లీటరుకు మూడు లక్షలవరకు సంపాదిస్తున్న ఆ యువకుడుచివరకు పోలీసులకు చిక్కాడు. ఇక మరో యువకుడు డార్క్‌నెట్ ద్వారా ఎల్ఎస్‌టీ వ్యాపారం చేస్తూ హైదరాబాద్ నార్కోటిక్ విభాగానికి పట్టుబడ్డాడు. ఇలా తరుచుగా ప్రొఫెషనల్ కోర్సు చేసిన విద్యార్థినీ విద్యార్థులు ఈ మత్తుపదార్థాల రవాణాలో పాల్గొంటూ పట్టుబడుతూనే ఉన్నారు. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తుండడం దురదృష్టకరం. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదకద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యాలుగా చేసుకొని వాళ్లను ఒక వ్యూహం ప్రకారం ఈ ఉచ్చులోకి దించుతున్నాయి. వారి ద్వారానే వ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. బాలలహక్కుల పరి రక్షణకోసం ఏర్పాటు చేసిన జాతీయ సంఘం గతంలో వెలువరించిన నివేదికలో కొన్ని అంశాలు దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తున్నాయి. పదిహేను నుంచి పంతొమ్మిది దేళ్ల మగపిల్లలు దాదాపు ఇరవైతొమ్మిది శాతం పొగాకుకు, పదకొండు శాతం ఆల్కహాలుకు అలవాటు పడుతున్నారని స్పష్టంచేసింది. పదిహేనేళ్లలోపే ఒపియం, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాలు విరివిగా వాడుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న ఈ మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడం లేదు. కేసులు పెడుతున్నా, శిక్షలు పడినవారు జైళ్లకు వెళ్లితిరిగి వచ్చిమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌కు సంబంధించి నైజీరియన్లు ఎక్కువగా పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడు తున్నా పెద్దఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతోకాకుండా ఆచరణలో చూపాల్సిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తిబాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా, త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్పా ఈ ముప్పు తప్పే అవకాశాలులేవు.

ప్రపంచంలో ప్రతి మనిషీ ఏదో ఒక విధంగా పనికి వస్తాడు. ప్రతి జీవితానికి ఓ అర్థం, పరమార్థం విధిగా ఉంటాయి.




నథానియల్ హాథోర్న్

మహాత్ముల జీవితాలు గుమ్మడి పాదుల వంటివి. అవి పుట్టిన స్థలం నుంచి చాలా దూరం పాకి అచ్చట కాయలనిస్తాయి.



శ్రీ మళయాళ స్వామి

## ప్రజావాక్కు



### రైల్వేఆస్తుల విక్రయం

రైల్వే భూములను లీజుపద్ధతిలో ప్రైవేట్ రంగానికి కట్టబెట్టేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం జారీచేసిన జీవోపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వేలకు ఎక్కువ ఆదాయాన్నిసమకూర్చి, రమారమి లక్షపాతికవేల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో కేంద్రమంత్రివర్గం తీసుకున్న విధాన నిర్ణయం వలన భవిష్యత్తులో రైల్వేకు సంబంధించి ఒక్క భూమి కూడా మిగలదని, తక్కువ ధరలలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు ఈ భూములను చేజిక్కించుకునే విధానం ఎంతమాత్రం సరైనది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లీజుకు తీసుకున్న సంస్థల నుండి వసూలు చేసే భూమి లైసెన్స్ రుసుము ఆరు శాతం నుంచి 1.5 శాతానికి గణనీయంగా తగ్గించారు. అంటే నామమాత్రపు రుసుముకే విలువైన రైల్వే భూమిని లీజుకు ఇవ్వదలచారన్న విషయంస్పష్టం అవుతోంది. రైల్వే ఆస్తుల గరిష్ట విలువ ఒక లక్షాపదిహేడువేల కోట్లు కాగా రైల్వే వద్ద 4.77 లక్షల హెక్టార్ల భూమి ఉందని సమాచారం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దురాశ దుఃఖానికి చేటు

ఉత్తర భారతంలోని చాలా రాష్ట్రాలు బిజెపి గుప్పిట్లో ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ చాలాఏళ్ల నుంచి అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణలోను పాగావేయాలని చూస్తోంది. అందుకు పకడ్బందీ ప్లాన్లు వేస్తూ ఇప్పటి నుంచే హడావుడి చేస్తోంది. ఆ పార్టీకి చెందిన నేతల మాటలు, చేతలు తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేసినట్టుగా ఉంటున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు అన్ని రాష్ట్రాలలోను తామే గెలవాలని అన్ని రాష్ట్రాలు తమకే దక్కాలని ప్రతిరాష్ట్రంలోను కాషాయ జెండా రెపరెపలాడాలని అనుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పేదలకు రక్షణ కరవే

ప్రభుత్వం అందించే అన్ని పథకాలు పొందుకుంటూ ఆ గ్రామ వాసులుగా గుర్తింపబడ్డ వారిమధ్య భూ వివాదాలుచోటు చేసుకుంటే ఆ వివాదాలను పరిష్కరించి న్యాయాన్ని అందించవలసిన అధికారులు, ప్రభుత్వం ఆ వివాదాలనే ఆసరాగా చేసుకొని సైబర్ నేరస్తులవలె గ్రామస్తులెవ్వరికి తెలియకుండా ఆరు నెలల క్రితమే ఒక ప్రైవేట్ కంపెనీకి మొత్తం ఆ గ్రామాన్ని డబ్బుకు అమ్మివేయడం కొత్తగా, వింతగా అనిపిస్తుంది. గ్రామస్తులకు చేసి ద్రోహంగానే భావించవలసి వస్తుంది. ప్రభుత్వాలే నేరాలకు మార్గాలు తెరవడం దిగ్భ్రాంతి కలిగించే విషయమే.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### పోలీసులకు వారాంతపు సెలవు ఇవ్వాలి

రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాలుగా పోలీసు సిబ్బంది నియామకాలు చేపట్టలేదు. పలువురు సిబ్బంది కొవిడ్ తదితర కారణాలతో అసువులు బాశారు. మరికొంత మంది పదవీ విరమణ తదితరకారణాలతో ఉద్యోగాలనుంచి వైదొలిగారు. మరోవైపు నేరాలసంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఇక వి.ఐ.పి.లబందోబస్తు ప్రతిపక్షాలను కట్టడి చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో చాలాఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. మరి పోలీసు సిబ్బందికి ముఖ్యమంత్రి ఇప్పటికే రెండు సార్లు వారాంతపు సెలవులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా అది అమలుకు నోచుకోలేదు. సర్వీసు నిబంధనల ప్రకారం వారు నోరు తెరిచి అడిగే పరిస్థితి లేదు. పోలీసు అధికారుల సంఘం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వ్యవస్థలు బలోపేతం కావాలి!

సమర్థతే కాకుండా దృఢమైన వ్యక్తిత్వం కలవారినే ముఖ్య ఎన్నికల అధికారిగా నియమించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రతి ఒక్కరూస్వాగతించాలి. ఒక్క ఎన్నికల సంఘమేకాదు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కాలక్రమంలో బలోపేతం అవ్వాల్సింది. కానీ దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వంవచ్చినా వాటిని తన రాజకీయ అవసరాలకు దుర్వినియోగం చేయడం, బలహీనపరచడం పరిపాటి అయింది. బలహీన వ్యవస్థలతో నేరగాళ్లు చట్టంలో లోపాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం చూస్తున్నాం. ఈ పోకడలు మనప్రజాస్వామ్యవ్యవస్థ ఉనికికే ప్రమాదకరం. రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ రాజ్యాంగవ్యవస్థల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలి. ఆ దిశగా గట్టి కృషి జరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అంతా మన మంచికే

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాలా మంది పార్టీని వీడిపోయారు. వీరిలో కొంతమంది కూడా ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్‌కి అత్యంత సన్నిహితంగా మసలసినవారు. ఆయన ప్రచారం చేయడంవల్ల గెలిచినవారు, ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు, ఇప్పుడు బిజెపి, టిఆర్ఎస్ పార్టీలలో చేరి ఆ పార్టీ నాయకులకి గొడుగులు పడుతున్నారు. పార్టీని వీడిపోతున్న ఈ నాయకులకు ఏమాత్రం జనాకర్షణ లేదు. ఇలాంటి వారు పార్టీని వీడిపోవడమే మంచిది. సమర్థులు, నిజాయితీపరులు వారి స్థానంలోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లక్ష్యానికి దూరంగా ఏకోపాధ్యాయ స్కూళ్లు

**సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు, నేడు, జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది.**

ఆత్మకూరు భారతి

ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే రెండోస్థానంలో నిలిచింది. గత ప్రభుత్వంలో ఇది 9.81 శాతంగా ఉన్నది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ టీచర్ స్కూళ్లను లేకుండా చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ వాటి సంఖ్య 18.94 శాతంగా దాదాపు రెట్టింపు అయింది. విద్యారంగానికి అధిక శాతం నిధులను కేటాయించి జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, నాడునేడు అనిఅనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత ఉంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.94 శాతం, తెలంగాణలో 11.23శాతం ఏకోపాధ్యాయ పాఠశాలలున్నట్లు ఇటీవల కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జాతీయ స్థాయిలో సగటున 6.80 శాతం మేర ఇలాంటి సింగిల్ టీచర్స్ స్కూళ్లు ఉన్నట్లు వెల్లడించారు. కేంద్రమంత్రి సమాధానం ప్రకారం అరుణాచల్‌ప్రదేశ్ (21.85శాతం) తర్వాత అత్యధిక ఏకోపాధ్యాయ పాఠశాలలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో గోవా (15.86శాతం), ఉత్తరాఖండ్ (13.70)శాతం, జార్ఖండ్ (13.58 శాతం) మధ్యప్రదేశ్ (12.81 శాతం) తెలంగాణ (11.23 శాతం) ఉన్నాయి. నూతన విద్యావిధానంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలోమీటరు పరిధిలోని మూడు, నాలుగు, ఐదు తరగతులు రాష్ట్రవ్యాప్తంగా ఏడువేలకుపైగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ స్కూళ్లలో ఒక టీచరు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో రెండు తరగతులకు అన్నీ సబ్జెక్టులు బోధించడంతోపాటు రోజువారీ ఆన్‌లైన్ పనులు అయిన అటెండెన్స్, మిడ్ డే మీల్ జగనన్న గోరుముద్ద ఇన్స్పెక్షన్, టాయిలెట్లు, నిర్వహణ ఫొటోలు తీయడం చేయవలసి వస్తోంది. దీంతో ఏకోపాధ్యాయులకు పనిభారం పెరిగిందని చెప్పవచ్చు. అంతేగాక అన్నీ స్కూళ్లను నాడు నేడు స్కీమ్‌లోకి తీసుకురావడంతో ఏకోపాధ్యాయ స్కూళ్లలో పనిచేసేవారు నాడునేడు పనులు చేస్తూ బోధనకు సమయం కుదరటం లేదు. దీంతో ఆయా స్కూళ్లలో బోధనకు కుంటుపడడంతో నాణ్యమైన విద్యను అందించడం సాధ్యంకావడం లేదు. అంతేగాక ఏకోపాధ్యాయ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులకు ఆరోగ్యం బాగాలేనప్పుడు, వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులు పెట్టాలంటే చాలా ఇబ్బందిగా మారుతోంది. సాధారణంగా సింగిల్ స్కూల్ టీచర్ ఉన్న పాఠశాలలో ఆ ఉపాధ్యాయులు సెలవు పెడితే దగ్గరలోని వేరే స్కూల్ నుండి ఆ పాఠశాలకు డిప్యూటేషన్ వేయాల్సి ఉంటుంది. ఈ పని మండల విద్యాశాఖాధికారి చేయాల్సి ఉంటుంది. కానీ పక్కనున్న స్కూళ్లలోకూడా దాదాపు సింగిల్ టీచర్స్ మాత్రమే ఉంటున్నారు. మరోవైపు హైస్కూల్ నుండి పంపిద్దామంటే అక్కడ నుండి టీచర్లను పంపడానికి ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు ఇష్టపడడం లేదు. దీంతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం మండల విద్యాశాఖాధికారులకు కష్టమవుతున్నది. కానీ అవసరాల నిమిత్తం అదే రోజున తమకు సెలవు



కావాలని ఉపాధ్యాయులు పట్టుబడుతున్నారు. దీంతో ఏంచేయాలో అర్థంకాక మండల విద్యాశాఖాధికారులు సతమతమవుతున్నారు. సింగిల్ టీచర్ల సమస్యలు తీరాలంటే మరో టీచర్‌ను ఆ పాఠశాలలో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న వివిధ విద్యా కార్యక్రమాలు నాడు, నేడు, జగనన్న విద్యాకానుక, ఆన్‌లైన్ స్టూడెంట్ అటెండెన్స్ విద్యార్థులమార్కుల ఆన్‌లైన్ ఎంట్రీ, టాయిలెట్స్, ఇన్స్పెక్షన్, మిడ్ డే మీల్ ఆన్‌లైన్ యాప్స్‌లో డేటా ఎంట్రీ ఇలాంటి పనులు రోజువారీ చేయాల్సిరావడం, టీచింగ్ ఎట్‌రైట్ లెవల్ వంటి అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ఇన్ని పనుల భారంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించడం సింగిల్ టీచరుకు సాధ్యంకాదని అర్థమవుతున్నది. కాబట్టి ప్రతి స్కూల్లో రెండో టీచరు పోస్టు ఏర్పాటు చేయడం లేదా అంగన్‌వాడీలతో సింగిల్ టీచర్ల స్కూళ్లతో విలీనం చేస్తే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని కొన్నిఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. అంగన్‌వాడీల్లో సిబ్బంది కొరతలేదు. దీంతో ఈ రెండింటినీ విలీనం టీచర్లకు సెలవుల సంకటం తప్పుతుంది. కాగా ఇప్పటికే సింగిల్ టీచర్లపై బోధనేతర పనిభారం అధికంగా ఉంది. యాప్ ద్వారా పిల్లలహాజరు, బయోమెట్రిక్ నమోదు, మిడ్ డే మీల్ పర్యవేక్షణ, మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి పుస్తకాలు, క్వశ్చన్ పేపర్లు తీసుకురావడం లాంటి పనులతో సింగిల్ టీచర్లు బోధించే సమయం తగ్గిపోతోంది. దీంతో ఆ పిల్లల చదువుకుంటుపడుతోంది. అదే అంగన్‌వాడీలలో విలీనం చేయడమో, రెండో ఉపాధ్యాయ పోస్టు ఇవ్వడం చేయాలి. లేకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. విద్యాసంవత్సరం సగంపూర్తయింది. అయినా పాఠశాలల్లో బోధకుల సమస్య కొలిక్కిరాలేదు. విద్యాశాఖ కొత్తగా ముఖ ఆధారిత యాప్ ద్వారా హాజరు విధానం ప్రవేశపెట్టింది. నిర్ణీత సమయంలో పనిచేసే పాఠశాల ప్రాంగణంలోనే అది నమోదవుతుంది. ఏకోపాధ్యాయులున్నచోట టీచర్ సెలవు పెట్టాలంటే ముందుగా మండల విద్యాశాఖాధికారికి తెలియచేయాలి. వాళ్లు సమీపంలోని ఇతర పాఠశాల నుంచి సర్దుబాటు చేస్తారు. ఎవరూ అందుబాటులో లేకపోతే క్లస్టర్ రిసోర్స్ పర్సన్ను ఆయా స్కూళ్లకు పంపుతారు. ఒకవేళ వేరేస్కూళ్ల నుంచి ఉపాధ్యాయులు లేదా సియార్పి వచ్చినప్పటికీ వాళ్లు ఆరోజు చేయాల్సిన రోజు వారి ఆన్‌లైన్ పనులు పూర్తి చేసివెళ్తున్నారు. కానీ బోధన చేసేందుకు అవకాశం లేదు. ప్రస్తుతం ఈ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ టీచర్స్‌లేని విధంగా స్కూల్స్ నడపాలి. ప్రతీ పాఠశాలలో కనీసంఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలాచర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులకు బోధనా కార్యక్రమాలు తప్ప ఇతర పనులైన టాయిలెట్స్, మిడ్ డే మీల్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించరాదు. అంగన్‌వాడి కేంద్రాలను స్కూళ్లకు కలిపి ఆయా అంగన్‌వాడి కార్యకర్తల సేవలు స్కూళ్లలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, అమ్మఒడిలాంటి కార్యక్రమాల అమలు బాధ్యతలు పూర్తిగా గ్రామ వార్డుసచివాలయం ఉద్యోగులకు అప్పగించి ఉపాధ్యాయులను కేవలం బోధనా కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలి. నాడు, నేడు పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి. ●

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి. ఆత్మనున్యతా భావానికిలోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటన్నింటిని అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబరు 17వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్నిచేసి, ప్రతియేడు నవంబరు 25న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని తీర్మానించింది. ఆనాది నుండి అబలలుగా ముద్రవేయబడిన ఆడవారికి అడుగువేస్తే ఆపద, గడియగడియకో గండం. అనుక్షణం ఆందోళన. మహిళలపై అణచివేతలు కొనసాగుతుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నోహక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియకపోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా, ఆచరణలో సాధ్యంకాని పరిస్థితి. పుట్టకముందే భ్రూణహత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని కొన్ని ప్రధాన సెక్షన్లుసెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం ఒక వ్యక్తిమీద దాడిచేస్తే సదరు వ్యక్తి చనిపోయినా శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారాలైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించకూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం స్త్రీశరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమానపరిచినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద మహిళల అనుమతి లేకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యానేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్టప్రకారమే చేసినా పురుషుడికి పోక్సో చట్టం కింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగారశిక్ష. భార్య ఉండగా మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్లజైలు శిక్షపడుతుంది. 498(ఏ) సెక్షన్ ఓ వివాహితను ఆమె భర్తకానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన, వస్తు, ఆభరణాలుఅడిగితే



ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహిణులను శారీరకంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టంకింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధించబడుతుంది. 509 సెక్షన్ మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈచట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలుపాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండావారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా మహిళలను వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డి) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు మూడు నుంచి ఐదుఏళ్ల వరకు జైలుశిక్షపడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటిఉద్యోగులు కానీ, బాస్ కానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలోసెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బి) ప్రకారం మూడు నుంచి ఏడేళ్ల జైలు శిక్షపడుతుంది. 13/2013 సవరణ చట్టంద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలుతీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సి)సెక్షన్ కింద ఏడాదినుంచి మూడేళ్లవరకు జైలుశిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18యేళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతోపాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకుప్రోత్సహించినా, ప్రలోభపెట్టినా సెక్షన్ 366(ఏ)కింద పదేళ్లజైలుశిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒకచర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్తుడిపై సెక్షన్ 316ప్రకారం ప్రాణహరణకింద నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10ఏళ్లవరకు జైలుశిక్షపడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతివ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించబడుతుంది. సెక్షన్376–బి కింద ప్రతి ఒక్కరికీ 20ఏళ్లు తగ్గకుండా జీవిత ఖైదు శిక్షవిధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈసెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే వ్యక్తికి సెక్షన్ 366 కింద పదేళ్ల జైలుశిక్షతోపాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీలపట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. ●

# ఎన్నికలపై డబ్బు ప్రభావం తగ్గించలేమా?

కనుమ ఎల్లారెడ్డి

ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు లాంటివి. ఎన్నిక వ్యవస్థ భారతదేశంలో స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. ఎన్నికలు లేకపోతే ప్రజాస్వామ్యం మనుగడ ఉండదు. భారతదేశంలో ఎన్నికలు అనేవి ఓ ప్రహసనం లాంటివి. భారత్‌లో ఎన్నికలకు అయ్యే ఖర్చు అపారం. ఈ డబ్బుతో ఓ చిన్న దేశాన్ని బాగుపరచవచ్చు. ఇటీవల కాలంలో వచ్చిన మార్పులు మూలంగా ఎన్నికలు ప్రజలలో ఓ అభిప్రాయాన్ని కలిగిఉన్నారు. అదేమిటంటే డబ్బు ఈ రోజుల్లో ఎవరు ఎక్కువ వెదజల్లుతారో వారే విజయం సాధించడం జరుగుతోంది. డబ్బు ఇవ్వడం అనేది రాజకీయ పార్టీలే ప్రజలకు నేర్పించారు. గతంలో ఏ రాజకీయ పార్టీ నాయకులుకాని కార్యకర్తలు కాని ప్రజల గృహాలదగ్గరకు వచ్చి డబ్బు అందే ఏర్పాటు చేయలేదు. ఓట్లు వేయమనే అడిగేవారు. కాని రానురాను ఎన్నికలలో డబ్బే ప్రధాన పాత్ర పోషిస్తోంది. నాయకులు ఎలాంటివాడో చూడడం లేదు. ఏ పార్టీవాళ్లు ఎక్కువ డబ్బిస్తేవాళ్లే గెలవడం కద్దు. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలు మొదటిసారిగా 1951లో జరిగాయి. అప్పుడు జాతీయ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పుడే రాష్ట్రాలలో ఎన్నికల పట్ల ప్రజలు అప్రమత్తమయ్యారు. ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి నరేంద్రమోడీ వరకు ఈ ప్రాస్థనం సాగింది. అయితే ఎవరూ ఎన్నికలలో సంస్కరణలు తీసుకురాలేదు. తీసుకువచ్చినా సంస్కరణలు సక్రమంగా అమలు కావడం లేదు. నెహ్రూ ప్రధానిగా ఉన్న కాలంలో కొన్ని సంస్కరణలు తీసుకువచ్చినా పాత సంస్కరణల స్థానంలో నూతన సంస్కరణలు రావడానికి అవకాశం ఉండాలి. ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు సాధారణ కమిషనర్‌లు ఉంటారు. వీరి పదవీకాలం ఆరేళ్లు లేదా అరవై అయిదు సంవత్సరాలు. ఇందులో ఏది ముందు వస్తే అది. తరచి చూస్తే 2004 నుంచి ఒక్క సి.ఇ.సి కూడా తమ ఆరుసంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్లను నియమించాలి అంటే ఓ వ్యవస్థ ఉండాలి. ఎన్నికల కమిషనర్ల నియామకానికి కొలీజియంలాంటి వ్యవస్థ ఏర్పాటు చేయాలి అనే అభిప్రాయం ఉంది. సర్వోత్తముడైన వ్యక్తిని ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉండాలని చెప్పింది. ఎన్నికల ప్రధాన కమిషనర్ సంస్కరణలు ప్రోదిచేసే వ్యక్తి అయి ఉండాలని అభిప్రాయపడింది. ఇంతవరకు ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు తీసుకురాగలిగిన వ్యక్తి శేషన్. ఆయన ఒక్కరే చేసిన సంస్కరణలు ఆమోదింపదగినవి. ముఖ్యంగా ఓటర్లకు గుర్తింపు కార్డు ఆయన హయాంలో ప్రవేశపెట్టినదే. ఆ సంస్కరణే ఇప్పటికీ నడుస్తోంది. రాజ్యాంగం ఎన్నికల సంఘంపై అపారమైన అధికారాలను మోపింది. అధికారాలు అయితే ఇచ్చింది కానీ ఇప్పటికీ ఇంకా తగిన సంస్కరణలు



లేకపోవడం శోచనీయం. ఏదో ఎన్నికల సంఘానికి కమిషనర్‌గా ఉన్నాంఅని అదేమాకు క్రెడిట్ అనేవిధంగా నేటి ఎన్నికల సంఘం భావిస్తున్నట్లుగా ఉంది. ఎన్నికల కమిషన్ తీరును పరిశీలిస్తే 2004 ఉంచి ఒక్క సి.ఇ.సి కూడా ఆరు సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేయలేదు. వచ్చినవాళ్లు ఏదో స్వల్పకాలానికి నియమించబడి మొక్కుబడిగా చేస్తున్నారు. అందుకే ఎన్నికల సంఘానికి దృఢమైన వ్యక్తులు రావాలని, ఓ స్పష్టమైన విధానం ఉండాలని తెలుస్తోంది. ఇప్పుడు సంస్కరణలు చేయాలంటే కమిషన్‌కు కత్తి మీద సాము లాంటిదే. కమిషనర్లను నియమించేది రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రి, మంత్రివర్గం ఎన్నిక చేయబడిన వారే ఉంటారు. కమిషనర్లు అందరూ ప్రధానికి దగ్గరవాళ్లే అని స్పష్టమవుతోంది. ప్రధాన కమిషనర్, సాధారణ కమిషనర్లు గల వ్యవస్థ 'నిర్వాచన్ సదన్'కు అత్యవసరమని కమిషనర్లు ఎంపిక సరైన విధానంలో రూపొందించాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణికి సూచించింది. ఎన్నికలలో అనేక లోపాలు ఉన్నాయి. ఇది తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో అర్థంకావడం లేదు. భారతదేశంలో చాలావరకు ఎన్నికలలో డబ్బు విచ్చలవిడిగా పెడతారు. ఇంకా రిగ్గింగ్‌కు పాల్పడటం, ముఖ్యంగా మద్యం పంచడం మొదలగు వాటికి పాల్పడుతున్నారు. దీనిని అరికట్టాలి. ముఖ్యంగా కులం, మతం ఇవి ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. దానికితోడు ఓటర్లు కూడా తమ కులంవారికి, తమ మతం వారికే ఓటు వేస్తున్నారు. ఈ విధానం పోవాలి. నాయకుల గుణగణాలు ఓటర్లు చూడాలి. ఎన్నికల్లో ప్రధానంగా అంగబలం, ఆర్థికబలంఉన్నవారు పోటీ చేస్తుండడంతో ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యమైపోతుంది. ఎన్నికలలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఎన్నికల సంస్కరణలు ప్రస్తుతం అవసరం. అందు నిమిత్తం కొన్ని కమిటీలు తార్కుండేకమిటీ, గోస్వామి కమిటీ నియమించడం జరిగింది. ఈ కమిటీ కొన్ని సూచనలు చేసింది. వాటిలో ప్రధానంగా ఓటు వయస్సు తగ్గించడం (21 నుంచి 18) ఓటర్లకు గుర్తింపు కార్డులు ఉండటం వల్ల బోగస్ ఓట్లు తగ్గించడం ముఖ్యంగా రిగ్గింగ్ జరగకుండా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇ.వి.ఎమ్) ప్రవేశపెట్టడం. ఇవన్నీ ఉత్తమోత్తమైన సంస్కరణలే అయితే ప్రధానంగా డబ్బుపంచడం ఆరికట్టలేకపోవడం ఎన్నికల విధానానికే అడ్డంకిగా ఉంది. ఎన్నికల్లో ఫలానా పార్టీ వారి డబ్బు దొరికింది అని వార్తలు వింటున్నామే కాని అవి ఏ పార్టీతాలూకు అనేది కచ్చితంగా తెలపడం లేదు. మీవంటే మీవి అని నాయకులు దుమ్మెత్తిపోసుకుంటారు. అది ఫలానా పార్టీ వారి డబ్బు అని చెబితే ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించాలి. లేకపోతే శాశ్వతంగా ఎన్నికలకు దూరంగా ఉంచాలి. అందుకు చట్టం రావాలి. తేవాలి. ఇటువంటి ప్రజోపకర చట్టాలు చేయరు. దీనికి ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే డబ్బు ప్రభావం చాలా వరకు తగ్గుతుంది. ఓటర్లకు కూడా ఓ భరోసా ఉంటుంది. ఎన్నికలలో మనదేశ గౌరవం ఇనుమడించాలి అంటే ఇంకా మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. అప్పుడే విశ్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్‌కు గౌరవం లభిస్తుంది. భారత్ తీసుకున్న సంస్కరణలు మిగతా దేశాలకు కూడా స్ఫూర్తిగా ఉంటాయి. ●

# మళ్లీ విజృంభిస్తున్న మీజిల్స్




## 13 మంది మృతి, ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే వైరస్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** తట్టు వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా నియంత్రణలో ఉన్న ఈ వైరస్ మరోసారి పంజా పంజా విసురుతోంది. ముంబయి నగరంలో నెల రోజుల వ్యవధిలోనే ఈ వ్యాధి 13 మంది చిన్నారులను బలి తీసుకుంది. ఆ నగరంలో ఏకంగా 233 మీజిల్స్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వీటిలో గత రెండు నెలల్లోనే 200 కేసులు నమోదయ్యాయి. గడిచిని కొన్నేళ్లుగా ఈ స్థాయిలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. మహారాష్ట్రతో పాటు బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్, కేరళ రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ మీజిల్స్ కేసులు నమోదయ్యాయి. కేసుల్లో పెరుగుదలకు కొవిడ్ సంక్షోభమే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముంబయితోపాటు మాలేగావ్, భీవాండి, థాణె, నాసిక్, అకోలా, కళ్యాణ్ తదితర ప్రాంతాల్లో మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. మీజిల్స్ బారిన పడి 8 నెలల చిన్నారి మృత్యువాతపడింది. దీంతో ముంబయిలో ఈ వ్యాధి కారణంగా మరణించిన వారి సంఖ్య 13కు చేరింది. మృతి చెందిన చిన్నారుల్లో 11 నెలల మధ్య వయసు వారు ముగ్గురు 1,2 సంవత్సరాల మధ్య వయసు వారు 8 మంది, 3,5 యేళ్ల మధ్య వయసు వారు ఇద్దరు ఉన్నారు. మహారాష్ట్రలో మీజిల్స్ కేసుల్లో గత కొన్నేళ్లుగా ఇది భారీ జంప్. 2021లో 10 కేసులు, 1 మరణం నమోదయింది. 2020లో 29 కేసులు నమోదయ్యాయి. 2019లో 37 కేసులు నమోదు కాగా, 3 మరణాలు సంభవించాయి. తట్టు, పొంగు, గవదబిళ్లలు, ఆటలమ్మ ఒకే వర్గానికి చెందిన వ్యాధులు. ఇటీవల వ్యాప్తి చెందుతున్న మంకీపాక్స్ వైరస్ వీటికి మరో రూపం. మారుతున్న కాలంతో పాటు వైరస్‌లు రూపాంతరం చెంది, కొత్త లక్షణాలతో వ్యాప్తి చెందుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో వ్యాక్సినేషన్ సరిగ్గా జరగకపోవడమే మీజిల్స్ వ్యాధి విజృంభించడానికి కారణం అని వైద్యాధికారులు తెలిపారు. కొవిడ్ సంక్షోభం కారణంగా చిన్నారులకు మీజిల్స్ వ్యాక్సిన్ వేయించేందుకు చాలా మంది తల్లిదండ్రులు ముందుకు రాలేదని, దీంతో ఆ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వెల్ల డించారు. ఇలాంటి చిన్నారుల 20 వేల మంది ఉన్నట్లు గుర్తించామని వారికి వ్యాక్సిన్ వేయించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# కాంగ్రెస్‌లో మోసగాడు సచిన్ పైలట్



## పదిమంది ఎమ్మెల్యేలు కూడా లేని పైలట్ ఎలా సిఎం అవుతారు?:

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్

**జైపూర్, నవంబరు 24:** కేవలం పది మంది ఎమ్మెల్యేల మద్దతుకూడా లేని సచిన్‌పైలట్‌ను కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రిగా చేయలేదని రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్ తన ప్రత్యర్థి పైలట్‌పై విమర్శలు కురిపించారు. పార్టీలో మోసగాడు సచిన్‌పైలట్ అని ఆయన పదేపదే పేర్కొన్నారు. అందులోనూ పార్టీపై తిరుగుబాటు ప్రకటించిన నాయకుడినిముఖ్యమంత్రిని ఎలా చేస్తుందని ప్రశ్నించారు.ఒక పార్టీ అధ్యక్షుడు తన పార్టీ ప్రభుత్వాన్ని తానే పడగొట్టాలని ప్రయత్నించడం బహుశా భారత చరిత్రలో ఒక్క రాజస్థాన్‌లోనే జరిగిందని పేర్కొన్నారు. 2020లో జరిగిన సచిన్‌పైలట్ తిరుగుబాటుని ఈసందర్భంగా ప్రస్తావించారు. అయితే ఇందుకు సంబంధించి గెహ్లోత్ ఎలాంటి ఆధారాలను మాత్రం చూపించలేకపోయారు. అలాగే బిజెపి ఇందుకు నిధులు సమకూర్చిందన్న ఆరోపణలపైనా ఆధారాలుచూపించలేదు. అయితే కేంద్ర మంత్రి అమిత్‌షాతోపాటు సీనియర్ బిజెపి నాయకులు మొత్తం ఆనాడు కుట్రలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆనాడు పైలట్ రెండేళ్లపాటు డిప్యూటి సిఎంగా ఉన్నారని ఆ తర్వాత 19 మంది తన వర్గం ఎమ్మెల్యేలతోకలిసి ఢిల్లీకి సమీపంలోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్‌లో బసచేసి క్యాంపు రాజకీయాలు షురూచేసారు. తనకు సిఎం పదవి ఇవ్వకపోతే తాను పార్టీనుంచే బైటికి వెళ్లిపోతానని ప్రకటించి పార్టీలో చీలికలకు బీజం వేసారని ఆరోపించారు. అందుకు ప్రతిగా అశోక్‌గెహ్లోత్ తన వర్గం 100 మంది ఎమ్మెల్యేలతో చేసిన బలప్రదర్శనతో తన పదవిని కాపాడుకోగలిగారు. పైలట్ చర్యలకుగాను ఆయన్ను పిసిసి పదవినుంచి తొలగించారు. దీనితో ఆయనకేడర్‌పై తీవ్ర ప్రభావంచూపించింది. ఆ తర్వాత ఆయన డిప్యూటి సిఎంగా కూడా ఉద్వాసనకు గురయ్యారు. దీనిపై గెహ్లోత్ తాజాగా మాట్లాడుతూ పైలట్ ఢిల్లీలో ఇద్దరు సీనియర్ కేంద్ర మంత్రులను కలిసారని, అమిత్‌షా, ధర్మేంద్ర ప్రధాన్‌లు ఈ కుట్రలో పాలుపంచు కున్నారన్నారు. ఢిల్లీలో వారు పైలట్‌తో సమావేశం అయ్యారని ఒక్కో ఎమ్మెల్యేకు ఐదు కోట్లు, మరికొందరికి పదికోట్లు కూడా ముట్టచెప్పారని ఆరోపించారు. ఈసొమ్ము ఢిల్లీ బిజెపి కార్యాలయంనుంచే వచ్చిందని అంతేకాకుండా పైలట్‌శిబిరాన్ని కేంద్ర మంత్రి ప్రధాన్ సందర్శించారని అదేసమయంలో కాంగ్రెస్ దూతలకు అక్కడ ప్రవేశం లేకపోయిందని అన్నారు. గెహ్లోత్ వ్యాఖ్యలపై బిజెపి స్పందించిఇవన్నీ నిరాధారమని కొట్టేసింది. గెహ్లోత్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బిజెపిని విమర్శిస్తున్నారని రాజస్థాన్ బిజెపి చీఫ్ సతీష్ పూనియా అన్నారు. పైలట్ కాంగ్రెస్‌లో ఇపుడు అత్యంత దిగువస్థాయికి ఆయన హోదాపడిపోయింది. ఒకవిధమైన అనిశ్చితి ఆయనవర్గంలో నెలకొంది. అశోక్ గెహ్లోత్‌ను ఎఐసిసి అధ్యక్షుడుగా పగ్గాలు చేపట్టాలన్న డిమాండ్‌కు స్పందించిన గెహ్లోత్ రాజస్థాన్ సిఎంగా కూడా కొనసాగితేనే పదవిని ఇదేపట్ల గలనని చెప్పడంతో ఎన్నికల్లో ఖర్గే అభ్యర్థిత్వం నిర్ణయించారు. పార్టీ బాస్‌గా గెహ్లోత్ నియామితులయితే పైలట్‌కు ముఖ్యమంత్రిని చేయాలని ఆయన వర్గం డిమాండ్‌చేసింది. దీనితో గెహ్లోత్ అప్రమత్తం అయి తన వర్గాన్ని కాపాడుకున్నారు. 90 మంది ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి పైలట్‌ను సిఎం చేసేందుకు సమీపించ వీలులేదని హైకమాండ్‌కు హెచ్చరికలుపంపించారు. అదే జరిగితే తాముంత రాజీనామాలుచేస్తామని కూడా స్పష్టంచేసారు. అసలు ఈ మొత్తం వివాదానికి కారణం 2018 ఎన్నికల్లో సిఎం పదవి రొటేషన్‌ప్రాతిపదికన కొనసాగుతుందన్న నిర్ణయాలకు రావడమేనని కేడర్‌చెబుతోంది. గెహ్లోత్ తనను కావాలనే ప్రతి అంశంలోను పక్కన పెట్టారని తన మద్దతుదారుల ఫోన్లు కూడా ట్యాప్ చేసి రాజకీయంగా వారిని వేధింపులకు గురి చేసారని ఆరోపించారు. పైలట్‌కు కూడా సిఎంపదవి ఇచ్చేందుకు హామీ ఇచ్చారనడం అవాస్తవమని అది ఆయన అపోహా మాత్రమేనని గెహ్లోత్ చెపుతున్నారు. ఇప్పటికే ఆదేశాలంలో ఉంటే రాహుల్ గాంధీనే స్వయంగా అడగాలని గెహ్లోత్ చెపుతున్నారు. పైలట్ ఎట్టి పరి స్థితులలో ముఖ్యమంత్రి కాలేరని అదే జరిగితే తమ వర్గంనుంచి తిరుగుబాటు తప్పదని గెహ్లోత్ చెపుతున్నారు. మరో ఏడాదిలో రాజస్థాన్ ఎన్నికలకు వెళుతున్న తరుణంలో ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేదని పార్టీ ఎవరికి ప్రచార బాధ్యత ఇస్తే వారే చూసుకుంటారని గెహ్లోత్ చెప్పడంచూస్తే ఏపరిస్థితికైనా తాను సిద్ధమేనని స్పష్టంచేస్తున్నట్లుగా ఉంది.

# అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లపై సుప్రీంలో రివ్యూపిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఇడబ్ల్యూఎస్) 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగంలోని 103వ సవరణ రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారు. రాజ్యాంగంలోని 103వ సవరణను సమర్థిస్తూ 2022, నవంబరు 7 జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ జెబి పార్దివాలా జారీచేసిన ఉత్తర్వులు సమీక్షించాలని పిటిషన్ కోరారు. వెనుకబడిన తరగతులను మినహాయించాలనే కారణంతో సవరణను పక్కనపెట్టిన భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి యుయు లలిత్, జస్టిస్ రవీంద్రభట్‌ల వైఖరిని తాము అంగీకరిస్తున్నట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. “భారత రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాన్ని మార్చే 103వ రాజ్యాంగ సవరణ తీవ్ర వైరుధ్యం. ఇది ఇంద్ర సాహ్నీఅండ్ ఓర్స్. వి.యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం తీర్పుకు విరుద్ధం తరగతిని ఆర్థిక ప్రమాణాలకు సంబంధించి మాత్రమే. ప్రత్యేకంగా నిర్ణయించడం సాధ్యం కాదు” అని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ దేశంలో సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించడమేనని, ఇది వివక్షకు దారితీస్తుందని పిటిషనర్ పేర్కొన్నారు. మన దేశంలో ఎంతోకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతులకు కల్పించే మొత్తం రిజర్వేషన్లు కేవలం 47.46 శాతమేనని అన్నారు. ఇప్పుడు కేవలం ఈడబ్ల్యూఎస్‌కే 10శాతం రిజర్వేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో చాలాకాలంగా రిజర్వేషన్లు అమల్లో ఉన్నప్పటికీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల మొత్తం శాతం 47.46శాతం మాత్రమేనని రివ్యూ పిటిషన్‌లో పేర్కొన్నారు. 3:2మెజారిటీ వీక్షణతో సుప్రీంకోరుట్ట రాజ్యాంగ బెంచ్ ఇటీవల ఇడబ్ల్యూఎస్‌కి 10శాతం అందించే 103వ రాజ్యాంగ సవరణను సమర్థించింది. అయితే మాజీ సికెఐ లలిత్‌తో పాటు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ ఇడబ్ల్యూఎస్ కోటాను వెనుకబడిన తరగతులను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

# రాహుల్‌తో జోడోయాత్రలో ప్రియాంక



**న్యూఢిల్లీ, నవంబరు 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతోంది. ఈ యాత్రలో తాజాగా గురువారం రాహుల్ గాంధీ సోదరి కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, వారి కుమారుడు రైహాన్ వాద్రాలు పాల్గొని ఆయనతోపాటు కదం కలిపారు. కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు లోక్‌సభ, 26 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నుంచి యాత్ర సాగుతోంది. మనం కలిసి నడిస్తే మన అడుగులు బలంగా ఉంటాయి అని రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రియాంకతో పాటు కాంగ్రెస్ నేతలు కమల్ నాథ్, సచిన్ పైలట్, దిగ్విజయ్ సింగ్ యాత్రలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర 380 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఆ తర్వాత రాజస్థాన్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అన్ని వర్గాల ప్రజలను తన యాత్రలో కలుస్తుండడం తనకు సంతోషంగా ఉందన్నారు రాహుల్ గాంధీ. వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు తాను ఈ యాత్ర చేపట్టినట్లు చెప్పుకొచ్చారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాలను చుట్టేశారు. కన్యాకుమారిలో సెప్టెంబర్ 7న ఈ యాత్ర ప్రారంభమైంది. ఇటీవల మహారాష్ట్ర నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోకి రాహుల్ యాత్ర ప్రవేశించింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌లోకి రాహుల్ యాత్ర ప్రవేశిస్తుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బుర్హాన్పూర్, ఖండ్వా, ఖర్గోన్, ఇండోర్, ఉజ్జయినీ, అగర్ మల్వాలలో రాహుల్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# 64.46 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు 66.31 లక్షలకు చేరిన కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి 64.46 కోట్లమందికి కరోనాసోకి66.31 లక్షలమందిచనిపోయారు. మరో 36,326 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.72 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 19.57 లక్షలమందిచనిపోయారు. మరో 7610 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.16 కోట్లకుపైగా నమోదుకాగామరో 36.55 లక్షలమందికి సీరియస్‌గా ఉంది. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లమందికి వైరస్‌సోకి 15.62 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

# రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించిన ఇయు పార్లమెంట్

**బ్రస్సెల్స్, నవంబరు24:** రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా యూరోపియన్ యూనియన్(ఇయు) పార్లమెంట్ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు ఈ తీర్మానం చేసింది. ఉక్రెయిన్‌లో పౌర స్థావరాలు, విద్యుత్, ఆస్పత్రులు, పాఠశాలలపై రష్యా సైన్యం దాడులు చేస్తోందని ఇయు ఆరోపించింది. ఇది అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని ఇయు పార్లమెంట్ స్పష్టం చేసింది. రష్యాను ఉగ్రవాద ప్రోత్సాహక దేశంగా ప్రకటించే తీర్మానానికి ఓటింగ్ నిర్వహించగా.. 494మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా, 58మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. 44మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

# గుజరాత్ మొదటిదశ ఎన్నికల్లో 21% నేరచరితులే

## వందమందిపై తీవ్రస్థాయి నేరాలున్నట్లు ఎడిఆర్ వెల్లడి



**అహ్మదాబాద్, నవంబరు 24:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 21శాతం మంది అభ్యర్థులు నేరచరితులే ఉన్నట్లు తేలింది. వీరంతా మొదటిదశ గుజరాత్‌ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. వీరిలో 100 మందిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు ఉన్నాయి. హత్య, అత్యాచారం వంటి కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) వెల్లడించింది. దీనితో మొత్తం అభ్యర్థుల్లో 21శాతం మందిపై క్రిమినల్‌కేసులున్నట్లుప్రకటించింది. 13 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్నాయని వెల్లడి చేసింది. ఆమ్ ఆద్మీపార్టీ 88 స్థానాలకు పోటీచేస్తోంది. 36శాతం మంది ఆప్ అభ్యర్థులపై క్రిమినల్‌కేసులున్నాయి. వారిలో 30శాతం మంది అభ్యర్థులు తీవ్రస్థాయి నేరాల్లో ఉన్నారు. హత్య, అత్యాచారం, దాడి, కిడ్నాప్ వంటికేసులున్నట్లు వెల్లడించింది. క్రిమినల్‌కేసులున్న అభ్యర్థులు ఆప్‌నుంచి 32 మందిపోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో 35శాతం మందిపై తీవ్రస్థాయి కేసులున్నాయి. 20శాతం మంది హత్య, అత్యా చారం, కిడ్నాప్ వంటి అభియోగాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో 89స్థానాల్లోపోటీచేస్తోంది. ఆపార్టీనుంచి 31 మంది నేరచరితులు ఉన్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. ఇక అధికార బిజెపి కూడా 14 మంది నేరచరితులను పోటీకి దించింది. మొత్తం అభ్యర్థుల్లో 16శాతం మంది బిజెపిలో నేచరితులకు టికెట్లు ఇచ్చింది. 12 శాతంమందిపై తీవ్రస్థాయి నేరాలున్న కేసులున్నాయి. ఇక భారతీయ ట్రైబల్ పార్టీ 14సీట్లకు పోటీచేస్తోంది. నలుగురు అభ్యర్థులపై క్రిమినల్ కేసులున్నాయి. ఏడుశాతంమందిపై తీవ్రస్థాయి అభియోగాలున్నట్లు ఎడిఆర్ వివరించింది. జనక్ తలావియా బిజెపి, వసంత్ పటేల్ కాంగ్రెస్ పార్టీనుంచి పోటీచేస్తున్న వీరిపై తీవ్రస్థాయి నేర అభియోగాలు న్నాయి. మొదటి విడతలో 167 మందిపోటీలో ఉంటే 167 మందిపై క్రిమినల్‌కేసులున్నట్లు వారి అఫిడవిట్లు స్పష్టంచేస్తున్నాయి. మహిళలపై తొమ్మిదికేసులు, 12 హత్యకేసులు, హఅత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. 2017 ఎన్నికల్లో 78 మంది నేరచరితులు పోటీచేసినట్లు ఎడిఆర్‌వివరించింది. మొదటి విడత పోలింగ్ జరుగుతున్న 89స్థానాల్లో 25స్థానాల్లో అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని ఎడిఆర్ రెడ్‌అలర్ట్‌ప్రకటించింది. నేరచరితులను నిలబెట్టినవైనంపై రాజకీయ పార్టీలు విచిత్రంగా వివరణ ఇస్తున్నాయి. వారు మంచి సామాజిక కార్యకర్తలని, ఆస్థానంలో అంతకంటే మంచి అభ్యర్థి లభించలేదని సమర్థించుకోవడం విశేషం.

# మలేసియా ప్రధానిగా అన్వర్‌ఇబ్రహీమ్

**కౌలాలంపూర్, నవంబరు 24:** సుదీర్ఘకాలంపాటు రాజకీయాల్లో కొనసాగిన సంస్కరణల నేత అన్వర్ ఇబ్రహీమ్‌ను మలేసియారాజు ప్రధాన మంత్రిగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో హంగ్ పార్లమెంటుదిశగా ఎన్నికల ఫలితాలు రావడంతో రాజకీయ అనిశ్చితిని తొలగించేందుకు మలేసియా రాజు అన్వర్‌ఇబ్రహీమ్‌ను ప్రధానిగా ప్రకటించారు. మెజార్టీకి 112 మంది అవసరమైనా అన్వర్ కూటమి 82 స్థానాలు గెలిచింది. మాజీ ప్రధాని ముహయుద్దీన్ యాసిన్ వామపక్ష నేషనల్ అలయన్స్ 73స్థానాలు గెలిచింది. మిత్రపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌ఫార్టీ 49 సీట్లతో గెలుపును సాధించింది. యునైటెడ్ మలైస్ నేషనల్ ఆర్గనేజేషన్ సుదీర్ఘకాలం పాటు మలేసియానుపాలించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అన్వర్ ప్రభుత్వానికి యుఎంఎన్ఒ మద్దతిచ్చేందుకు నిర్ణయించింది. రెండుపార్టీలమధ్య వైరం పతాకస్థాయిలో కొనసాగిన సందర్భాలున్నాయి. ఈసారి యుంఎఎన్ఒ మద్దతివ్వడాన్ని ప్రజలుఆసక్తితో చూస్తున్నారు. మలేసియా రాజు ఈసందర్భంగా అన్ని పార్టీలకు హితవుపలుకుతూ విజేతలు అన్నీ గెలవలేరని, పరాజితులు ప్రతి ఒక్కటీ ఓడిపోలేరని అందరూ గమనించి మసలుకోవాలని పేర్కొన్నారు. అన్వర్ ఆయన కొత్తప్రభుత్వం అన్ని పార్టీలతో సామరస్యంగా కొనసాగాలనిసూచించారు. సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు మలేసియాలోని రాజకీయ సంక్షోభం నివారణకు కృషిచేయాలనిసూచించారు. 2018 ఎన్నికలనుంచి మలేసియాలో ముగ్గురుప్రధాన మంత్రులు మారారు. మలేసియాలోని 3.3కోట్ల ప్రజానీకంలో మాలేస్ మూడింట రెండొతులమంది ఉన్నారు. ఎక్కువగా చైనీయులు, భారతీయ మైనార్టీలే ఉన్నారు. ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను సమన్వయంచేసుకుంటూ పార్లమెంటును ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఇపుడు అన్వర్‌పై ఉంది. మాజీ డిప్యూటి ప్రధానిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. 1990లో ఆయన్ను తొలగించి వివిధ అభియోగాలపై జైలుశిక్షను కూడా విధించడంతో అప్పట్లోతీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. 1957లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత మలేసియాలో రెండోసారి సంస్కరణల ప్రభుత్వం ఏర్పడినట్లుగా ప్రస్తుత అన్వర్ నియామకం స్పష్టంచేస్తోంది.



## కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

# ఇరు రాష్ట్రాల కీలక నేతల మధ్య మాటల యుద్ధం

**ముంబయి, నవంబరు24:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని ఎదుర్కొనేందుకు విపక్షాలకు చెందిన పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకమయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి సమయంలో బిజెపికి విచిత్ర పరిస్థితి ఎదురవుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారంలో ఉన్న సొంత పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఆ రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న గ్రామాల వివాదం దీనికి కారణమైంది. సరిహద్దు ప్రాంతంలో ఉన్న కన్నడ, మరాఠి మాట్లాడే గ్రామాలు తమకే చెందినవంటూ ఇరు ప్రాంతాల నేతలు ప్రకటనలు చేయడం, కోర్టు కేసుపై దృష్టి సారించడం తాజా వివాదానికి తెరలేపింది. ఈ క్రమంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వ్యాఖ్యలను తీవ్రంగా పేర్కొన్న కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై రెచ్చగొట్టే ప్రకటనలు మానుకోవాలని హితవు పలికారు. ఇలా పార్టీని పక్కనబెట్టి స్థానిక మనోభావాలే ప్రాధాన్యంగా ఇద్దరు బిజెపి కీలక నేతలు మాటల యుద్ధం కొనసాగిస్తుండడంపై దేశ రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. మహారాష్ట్ర సాంగ్లీ జిల్లాలోని జాట్ తహసీల్‌కు చెందిన గ్రామాలు కర్ణాటకలో విలీనం అయ్యేందుకు తీర్మానం చేశాయంటూ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఇటీవల పేర్కొన్నారు. దీనిపై మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పష్టత ఇవ్వాలంటూ మరాఠా విపక్షనేత అజిత్ పవార్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఫడ్నవీస్ జాట్ తీర్మానం 2021లో జరిగింది. అది పాత ప్రతిపాదన. మహారాష్ట్రలోని ఏ గ్రామం కూడా కర్ణాటకలో విలీనం కావాలనుకోవడం లేదు. సరిహద్దులోని ఏ ప్రాంతం కూడా ఎక్కడికి పోయే ప్రశ్నే లేదు అని పేర్కొన్నారు. ఇక బెల్గాం, కార్వార్, నిపాని వంటి మరాఠి మాట్లాడే ప్రాంతాలపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని మరోసారి చెప్పిన ఆయన వాటిని తమ రాష్ట్రంలోకి తీసుకువచ్చేందుకు సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల సరిహద్దు సమస్యపై దేవేంద్ర ఫడ్నవీస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఆయన కలలు ఎప్పటికీ నెరవేరవు. తమ భూమి, నీరు, సరిహద్దులను రక్షించుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కర్ణాటకలోని సరిహద్దు జిల్లాల్లోని ప్రాంతాలను వదులుకునే ప్రసక్తే లేదు. మహారాష్ట్రలోని కన్నడ మాట్లాడే ప్రాంతాలైన సోలాపూర్, అక్కల్‌కోట్‌లు కర్ణాటకలో చేర్చాలి. సరిహద్దు అంశాన్ని మహారాష్ట్రలోని అన్ని ప్రభుత్వాలు రాజకీయంగా వాడుకుంటున్నాయి. దీనిపై మహా ప్రభుత్వం 2004 నుంచి సుప్రీంకోర్టులో పోరాడుతోంది. ఇప్పటికీ విజయం సాధించలేదు. అది జరగదు కూడా. న్యాయపరంగా తమ పోరాటాన్ని మరింత ఉదృతం చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం అంటూ కర్ణాటక సిఎం బొమ్మై ఘాటుగా స్పందించారు. గతంలో నీటి సంక్షోభం వచ్చినప్పుడు మహారాష్ట్రలోని కొన్నిగ్రామాలు కర్ణాటకలో విలీనం కావాలని తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# పాక్‌సరిహద్దుల్లో డ్రోన్లద్వారా పేలుడు సామగ్రి చేరవేత

## రెండు పిస్టళ్లు, బుల్లెట్లు, ఐదు లక్షల నగదు స్వాధీనం




**జమ్ము, నవంబరు 24:** జమ్ముకాశ్మీర్‌లో పోలీసులు అత్యాధునిక మందుపాతర పేలుడు సామగ్రితోపాటు ఐదు లక్షల నగదును కూడా గుర్తించారు. ఒక డ్రోన్‌సాయంతో జమ్ముకాశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని సరిహద్దుప్రాంతంలో వీటిని విడిచిపెట్టారని పోలీసులు తెలిపారు. ఎస్ఎస్‌పి అభిషేక్ మహాజన్ మాట్లాడుతూ స్థానిక పోలీసులు ఈ సామగ్రిని గుర్తించారని, రామ్‌ఘర్, విజయ్‌పూర్ మధ్యలో ఈ సామగ్రి లభించిందని తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దుకు ఐదారు కిలోమీటర్ల దూరంలోనే ఈఘటన చోటుచేసుకుందని, ఉదయం 6.15 గంటలకు ఈసామగ్రిని గుర్తించి పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారన్నారు. బాంబు నిర్వీర్యంచేసే సిబ్బంది నిర్వీర్యంచేసి ఐఇడిలను డిటొనేటర్లను నిస్తేజం చేసారని, రెండు చైనా పిస్టళ్లు, నాలుగు మ్యాగజైన్లు, 60 రౌండ్ల బుల్లెట్లు, ఐదు లక్షల నగదు గుర్తించారు. కరెన్సీ మొత్తం 500 నోట్లతోనే ఉందని ఎస్ఎస్‌పి తెలిపారు. ఒక చెక్కపెట్టెలో ఉంచి డ్రోన్‌సాయంతో వదిలేసి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారన్నారు. సరిహద్దుల్లోడ్రోన్ల ద్వారా జారవిడుస్తున్న కేసుగా గుర్తించి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. బహుశా కుట్రకోసమే ఇలా జారవిడిచి ఉంటారని, అయితేఈ కుట్రను భగ్నంచేసామని ఎస్ఎస్‌పి తెలిపారు. స్థానిక ప్రజలు, పోలీసులకు రివార్డులిస్తున్నట్లు ప్రకటించారు.



# అభిమన్యుడు మానాయకుడు

## పైలట్‌వర్గం నేత మంత్రి రాజేందర్‌సింగ్

**జైపూర్, నవంబరు 24:** కాంగ్రెస్ పార్టీలోను, రాష్ట్రంలోను తమ నేత సచిన్‌పైలట్ అభిమన్యుడని హీరోయిజంతో పోరాడగల సత్తా ఉన్న నాయకుడని రాజస్థాన్‌మంత్రి రాజేందర్‌సింగ్ గూడాపేర్కొన్నారు. పార్టీకి ద్రోహి మోసగాడు అంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. మానాయకుడు సచిన్‌పైలట్ ఒక అభిమన్యుడిగా పోరాడారని చక్రవ్యూహాన్ని ఎలా ఛేదించాలో ఆయనకు తెలుసునని రాజస్థాన్ మంత్రి పేర్కొన్నారు. వాస్తవానికి ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ సోనియా మాటనను పెడచెవిన పెట్టారని, ఆయన సోనియా మాట వినరని, సచిన్ వర్గం ఎమ్మెల్యేలు పదికోట్లు తీసుకున్నట్లయితే తనను ఎందుకు మంత్రిని చేసారని ఆయన ప్రశ్నించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 408, మృతులు 5 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,70,483

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 408 కేసులు నమోదయ్యాయి. ఐదు గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,483కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34, 001 మంది కోలుకోగా 5881 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,601కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## జామా మసీదులో మహిళలు, యువతులకు ప్రవేశం నిషేధం

# మసీదు గేట్లకు వేలాడిన నోటీసులు



**న్యూఢిల్లీ, నవంబరు 24:** దేశరాజధానిలోని అత్యంత ప్రాచుర్యం కలిగిన జామా మసీదులోకి బాలికలు, మహిళలు ఒక్కరుగాకానీ, బృందాలుగా కానీ రావడానికి వీలులేదని మసీదు పాలకకమిటీ గేట్లకు నోటీసు బోర్డులు వేలాడదీసింది. జామా మసీద్ షాహి ఇమామ్ ఇందుకు సంబంధించి వివరణ ఇస్తూ ఎవరైనా ప్రార్థనలకోసం వస్తే వారికి మాత్రం మినహాయింపు ఉంటుందని వివరించారు. ఈ నోటీసులపై ఎలాంటి తేదీలు లేవు కానీ కొన్ని రోజులక్రితమే మసీదు గేట్లకు వేలాడదీసారని చెపుతున్నారు. మసీదుకు మూడు ప్రధాన ప్రవేశద్వారాలున్నాయి. మసీదు షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారి మాట్లాడుతూ వాసరత్వ సంపదగా భాసిల్లుతున్న ఈ ప్రాంగణంలో కొన్నిసంఘటనలు చోటుచేసుకున్నందున ఈ చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. జామా మసీదు అంటేనే పవిత్ర ప్రార్థనాస్థలం అని ప్రజలందరూ ప్రార్థనలకు అర్హులేనని పేర్కొన్నారు. అయితే బాలికలు, యువతులు ఇక్కడకు ఒంటరిగా వచ్చి వారి సహచరులకోసం వేచి ఉంటున్నారని అందుకోసం ఈప్రాంతం ఏర్పాటయింది కాదని, మందిర పవిత్రతను కాపాడాలని ఆయన సూచించారు. అందువల్లనే ఆంక్షలు ప్రకటించినట్లు ఇమామ్ బుఖారి మీడియాకు తెలిపారు., ప్రార్థనా మందిరాలు మసీదు, దేవాలయం, గురుద్వారా ఏదైనా కాని ప్రార్థనామందిరాలేనని పవిత్రతను పరిరక్షించుకోవాలని అన్నారు. ఆప్రయోజనంకోసం వచ్చేవారికి ఎలాంటి ఆంక్షలు ఉండవన్నారు. గురువారం రోజే 20నుంచి 25 మంది బాలికలు మసీదును సందర్శించారని వారిని అనుమతించినట్లు ఇమామ్‌బుఖారి తెలిపారు. ఈ సంఘటనపై ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌ఫర్సన్ స్వాతి మలివాల్ మాట్లాడుతూ మహిళా హక్కులకు భంగం కలిగించడమేనని ఈ సంఘటనపై మసీదు పాలకవర్గానికి నోటీసు జారీచేస్తామని తెలిపారు. జామా మసీదులో మహిళలపై ఆంక్షలు విధించడం తప్పు అని ఆమె పేర్కొన్నారు. ఒక పురుషుడు ప్రార్థనకు అనుమతిస్తే అదే హక్కు మహిళలకు ఉంటుందని మసీదు ఇమామ్‌కు నోటీస్ ఇస్తామన్నారు. ఈతీరులో మహిళలపై ఆంక్షలు, నిషేధం విధించే హక్కు ఎవ్వరికీ లేదన్నారు.

# వైఎస్సార్సీపీ నాయకుల డీజిల్ దందా ప్రభుత్వానికి కోట్లలో గండి

## - నెలకు నికరంగా 30 కోట్లు ఆదాయం కోల్పోతున్న ప్రభుత్వం

## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు




**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమలో సహజవనరులను యథేచ్ఛగాకొల్లగొట్టి, కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైసీపీ నాయకులు డీజిల్ సరఫరా పేరుతో సరికొత్త దందాకు తెరలేపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండి పడ్డారు. గురువారం అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమలో దొరికే ఇసుక, మట్టిని అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి ఎగుమతి చేయడంలో ఆరితేరిన వైసీపీ నాయకులు నేడు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్‌ను అక్రమంగా రాయలసీమలో విక్రయిస్తున్నారన్నారు. ప్రతినెలా లక్షల సొమ్మును కాజేస్తూ, పన్నుల రూపంలో ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల ఆదాయానికి గండికొడుతున్నారన్నారు. ఒక లీటర్ డీజిల్ ఆంధ్రప్రదేశ్ కన్నా కర్ణాటకలో దాదాపు 10 తక్కువగా లభిస్తోందన్నారు. అనంతపురంలో లీటర్ డీజిల్ ధర రూ.99.42 ఉంటే బళ్లారిలో రూ.89.68 ధర ఉందన్నారు. ఒక్క లీటర్ డీజిల్‌పై 9.74 ధర వ్యత్యాసం ఉందన్నారు. ఆర్టిసితో వైసీపీ నాయకులు బినామిలు చేసుకుని డీజిల్ సరఫరా ఒప్పందాలు చాలా విచిత్రంగా ఉన్నాయనిఎద్దేవా చేశారు. రిటైల్ డీజిల్ బంక్ యజమానులకు ఒక్క లీటరుపై రూ.2.15 కమిషన్ వస్తోందన్నారు. కానీ ఆర్టిసికి ఒక్క లీటర్‌కు రూ.2.40 నుంచి 3.30 దాకా ధరను తగ్గించి సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గం ఆర్టిసి డిపోకు రూ.97.43 రూపాయలతో సరఫరా చేస్తున్నారన్నారు. ఆర్టిసికి తమ కొచ్చే కమిషన్ కన్నా తక్కువ ధరకు ఎలా సరఫరా చేస్తున్నారని కాలువ ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్టిసి డిపోల్లో రోజుకు సుమారు లక్ష లీటర్ల మేర డీజిల్ వినియోగం ఉంటుందన్నారు. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 5 లక్షల లీటర్ల దాకా డీజిల్ ఖర్చవుతోందన్నారు. ఈ నేపథ్యంలో 5లక్షల లీటర్లకుగాను ప్రభుత్వానికి వ్యాట్ లేదా లోకల్ సేల్స్ ట్యాక్స్ రూపంలో దాదాపు రూ.కోట్ల ఆదాయం రావాలన్నారు. ఒక్క లీటర్ డీజిల్ ధరపైన 22.25 శాతం లోకల్ ట్యాక్స్ ఉంటుందన్నారు. దీనికి అదనంగా రోడ్ సెస్, స్పెషల్ సేల్స్ ట్యాక్స్‌లనురాష్ట్రప్రభుత్వం వసూలు చేస్తోందన్నారు. ప్రతిరూ.100లోను నికరంగా రూ.పాతిక పైగా పన్ను రూపంలో ప్రభుత్వానికి రావాల్సి ఉందన్నారు. ఈ లెక్కన రూ.5కోట్లకు సుమారు కోటి రూపాయలకుపైగాప్రభుత్వం ప్రతి రోజు నష్టపోతోందన్నారు. నెలకు నికరంగా ప్రభుత్వం రూ.30 కోట్ల ఆదాయాన్ని కోల్పోతోందన్నారు. రాయలసీమ వాసి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ దందాపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కాలవ ప్రశ్నించారు. వైసీపీ నేతలే కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున డీజిల్ దందా సాగిస్తున్నారని ఆరోపించారు. అక్కడి నుంచి తెచ్చిన డీజిల్‌ను ఆర్టిసి, డీజిల్ వినియోగం ఎక్కువ ఉన్న సంస్థలకు అక్రమంగా సరఫరా చేస్తున్నారన్నారు. రాయదుర్గంలో గురువారం ఆర్టిసి డిపో దగ్గర కర్ణాటక నుంచి వస్తున్న డీజిల్ ట్యాంకర్‌ను అధికారులు పట్టుకుంటే, ఆర్టిసి డిపో మేనేజర్ నోరు మెదపకపోవడం ఏంటని ప్రశ్నించారు. కొన్ని ఆర్టిసి డిపోలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సారథ్యంలోనే కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున డీజిల్ సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అందువల్లే అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. ఇటీవల పెనుకొండలోని ఓ డీజిల్ బంక్‌లో అధికారులు తనిఖీ చేసి ఒక్క నెలలో దాదాపు రూ.22 కోట్ల లావేదేవీలు జరిగినట్లు గుర్తించారన్నారు. సదరు బంక్ నుంచి పుట్టపర్తి, కదిరి, కళ్యాణదుర్గానికి కూడా డీజిల్‌సరఫరా అయినట్లు అధికారులు నిగ్గు తేల్చారన్నారు. ఇంత పెద్ద ఎత్తున డీజిల్ దందా జరుగుతున్నా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, ముఖ్యంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదని కాలవ నిలదీశారు.



నల్లదుస్తులు ధరించి నిరసన తెలుపుతున్న జె.సి

# అభివృద్ధి పనులు చేస్తుంటే ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారు

## గాంధీ విగ్రహానికి జె.సి ప్రభాకర్‌రెడ్డి వినతి

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త:** గాంధీమహాత్మా మేము అభివృద్ధిలో పోటీపడి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే మా ఎమ్మెల్యే గారు మాత్రం గొడవలు, దాడులతో తమతో పోటీకి రమ్మన్నట్లు సవాల్ విసురుతున్నట్లు వుందని ఎక్కడైనా చిన్నపాటి అభివృద్ధి కార్యక్రమం మొదలు పెడితే చాలు వెంటనే దానికి ఏదో ఒక రకంగా అడ్డుపడాలని చూస్తారని అప్పటికీ పనులు ఆపకపోతే మీద పడి దాడులు చేస్తారని అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జె.సి అశ్మిత్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి నల్లదుస్తులు ధరించి స్థానిక గాంధీసర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అండర్‌డ్రైనేజి మరమ్మతులు చేస్తుంటే దానిని ఓర్వలేక అక్కడ పనులు చేస్తున్న కౌన్సిలర్ మీద దాడి చేసి గాయపరిచారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పనులు చేసుకుని ఇంటికి వెళుతున్న కౌన్సిలర్ షెక్షావలిపై దాడి చేశారన్నారు. అది మరువక ముందే 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జునపై దాడి చేశారన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ విజయ్‌కుమార్‌పై దాడి చేయడం జరిగిందన్నారు. ఇటీవల పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారన్న ఉద్దేశ్యంతో పెన్నానదిలో నూతన పైపులైన్ వేయించి పట్టణ ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో పనులు చేస్తుంటే తిరిగి దాడులు మొదలుపెట్టారన్నారు. వీరికి దాడులు చేయడం దాడులు చేసేవారిని ప్రోత్సహించడం అలవాటని, మాకు అభివృద్ధి చేయడమే తెలుసన్నారు. ఏమైనా అంటే 30 ఏళ్ల నుండి అని రాగం అందుకుంటున్నారు ఎమ్మెల్యే గారు మరి ఈ మూడు సంవత్సరాల్లో ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలన్నారు. ఇలాంటి అవరోదాలు, ముఠాతగాదాల నుండి ఈ ఎమ్మెల్యే నుండి తాడిపత్రి ప్రజలను కాపాడాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి మహాత్మాగాంధీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు శోచనీయం

## రాజకీయ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** వ్యవస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు శోచనీయమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రాజ్యాంగ, స్వతంత్ర, ప్రభుత్వ వ్యవస్థలను రాజకీయప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, బీజేపీలు నేరస్తులు అని అన్నారు. సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటీ నరసింహా, ఎన్ బాలమల్లేష్‌లతో కలిసి ఆయన గురువారం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రత్యర్థి పార్టీల నాయకులను తమకు అనుకూలంగా లొంగదీసుకునేందుకు వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంటే.. దానిని తట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేపని చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోందన్నారు. తెలంగాణలో సైతం ఇదే పద్ధతిలో మంత్రులు గంగుల కమలాకర్, సీహెచ్ మల్లారెడ్డిలపై ఈడీ, ఐటీల దాడులు చేస్తున్నారని చెప్పారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కౌంటర్‌గా అదేపని చేయాల్సి వస్తోందన్నారు. కేంద్రం పారదర్శకంగా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. సీబీఐ, ఈడీ, ఎన్నికల కమిషన్, ఐటీ వంటి సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తునందని కూనంనేని మండిపడ్డారు. స్వయంగా సుప్రీంకోర్టే వ్యవస్థల దుర్వినియోగంపై వాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రధానికి సంబంధించిన అంశమేదైనా వస్తే ప్రస్తుత ఎన్నికల కమిషనర్ ప్రశ్నించే పరిస్థితి ఉన్నదా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించడమే నిదర్శనమన్నారు. గత పదేళ్లల్లో ఆరుగురు మాత్రమే ఎన్నికల కమిషనర్లు నియమితులైతే.. గడిచిన 8 ఏళ్లల్లో 10 మంది నియమితలయ్యారని,,, మోడీ ప్రభుత్వం తమకు అనుకూలమైన రిటైర్డ్ అధికారులను నియమించడమే ఇందుకు కారణమన్నారు. సీబీఐని పంజరంలో చిలక అని గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కూనంనేని గుర్తు చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒక అజ్ఞాని అని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులిస్తే బండి సంజయ్ ఎద్పటమేంటని ప్రశ్నించారు.



# నిర్దేశిత వ్యవధిలో పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మాణం

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా, ప్రాధాన్యతగా దాతల సహకారంతో నిర్మిస్తున్న పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణం సకాలంలో పూర్తిచేసేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆస్పత్రి భవనాల నిర్మాణాలకు సంబంధించి మొత్తం 226 కాలమ్స్‌లో 69 కాలమ్స్ నిర్మాణం జరిగాయి. ఇంకా మిగిలిన పనులను త్వరగా చేపట్టాలని ,అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు వేగవంతం చేయాలని తిరుపతి జెఇఓ సదాభార్గవి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఆస్పత్రిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకనుగుణంగా నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా జెఇఓ సదాభార్గవితోబాటు సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్స్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఈఈ కృష్ణారెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును చూసి జనం ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటున్నారు

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



గడప గడపకు మన ప్రభుత్వంలో జనంతో మమేకమైన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,నవంబర్24,ప్రభాతవార్త:** చంద్రబాబును చూసి జనం ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక 33వ వార్డులో బుధ,గురువారాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నిన్నటివరకు బాదుడే..బాదుడు...అంటూ వెళితే జనం బాదేలా ఉన్నారని, ఇప్పుడు తాజాగా ఇదేం ఖర్మ అనే పేరుతో తెలుగుదేశం అధినేత చంద్రబాబు కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారని, తెలుగుదేశానికి ఇది సరైన సమయంలో సరైన కార్యక్రమమేనని ఎద్దేవా చేశారు. గతంలో ఐదేళ్లు జనం చంద్రబాబుకు అవకాశం ఇచ్చినందుకు తెలుగుదేశానికి ఎందుకు అవకాశం ఇచ్చాం, ఇదేం ఖర్మరా బాబూ అని ప్రస్తుతం జనం అనుకుంటున్నారన్నారు. గత మూడున్నరేళ్ళలో వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ చేసిన సంక్షేమాన్ని చూసి జనం గతంలో చంద్రబాబు పరిపాలన గురించి ఇదేం ఖర్మరా బాబు అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం జగన్ ను చంద్రబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడతారు, ఏనాడైనా వయసులో చిన్నవాడైనా జగన్ అలా తిట్టారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనకు ప్రజల్లో ఆదరణ ఉండడంతో ఇదే ఖర్మరా బాబు అని చంద్రబాబు అనుకుంటున్నాడన్నారు. వయసుకు తగ్గ ఓపిక, సహనం చంద్రబాబుకు లేదు. కర్నూలు వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ను నోటికి వచ్చినట్లు చంద్రబాబు తిట్టాడని, అలా తిడితే జనం చూస్తూ ఊరుకుంటారా అని ప్రశ్నించారు. ఏనాడైనా జగన్ అలా తిట్టారా అని ప్రశ్నించారు. చంద్రబాబు దుర్మార్గం, పాపం చుట్టుకుని ప్రజల శాపం తగిలి చంద్రబాబు రోజురోజుకు పతనమైపోతున్నాడన్నారు. దత్త పుత్రుడిని కూడా చంద్రబాబు తన వెంటే తీసుకువెళ్లిపోతాడన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి నువ్వు పార్టీ పెట్టడమేంటని దత్త పుత్రుడిని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెంకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఈ ప్రాంతానికి, కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి జగన్ సముచిత స్థానం కల్పించారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్ర వర్ణాలకు ప్రధాని నరే ంద్ర మోది 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారన్నారు. అయితే ఇందులో కాపులకు జనాభా నిష్పత్తిని బట్టి సుమారు 7 శాతం వరకు రిజర్వేషన్లు ఇడబ్ల్యూఎస్ కోటాలో కాపులకు వస్తాయని, అయితే గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా దీనిని కాపులకు 5 శాతం, మిగిలిన వారికి 5 శాతం అని చెప్పి చంద్రబాబు కాపులకు ద్రోహం చేసారన్నారు. దీనిపై బి.సి.లను రెచ్చగొట్టి వారితో చంద్రబాబు కోర్టులో కేసు కూడా వేయించారన్నారు. కాని వైకాపా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ఆదాయ పరిమితిని 8 లక్షలకు పెంచడం ద్వారా కాపులకు మేలు చేసారన్నారు. ఈ విధంగా సిఎం జగన్ కాపు యువతకు విద్య,ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచారన్నారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల జరిగిన కాపు వన సమారాధనలో చెప్పడం జరిగిందన్నారు. అయితే కొంతమంది ముక్కు పచ్చలారని కుర్రాళ్లను కాపు వన భోజనాలలో అల్లరి చేయడానికి పురమాయించారని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. దానిని చూసి మహిళలు ఛీ కొట్టడం జరిగిందన్నారు. అరాచక శక్తులు కలిగిన జనసేన పార్టీ సమాజానికి పనికిరాదని జనం ఆలోచించుకుంటున్నారన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో కాపు యువతకు ఆదాయ పరిమితిని పెంచడం ద్వారా విద్య,ఉద్యోగ అవకాశాలు పెంచడానికి సిఎం జగన్ కృషి చేస్తుంటే, మరోవైపు జనసేన కాపు యువతను రెచ్చగట్టి వారి భవిష్యత్తును నాశనం చేసేలా ఆరాచక శక్తులా తయారు చేస్తోందన్నారు. ఇలాంటి అరాచక శక్తితో కూడిన జనసేన రాజకీయంగా కొనసాగితే సమాజానికి మంచిది కాదని అందరూ భావిస్తున్నారన్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, అందరికీ ఇళ్లు...ఇలా అనేక సంక్షేమ పథకాలతో సమాజానికి మంచి చేస్తున్న వైకాపా ను ప్రజలు కోరుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్, వైకాపా నాయకులు కొలుకులూరి ధర్మరాజు, తాళ్లూరి మురళీకృష్ణ, వెల్నాటి సత్తిబాబు, పలు వార్డుల ఇన్‌ఛార్జులు, అధికారులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదు

## సిఎం వైఫల్యాలపై కొత్త పిసిసి పోరాడాలి

## మాజీ పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్

**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యం లేదని ఉన్నదంతా ఆ పార్టీ నేతల భాగస్వామ్యమని తాజా మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షునిగా నూతనంగా ఆ పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంలో గురువారం ఆయన జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంత క్లిష్ట సమయంలో పిసిసి అధ్యక్షునిగా తాను బాధ్యతలు స్వీకరించారన్నారు. తాను మూడేళ్లు అధ్యక్షునిగాకొనసాగిన కాలంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ధీటుగా జోడో యాత్రను రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. జోడో యాత్ర విజయవంతంలో భాగస్వామ్యమైన అనంతపురం, కర్నూలు జిల్లాల నేతలు సంపూర్ణ సహకారం వల్లే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగానని ఆయన పేర్కొన్నారు. మూడేళ్లపాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిజేశారు. అదే విధంగా కొత్తగా బాధ్యతలు తీసుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఇదే సందర్భంలో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్రజాస్వామిక పరిపాలన చేస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలపై కొత్త కమిటీ పోరాటం చేయాలని ఆయన సూచించారు. తాను రాహుల్ గాంధీ అభిమానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశ రాష్ట్ర రాజకీయాలు చూశానని, ఎప్పటికైనా సొంత జిల్లాకు, సొంతప్రాంతానికి రావాల్సిందేనన్నారు. ఇకపై నన్ను ఆదరించి ఇంతటి వాడిని చేసిన నా సొంత నియోజకవర్గం శింగనమల సమస్యలపై దృష్టి సారించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మారబోతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ ఇప్పటికే ఎన్నో వందల సార్లు ఇలాంటి రూమర్స్ వచ్చాయన్నారు. ఎన్నికలకు ఇంకా ఒకటిన్నర సంవత్సరాలు సమయం ఉందని, ఇలాంటి రూమర్స్ ఇకపై కూడా వినాల్సి ఉంటుందని పార్టీ మార్పుపై సమాధానాన్ని దాటవేశారు. ఈ సందర్భంలో డిసిసి అధ్యక్షులుబండ్లపల్లి ప్రతాప్‌రెడ్డితోపాటుపలువురు నేతలు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కాలుష్యం... కనికరించని ప్రభుత్వ యంత్రాంగం

## - కెమికల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విషవాయువులు - అస్వస్థతకులోనైన నలుగురు విద్యార్థులు

## - షేర్‌మహ్మద్‌పేట గ్రామ సచివాలయం వద్ద విద్యార్థుల ఆందోళన

**జగ్గయ్యపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలు, పేదరికంలో మగ్గుతూ అనారోగ్యాలతో కుంగిపోతున్న, ప్రాణాలు కోల్పోతున్న ప్రజలు, చివరికి విషవాయువుల కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులు, రోజురోజుకు పెరిగిపోతున్న రోగులు వెరసి కాలుష్యం కాటుతో కకావికలం అవుతున్న ప్రజానీక అవస్థలపై ప్రతిపక్షాలు, సామాజికవేత్తలు సైతం ఆందోళనలు చేస్తున్నా నిర్భీతితో, యధేచ్ఛగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న కెమికల్ కర్మాగారాల దుశ్చర్యలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోని కెమికల్ ఫ్యాక్టరీ, ఆటోనగర్‌లోని కెమికల్ ఫ్యాక్టరీలు పరిశ్రమల నిబంధనలను అతిక్రమించి కొనసాగుతున్న వైనంపై ఉన్నతాధికారుల పరిశీలనలో స్పష్టమైనా, రాజకీయ పార్టీలు పలుమార్లు ఆధారాలతో ఫ్యాక్టరీల నిర్వాకాన్ని తేటతెల్లం చేసినా, దశల వారీగా అధికారులు నమూనాలు సేకరించి నివేదికలు రూపొందించినా అవినీతి, అక్రమాలకు ఆలవాలంగా కెమికల్ కర్మాగారాలు ప్రభుత్వ గుడ్‌విల్‌ను దెబ్బతీస్తూనే ఉన్నాయి. వామపక్షాలు, ప్రజాపక్షాలు సదరు ఫ్యాక్టరీల ఎదుట నిరసనలు, ఆందోళనలు చేసినా ఫలితంలేకపోవటం ఎవరి లోపం అనేది ప్రస్తుతం సోషల్ మీడియాలో వర్తమానంలో ట్రోల్ అవుతున్న చర్చనీయాంశం అయ్యింది. రెండు రోజుల క్రితం షేర్‌మహ్మద్‌పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలలు సమీపంలోని గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్స్ పరిశ్రమ నుండి వెలువడుతున్న విషవాయువుల కారణంగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ప్రభుత్వవైద్యులు ప్రథమ చికిత్సచేసి ప్రమాదం లేదని చెప్పటంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, సిపిఎం నేతలు విద్యార్తులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి గ్రామ సచివాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. సంవత్సరం నుండి సమస్యలు సృష్టిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలను మూసివేయాలని, లేదా ఇక్కడి నుండి తరలించాలని ఉద్యమాలు చేసినా ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక కొరవడటం ప్రభుత్వ పాలకుల సామర్థ్యలోపంగా విమర్శలకు, పలు ఆరోపణలకు బలం చేకూర్చింది. 14 సంవత్సరాలుగా నడుస్తున్న ఉన్నత పాఠశాలలో పరిసర ప్రాంతాల బాలలు వందలాదిగా పాఠశాలలో విద్యనభ్యసిస్తుంటే సమీపంలో కెమికల్ ఫ్యాక్టరీకి ఏవిధంగా అనుమతులిచ్చారని ప్రశ్నించేవారికి సమాధానంచెప్పే యంత్రాంగం లేకపోయింది. మూడునెలల క్రితం ప్రభుత్వవిప్,స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఓతో సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అప్పుడు మూడు ఫ్యాక్టరీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు, అసలు అనుమతుల్లేకుండా గంద్రాయి వద్ద ఒక ఫ్యాక్టరీ నడుస్తున్నట్లు తేలటంతో వెంటనే ఈఫ్యాక్టరీలు ఉత్పత్తులను నిలిపివేయాలని, అధికారులు పరిశీలనచేసి నిర్ధారణ చేసిన తర్వాతనే వీటిని తెరవాలని విప్ ఉదయభాను ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలు అమలుకు నోచుకోకపోవటంతో కాలుష్యం సమస్య అడవిని కాల్చే కార్చిచ్చులా విస్తరిస్తూనే ఉంది. గతంలో విజయవాడ సబ్‌కలెక్టర్ ఆటోనగర్‌కు విచ్చేసి ఐదు ఫ్యాక్టరీలు నిబంధనలు పాటించటం లేదని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఫ్యాక్టరీస్, పర్యావరణశాఖ అధికారులను ఆదేశించారు. అయినా సమస్య తీరు మారలేదు. సబ్‌కలెక్టర్ కూడా బదిలీపై వెళ్ళిపోవటంతో ఫ్యాక్టరీల దుర్నీతి, అవినీతికి అడ్డుకట్టలేకపోయింది. రాజకీయాలకు అతీతంగా కాలుష్య సమస్య పరిష్కరించాలని సామాజిక మాధ్యమాలు, ప్రింట్-ఎలక్ట్రానిక్ మీడియా కోడైకూసినా పట్టించుకుని సమస్యను ఈడేర్చేవారు లేకపోయారు. ఎన్నిప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవటంతో ఇక కోర్టును ఆశ్రయించటమే శరణ్యమనే పరిస్థితులు నెలకున్నాయి. సామాజిక స్పృహ కలిగిన కొందరు స్థానిక అధికారులు కూడా కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తంచేస్తున్నారు. మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అస్వస్థతకు గురైన బాలలను ప్రభుత్వవైద్యశాలలో పరామర్శించి కాలుష్య సమస్యలకు కారణమయ్యే ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకునే వరకు తమ తెలుగుదేశం పార్టీ ప్రజలపక్షాన ఉంటుందని అన్నారు. సిపిఎం నాయకురాలుసోమోజు నాగమణి సంవత్సరాల తరబడి ఈసమస్యపై పోరాడుతూ ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతున్నారు. స్వచ్ఛందసేవా సంస్థలు, విద్యావంతులు కూడా సోషల్ మీడియా ద్వారా నిత్యం ఈసమస్యలపై తమ గళం విన్పిస్తున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో నిర్దేశిత నిబంధనలు అతిక్రమించే ఫ్యాక్టరీలపై శాస్త్రీయంగా పరిశీలనచేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను గురువారం విలేకరులకు తెలిపారు. షేర్‌మహ్మద్‌పేట ప్రాంతంలో వ్యవసాయరంగంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అభివృద్ధి, ఉపాధులకు బాటలువేయాల్సిన పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తే క్షమించేది లేదని అన్నారు. సమస్యను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు దృష్టికి కూడా తీసుకువెళ్ళినట్లు పేర్కొన్నారు.



# తిరుమల ఆలయ మహాద్వార ప్రవేశంలో ఆంక్షలపై స్వాముల రగడ - టిటిడిపై ఆరోపణల ధ్వజం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాద్వారం ప్రవేశంపై కొందరు పీఠాధిపతులకు ఆంక్షలు విధించడంపై రగడ మొదలైంది. ఎంతో పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న ఆలయ మహాద్వారం ప్రవేశంలో అత్యున్నత ప్రముఖులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, రాజ్యాంగపరిధిలోని కొందరు ప్రముఖులతో సహా టిటిడి పాలకమండలి ఛైర్మన్, సభ్యులు, టిటిడి ఇఓ దంపతులు, జెఇఓలు,ప్రధాన అర్చకులు, గర్భగుడిలో సేవలందించే అర్చకులు తదితరులను పరిమితంగా అనుమతినిస్తారు.అలాగే దేశంలోని వివిధ మఠాధిపతులు, పీఠాధిపతులుకు మహాద్వారం ప్రవేశం కల్పించబడింది. ఆలయంలో విధులు నిర్వహించే అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది ,భద్రత సిబ్బంది తదితరులకు ఆలయ బయోమెట్రిక్ నుంచి అనుమతినిస్తుంటారు. వీళ్ళు తప్ప మిగిలిన వారెవరైనా వైకుంఠమ్ క్యూలైన్లలోనే ఆలయంలోనికి ప్రవేశించాల్సి ఉంది. అయితే తాజాగా బుధవారం సాయంత్రం విజయవాడకు చెందిన శ్రీయోగిపీఠం అధిపతి యోగిఅతిధేశ్వరానంద పర్వతస్వామి తన శిష్యులతో కలసి బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుని మాఢవీధుల్లో ప్రదక్షణగా ఆలయంలోనికి వెళ్ళేందుకు మహాద్వారం గేట్ వద్దకు చేరుకున్నారు. వీరికి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమతించలేదు. తమపై అధికారులనుంచి ఎలాంటి సమాచారం, ఆదేశాలు లేవని మహాద్వారం ద్వారా లోపలకు పంపలేమని వివరించారు. దీంతో యోగిఅతిధేశ్వరానంద పర్వతస్వామి తన శిష్యులతో నిరాశతో, అసహనంతో వెనుదిరిగివెళ్ళిపోయారు. తమకు తిరుమల ఆలయంలో కనీస మర్యాదలు ఇవ్వలేదని, ఆలయంలోపలకు అనుమతించలేదని ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ఓ పీఠం అధిపతికి ఆలయంలోపలకు అనుమతిలేకపోవడం చూస్తే కొండపై దేవుని చెంత రాజకీయనాయకులు, ధనవంతులకు మాత్రమే సాఫీగా, ప్రశాంతంగా స్వామివారి దర్శనభాగ్యం కలుగుతోందని ధ్వజమెత్తారు. తమకు జరిగిన అన్యాయంపై అఖిల భారత హిందూ మహాసభద్వారా 900మంది పీఠాధిపతులతో కలసి కొత్తపార్టీని స్థాపిస్తామని వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తిరుపతిలో బహిరంగ సభనిర్వహించి టిటిడిలో అవినీతి అక్రమాలను వెల్లడిస్తామని చెప్పడం ఇప్పుడు టిటిడిలో దుమారం రేకెత్తిస్తోంది. తిరుమల ఆధ్యాత్మికకేంద్రంగా గాకుండా వ్యాపార కేంద్రంలా మారిందనే ఆరోపణలు చేశారు. అయితే ఈ విషయంపై టిటిడి వర్గాలు కూడా ఇప్పటివరకు స్పందించలేదు. అయితే సాధారణంగా దేశంలోని ఏ మఠాధిపతి,పీఠాధిపతులు తిరుమలకు వచ్చినా వారికున్న ప్రాధాన్యతతో మహాద్వారం ప్రవేశం టిటిడి కల్పిస్తుంది. బుధవారం సాయంత్రం ఘటనను టిటిడి ఎలా ఎదుర్కోంటోందనేది వేచిచూడాల్సిందే.

సాధారణంగా ఏడుకొండలకు వచ్చే భక్తులు తెల్లవారుజామున జరిగే సుప్రభాతం, తోమాల,అర్చన, ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు భక్తులను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1నుంచి ఆలయంలోనికి అనుమతిస్తారు. మిగిలిన దర్శనాల భక్తులందరినీ 300 రూపాయలు ప్రవేశ కాంప్లెక్స్, సర్వదర్శనం కాంప్లెక్స్‌ల నుంచి ఆలయంలోనికి అనుమతిస్తారు.

# పాలిటెక్-2022 ఫెస్ట్‌ను ప్రారంభించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స




**విజయవాడ,నవంబరు 24,ప్రభాత వార్తప్రతినిధి:**పాలిటెక్నిక్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక అంశాల పట్ల దృష్టి సారించి విభిన్న ప్రయోగాత్మక ప్రాజెక్టులను ఆవిష్కరించడం అభినందనీయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యన్నారాయణ పేర్కొన్నారు. విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ వేదికగా నిర్వహిస్తున్న మూడు రోజుల పాలిటెక్ ఫెస్ట్-2022ను గురువారం ఆయన ప్రారంభించారు. బ్లూ టూత్ టెక్నాలజీ ద్వారా విన్నూత్న రీతిలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,ఆరోగ్యం,వ్యావసాయ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందన్నారు. నవరత్నాల పథకం వల్ల విద్యార్థులు ఆటంకాలు లేకుండా తమ విద్యను కొనసాగిం చడమే కాక, త్వరితగతిన ఉపాధి అవకాశాలు పొందగల్గుతున్నారన్నారు. పాలిటెక్నికల్ విద్యార్థుల నైపుణ్యాలను నిరంతరం మెరుగుపర్చేలా సాంకేతిక విద్యాశాఖ టెక్‌ఫెస్ట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఏపీ ప్లానింగ్ బోర్డు ఛైర్మన్,విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు మాట్లాడుతూ అంతర్జాతీయ పోటీకనుగుణంగా నేటి యువత నూతన సాంకేతికతను అభ్యసించాలన్నారు. సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులు తమ సాంకేతిక నేపుణ్యాలను,శాస్త్రీయ కోణాన్ని ప్రదర్శించేందుకు వీలు కల్పించిందన్నారు.కళాశాల స్థాయిలో జరిగే ఈ తరహా కార్యక్రమాలు భవిష్యత్తులో ఉన్నత స్థాయి సాంకేతిక ఆవిష్కరణలకు మార్గం చూపుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 చోట్ల రీజినల్ టెక్‌ఫెస్టలలో 1000కి పైగా ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఉపాధి,శిక్షణ శ్రాఖ సంచాలకురాలు లావణ్యవేణి మాట్లాడుతూ పోటీ ప్రపంచాన్ని జయించాలంటే నిరంతర అభ్యాసం తప్పనిసరన్నారు.సాంకేతిక విద్యాశాఖ సంయుక్త సంచాలకులు పద్మారావు,కార్యదర్శి విజయ భాస్కర్,కాకినాడ ప్రాంతీయ సంచాలకులు సత్యన్నారాయణమూర్తి, తిరుపతి ప్రాంతీయ సంచాలకురాలు నిర్మల్‌కుమార్ ప్రియ,విజయవాడ మున్సిపల్ కార్పొరేట్ రహనా నహీద్,కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఆలిం,ఇతర అధికారులు,వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్‌లు,విద్యార్థులు పాల్గొన్నారు. కూచిపూడి సిద్ధేంద్రయోగి కళాపీఠం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల థీంను అందంగా ప్రదర్శించారు.

# అవినీతి తిమింగలాల అడ్డుకట్టకే ఇడి, ఐటి దాడులు

## ● దివ్యాంగులకు పరికరాలు అందజేసిన బండి సంజయ్


దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న బండి సంజయ్

**వేములవాడ, ప్రభాతవార్త :** అవినీతి తిమింగలాలకు అడ్డుకట్ట వేసేందుకే రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పేర్కొన్నారు. వేములవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు వయోవృద్ధులకు పరికరాలను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రెండు కోట్ల 33 లక్షల 47 వేల రూపాయల విలువ గల వీల్ చైర్లు, వినికిడి యంత్రాలతో సహా వివిధ ఉపకరణాలను అందజేశామని తెలిపారు. ఈ పథకం కింద కేవలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2032 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రయోజనం చేకూరింది అన్నారు. దాడుల విషయంలో రాజకీయ విమర్శలు చేసుకునే అవసరం లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్రమంగా దోచుకునే వారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని పేర్కొన్నారు. దోచుకున్న వారిపై దాడులు జరిగితే నిజాయితీని నిరూపించుకోవాలి కానీ అధికార పార్టీ తెరాస బిజెపిపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు ఫిర్యాదులు రావడంతో అవినీతికి పాల్పడే వారిపై దాడులు చేస్తే వాటిని బిజెపికి ముడి పెట్టడం దురదృష్టం అన్నారు. రాజకీయ పార్టీలకు దర్యాప్తు సంస్థలకు సంబంధం లేదన్నారు. రోడ్డు, భూముల సమస్యలు పరిష్కరిస్తానన్న కేసీఆర్ ఇప్పటివరకు గిరిజనులకు పట్టాలు ఇవ్వలేదన్నారు. వెంటనే గిరిజనులకు పట్టాలు అందించాలన్నారు. గిరిజనులు, అటవీ అధికారుల మధ్య గొడవ జరగడానికి ముఖ్య మంత్రి కారణమన్నారు. ఫారెస్ట్ అధికారి హత్యకు ముఖ్యమంత్రి బాధ్యుడు అన్నారు. కేసీఆర్ పరిపా లనను గాలికి వదిలేసాడని కేవలం కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులపై విమర్శలు చేయడమే పరిపాట యింది అన్నారు. పోడు భూముల సమస్యను కూడా బిజెపిపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నాడనే దానిపై ప్రజలు ఆలోచించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలోని మంత్రులు ఎమ్మెల్యేలు ఆయన కుటుంబం పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారని త్వరలోనే తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ రాష్ట్ర బిజెపి నాయకురాలు తుల ఉమ, వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లాలోని బిజెపి నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మంగళగిరి నియోజకవర్గం నూతక్కి గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న నారా లోకేష్

# పన్నుల బాదుడు, బాధలు తప్పాలంటే సైకిల్ ప్రభుత్వం రావాలి

## - నూతక్కి పర్యటనలో నారా లోకేష్

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు కట్టలేని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి వేలాది ఇళ్లు కూల్చేస్తున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదరనఇశ నారా లోకేష్ ఆరోపించరాఉ.. నూతక్కి గ్రామంలో గురువారం నిర్వహించిన' బాదుడే బాదుడు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.. గ్రామంలో సమస్యలు పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు.. ఏ అవసరం ఉన్నా ఆదుకుంటానని గ్రామస్థులకు భరోసా నిచ్చారు.. సైకో మాదిరిగా మారిన ముఖ్యమంత్రి పాలనలో పెంచిన ధరలు, చార్జీలు, పన్నుల గురించి ప్రజలకు వివరించారు. గ్రామస్థులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రగతి కోసం వేల కోట్లు కేటాయించామంటున్న ప్రభుత్వం, ఎమ్మెల్యే అవి ఎక్కడ ఖర్చు చేశారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రగతి పనుల కోసం ఒక్కరూపాయి నిధులు సాధించలేని ఎమ్మెల్యే పన్నులపేరుతో ప్రజలను బాదాలని అధికారులకు టార్గెట్లు విధించటం దారుణమన్నారు. చివరికి ఖాళీ స్థలాలనీ వదలకుండా పన్నులు వసూలు చేయాలని అధికారికంగా ఆదేశించటం ఎమ్మెల్యే దోపిడీ బుద్ధికి నిదర్శనమన్నారు.పేదలకు ఇక్కఇట్లూ కట్టి ఇవ్వలేని చిన్న సైకో నూతక్కి గ్రామంలో ఇళ్లు తొలగించేందుకు ప్రయత్నాలు చేయటం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు.. బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. పన్నుల బాధుడు, బాధలు పోవాలంటే సైకో ప్రభుత్వం పోయి సైకిల్ సర్కారు రావాలని పిలుపునిచ్చారు.

# స్నేహితుని ప్రాణం తీసిన పేకాట

**దుబ్బాక, నవంబరు 24, ప్రభాతవార్త:** పేకాట ఆడుతూ డబ్బులు పోతున్నాయనే ఫ్రస్టేషన్‌లో స్నేహితుని ప్రాణాలు తీసిన సంఘటన దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్‌లో జరిగింది. హత్యకు సంబంధించి గామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన జోరబొంతల నాగరాజు(36) పేయింటర్. నాగరాజు తమ స్నేహితులైన దారమైన రామచంద్రం ఆలియాస్ స్వామి, గడ్డం శ్రీనివాస్, నీరటి బాలయ్య కలసి బుధవారం గ్రామ శివారులోని పల్లె ప్రకృతివనంలో రాత్రి పేకాట ఆడుతూ మద్యం సేవించారు. ఆ సమయంలో రామచంద్రం, నాగరాజు మధ్య డబ్బుల విషయంలో గొడవ జరిగింది. ఆ సమస్యంలో వీరి స్నేహితుడు బాలయ్య ఇంటింకి వెళ్లారు. గొడవను మనసులో పెట్టుకున్న రామచంద్రం బయటికివెళ్లి కర్రతో మళ్లీ పల్లె ప్రకృతి వనంకు తిరిగి వచ్చాడు. రాత్రి నాగరాజును వెనక నుంచి తలపై కొట్టిన రామచంద్రం.. నాగరాజు కిందపడగానే మొహంపై కూడా కర్రతో పదేపదే కొట్టడంతో అతడు మృతి చెందాడు. ఆ తర్వాత రాత్రి పది గంటలకు శ్రీనుతో కలిసి రామచంద్రం తిమ్మాపూర్‌లోని దాబాకు వెళి మళ్లీ మద్యం సేవించారు. తాను కొట్టి చంపిన నాగరాజు శవాన్ని తగలబెట్టేందుకు కిరాణషాపులో పెట్రోలు కొన్నాడు. అనుమానంతో గ్రామస్థులు వారిని పెట్రోలు కొనుగోలుపై ప్రశ్నించి ప్రకృతివనంలో నాగరాజు మృతదేహం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుబ్బాక పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, నిందితులు రామచంద్రం, శ్రీను పరారీలో ఉన్నారు. మృతుని భార్య బాల్‌లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ మున్నూరు కృష్ణ తెలిపారు.

# ధాన్యం తూకంలో తేడాలు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టించి సాగు చేసిన అన్నదాతలకు కొనుగోలు కేంద్రాల్లో నిర్వహకుల అక్రమాలకు బలికావాల్సి వస్తోంది. ధాన్యం కొనడమే పెద్ద గగనమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలోని పలు కొనుగోలు కేంద్రాల్లో వాటి నిర్వహకులు భారీ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు అధికారుల అండదండలతో తూకం పేరుతో అక్రమాలకు పాల్పడుతూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వాటి నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారు చెప్పిందే వేదం, వారు వేసిందే తూకం అనే పద్ధతుల్లో పలు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వ్యవహరిస్తున్నారు. అదేమని అడిగిన రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా సవాలక్ష ఆంక్షలు, నిబంధనలు పెడుతూ ముప్పుతిప్పలు పెడుతున్నారు.

# ప్రజా సంక్షేమంపై కెసిఆర్‌కు సోయి లేదు

## రైతులను డిఫాల్టర్లుగా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

## భూపాలపల్లి ఎమ్మెల్యేకు భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం


మాట్లాడుతున్న వైఎస్ఆర్‌టి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** తెలంగాణలో పూర్తిగా రైతులను అప్పులపాలు, బ్యాంకు డిఫాల్టర్‌లుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో స్థానికులతో మాటముచ్చట అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణలో అప్పులేని రైతు లేనే లేదన్నారు.రుణమాఫీ చేయక రైతులు డిఫాల్టర్‌లుగా మారారన్నారు. స్థినిక ఎమ్మెల్యేలు మాత్రం దోచుకోవడం, దాచుకోవడానికే పనికొస్తారని విమర్శించారు. ముష్టి 5వలు రైతుబంధు ఇచిచ రైతులను కోటీశ్వరుల్ని చేవామనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో కేసిఆర్ ఏవర్గాన్ని కూడా ఆదుకోలేదన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి భూకబ్జాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద లేదన్నారు. ప్రజలంటే కేవలం ఓట్లు వేసే మిషన్‌లలా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. ఓటు వేయించుకొని గెలిచిన అనంతరం ఒక్కసారి కూడా తొంగి చూడారని అన్నారు. తెలంగాణలో ప్రజలు ఎలా బ్రతుకుతున్నారో వారికి పట్టవన్నారు. అసలు ప్రజలసక్షాన నిలబడే నాయకుడే లేకపోయారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఉండి కూడా శుద్ధ దండగే అన్నారు. కేసార్‌కు ప్రతిపక్షాలు ఎప్పుడో అమ్ముడు పోయాయని విమర్శించారు. ఎవరి వాటలు వారు తీసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అందుకే ప్రజా సమస్యలపై ఒక్క పార్టీ కూడా నోరు మెదపడం లేదన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతిపక్షాలు ఎప్పుడో మానేశాయన్నారు. పార్టీపెట్టి నిరుద్యోగలపై పోరాటం చేస్తేనే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఎనిమిదేండ్లు ఇలాంటి తతంగాలే తెలంగాణలో నడుస్తున్నాయన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు - 10

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 24:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 10 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,052 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6216 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,82,255మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,864మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 39 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 77కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో8 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఎఫ్ఎల్ఎన్‌పై టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుతో

# ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించడం కోసం కొనసాగిస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్)ను పర్యవేక్షించడం కోసం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేసిన ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమంటున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయకుండా .. ఎఫ్ఎల్ఎన్ నిర్వహణకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ఏంటని సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ఉత్తర్వులను వెనక్కి తీసు కోవాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉత్తర్వులను ఉపసంహారించుకోకపోతే ఉద్యమించక తప్పదని సంఘాలు హెచ్చరిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు పిల్లల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించడానికి ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ నిర్వహణ తీరును పరిశీలించడానికి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం సరైంది కాదని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే వివిధ హోదాల్లో అధికారులు పరిశీలిస్తున్నప్పటికీ తిరిగి తాస్క్‌ఫోర్స్‌న ఏర్పాటు చేయడం.. మరియు దానిలో ఎన్‌జీవోలను సభ్యులుగా చేర్చడం ఉపాధ్యాయులను అవమానించడమేనని వారు విమర్శించారు. టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను విద్యాశాఖ అధికారులు ఉపసంరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలకు కవల్సిన మౌలిక వసతులను పెంపొందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని.. అలాగే రెండవ విడత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందించాలని శ్రీపాల్, కమలాకర్‌రావులు డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో టాస్క్‌ఫోర్స్ వంటి తల, తోకలేని చర్యలు మానుకోవాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

**టాస్క్‌ఫోర్స్ ఉపసంహారించుకోవాలని డిమాండ్**

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ముందుగా వాటిని పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అతి వదిలిపెట్టి తల, తోకలేని ప్రయోగాలు చేస్తూ వింత పోకడలకు ప్రయత్నిస్తున్న పాఠశాల విద్య డైరక్టర్ ఇచ్చిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఎల్ఎన్ పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌జీటీయు) రాష్ట్ర అధ్యక్షులు కె మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశం డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఎస్‌జీటీ ఉపాధ్యాయులపై తీవ్రఒత్తిడి పెంచుతూ తీసుకునే అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహంచుకోవాలని డిమాండ్ చేశారు.

# పట్టభద్ర నియోజకవర్గాల్లో ఓటర్లు 8.99 లక్షలు

## ఉపాధ్యాయ ఓటర్లు 43,170

## ముసాయిదా విడుదల చేసిన ఎన్నికల సంఘం

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఎన్నికలు జరుగబోయే శాసనమండలి పట్టభద్రుల,ఉపాధ్యాయ నియోజక వర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. మూడు పట్టభద్రుల నియోజక వర్గాల పరిధిలో 8,99,280 మంది,రెండు ఉపాధ్యాయ నియోజక వర్గాల పరిధిలో 43,170 మంది ఓటర్లు ఉన్నారు. పట్టభద్రుల నియోజక వర్గాలకు 975,ఉపాధ్యాయ నియోజక వర్గాలకు 348 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వివరాలు తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబరు 9వ తేదీ వరకు అభ్యంతరాలు,క్లెయింలు స్వీకరిస్తారు. అర్హులై ఉండి ఓటర్ల జాబితాలో పేరు లేనివారు కూడ ఈ గడువు తేదీ లోగా ఓటుహక్కుకు ధరఖాస్తు చేసుకోవచ్చు.డిసెంబరు 30న తుది జాబితా ప్రకటిస్తారు. ఎంఎల్‌సీలు వై.శ్రీనివాసులరెడ్డి,వెన్నపూస గోపాలరెడ్డి,విఠపు బాలసుబ్రహ్మణ్యం,కత్తి నర్సింహారెడ్డి,పీవీఎస్ మాధవ్‌ల పదవీకాలం 2023 మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా నియోజక వర్గాలకు త్వరలో ఎన్నికలు జరుగనున్నాయి.

# ఇప్పటంలో లేనిదానిపై చంద్రబాబు, పవన్ అండ్ కో కూటమి అనవసర రాద్ధాంతం చేసాయి :సజ్జల

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇప్పటంలో లేనిదానిపై చంద్రబాబు,పవన అండ్ కో కూటమి అనవసర రాద్ధాంతం చేసాయని ఏపీ హైకోర్టు మొట్టికాయలు వేయడం స్పష్టమైందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఏమీ లేకున్నా ఏదో జరిగిందని చంద్రబాబు ప్రోత్సహంతో పవన్‌ను పంపి హంగామా చేసారన్నారు.అంతే కాకుండా కొందరిని ప్రలోభపెట్టి కేసులు వేయించి,వారికి మొట్టి కాయలు వేయించిందన్నారు.14 మంది ఫిర్యాదుదారులకు రూ.14లక్షల జరిమానా పడే విధంగా చేసారన్నారు.చంద్రబాబుకు.టీడీపీకి చెందిన ఎకైక విద్య తప్పుడు ప్రచారం చేయడమన్నారు.రోజు.రోజు వారీగా అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.చంద్రబాబు పగటి కలలు కంటున్నారన్నారు. ఏదో ఉహించుకుంటూ తనను తాను మోసం చేసుకుంటున్నారన్నారు.ఇప్పటం విషయంలో అనవసర రాద్ధాంతం చేసారన్నారు.ప్రజలను ప్రతి పక్షాలు కావాలనే తప్పుద్రోవ పట్టించాయి. పవన్ సభకు భూములిచ్చిన వారి ఇళ్ళు కూల్చడం అనేది పచ్చి అబద్ధం ,నోటీసులు ఇచ్చి అక్రమణలు తొలిగించారన్నారు. హైకోర్టులో నిజం బట్టబయలైందన్నారు. మైలవరం నియోజకవర్గంలో పార్టీ వర్గాల మధ్య ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు.చిన్న,చిన్న సమస్యలు న్నాయన్నారు. వాటిని పరిష్కరిస్తామన్నారు.అక్కడ పార్టీలో వరాలు ఇక ఉండవన్నారు.కొందరు చిన్న సమస్యను పెద్దది చేసి చూపిస్తున్నామన్నారు. తమ పార్టీ అభివృద్ధిని,సంక్షేమాన్ని నమ్ముకుందన్నారు.చేసిన పనులను ప్రజల ముందు ఉంచి,వారి మద్దతుతో తిరిగి అధికారం చేపడతామన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 23,816 మంది ఓటర్లు

## ముసాయిదా ఓటర్లు జాబితా ప్రకటన


**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ప్రాథమిక ఓటర్ల ముసాయిదాను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదుకు అవకాశం ఇచ్చిన సమయం వరకు 23,816 మంది ఓటరుగా నమోదు చేసుకున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు. వీటిపై అభ్యంతరాలను డిసెంబర్ 9 వరకు స్వీకరించనున్నారు. అభ్యంతరాలతోపాటు కొత్తగా ఓటరు నమోదు ప్రక్రియను కూడా కొనసాగిస్తారు. కొత్త ఓటర్ల నమోదు.. అభ్యంతరాలను పరిశీలను డిసెంబర్ 25న చేపడతారు. అనంతరం డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితాను ప్రకటిస్తారు. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి పదవీ కాలం వచ్చే ఏడాది(2023) మార్చి 29తో ముగియనుంది.

# ఎన్‌సి22 టైటిల్ 'కస్టడీ'

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్ లో తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న చిత్రం రెండు నెలల కిందటే సెట్స్‌పైకి వెళ్లింది. ఎన్‌సి22 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందు తున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోం ది. నాగచైతన్య కెరీర్ లో అత్యంత భారీ చిత్రాల్లో ఎన్‌సి 22 ప్రాజెక్టు ఒకటి.. శ్రీని వాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగ చైతన్య పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శుభాకాంక్షలు తెలు పుతూ అభిమానులకు సర్‌ప్రైజ్ అందించారు. ఈచిత్రానికి 'కస్టడీ' టైటిల్‌ను లాక్ చేశారు. ఈసందర్భంగా విడు దల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నాగచైతన్య ఫెరోషియస్



అవతార్‌లో కన్పిం చారు. నిజాయితీ, దృఢ నిశ్చయంతో ఉన్న పోలీసు ఆఫీసర్ ఎ.శివ పాత్రలో అతను చూడాలనుకునే మార్పు కోసం అన్ని అసమానతలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడతాడని పోస్టర్‌ను చూస్తే అర్థమైపోతోంది. శివ తాను నమ్మే విధానం కోసం తన సొంత వ్యవస్థతో పోరాటం చేస్తాడని ఫస్ట్‌లుక్‌లో స్పష్టమవు తోంది.. అరవింద్‌స్వామి విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించ నుంది.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పి స్తున్నారు.








లేటెస్ట్ ఈవెంట్ ఫొటో షూట్
హన్సిక మోత్వాని ప్రీవెడ్డింగ్ డే సెలబ్రేషన్


# మీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తా నాన్నా: మహేష్ ట్వీట్





సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా తన తండ్రి కృష్ణను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో స్పందించారు. కృష్ణ బ్లాక్‌అండ్ వైట్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.. ఓ ఎమోషనల్ నోట్‌తోపంచుకున్నారు. .. ' నేను మీ వారస త్వాన్ని ముందుకు తీసుకెళతాను. నేను నిన్ను ఇంకా గర్వపడేలా చేస్తాను. లవ్ యూ నాన్న.. మై సూపర్‌స్టార్ అని పేర్కొన్నారు.. 'మీ జీవితం గొప్పగా సెలబ్రేషన్‌గా సాగింది. ఇది మీ గొప్పతనం.. మీరు మీ జీవితాన్ని నిర్భయంగా గడిపారు. డేరింగ్ అండ్ డాషింగ్ మీ స్వభావం.. నా స్ఫూర్తి నా ధైర్యం.. నేను చూసుకున్నదంతా.. నిజంగా ముఖ్యమైనవన్నీ అలాగే వెళ్లిపో యాయి.. కానీ విచిత్రమేమింటే.. నేను ఇంతకు ముందెన్నడూ లేనంగా బలంగా ఉన్నానని పిస్తోంది.. ఇపుడు నేను నిర్భయంగా ఉన్నాను. మీ కాంతి నాలో ఎప్పటికీ ప్రశాశిస్తుంది.. నేను మీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళతాను. అంటూ మహేష్

# స్టైలిష్‌గా మెగా పవర్‌స్టార్ లుక్!



మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 వర్కిం గ్ టైటిల్ మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈచిత్రానికి కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోది.. తాజాగా గురు వారం మెగా హీరో తన సోషల మీడియాలో అతని హెయిర్ స్టైలిస్ట్ అలిమ్ హకీమ్‌తో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకు న్నారు.. మరో వారం పాటు న్యూజి లాండ్‌లో పాటల చిత్రీకరణ ఉండనుంది. డిసెంబర్ మొదటి వారంలో యూనిట్ తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనుంది..కాగా మిలిగిన భాగం చిత్రీకరణ డిసెంబర్ చివరివారంలో ప్రారంభంకానుంది.. ఈమేరకు కొత్త షెడ్యూల్‌ను రూపొందించనున్నారు. దిల్‌రాజుఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఇంద్ర సినిమా గుర్తుకొస్తోంది

## 'రణస్థలి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అశ్వనీదత్

సురెడ్డి విష్ణు సమర్పణలోన ఏజె ప్రొడక్షన్ పతాకంపై హీరో ధర్మ, హీరోయిన్స్ అమ్ము అభిరామ్, చాందిని రావు, నటులు సమ్మెట గాంధీ , బెనర్జీ, దిల్ రమేష్ , ఆర్‌ఆర్‌ఆర్ చంద్రశేఖర్, మధువ ణి, ప్రశాంత్ , శివ జామి, అశోక్ సంగా, నాగేంద్రతదితరులు నటిస్తున్న చిత్రం రణస్థలి.. పరశురామ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. అనుపమ సూరెడ్డి నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని ఈచిత్రం ఈనెల 26న విడుదలకు సిద్ధమైంది. ఈచిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ రిలీజ్ చేస్తోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, హీరోలు ఆకాష్ పూరి,నందు , గౌతమ్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అశ్వనీదత్ మాట్లాడుతూ, విజయ పిక్చర్స్ అధినేత వెంకటరత్నంగారు ఆ సంస్థను చాలా సక్సెస్‌ఫుల్‌గా 50 సంవత్సరాలు నడిపిన గౌరవ ప్రదమైన వ్యక్తి అనాస్రు. ఆయన తమకు గురుతుల్యులు వంటివారి అన్నారు. వారి అబ్బాయి విష్ణు విజయవాడలో కన్‌స్రక్షన్ బిజినెస్‌లో ఎంతో పేరుతెచ్చుకుని ఇపుడు సినిమా రంగంలోకి రావటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఆయన తీసిన రణస్థలం సినిమా ట్రైలర్ , టీజర్‌లోని



కొన్ని సన్నివేశాలు చూస్తుంటే ఇంద్ర సినిమా గుర్తుకొస్తోం దన్నారు. కచ్చితంగా ఈసినిమా హిట్ అవుతుందని అన్పిస్తోం దన్నారు.విష్ణు ఏకధాటిగా 50 సినిమాలు తీయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. వీడియో బైట్ ద్వారా దర్శకుడు పూరి జగన్నాథ్, హీరో ఆకాష్ పూరి, హీరో నందు, చిత్ర నిర్మాతలు విష్ణు, జ్యోతి, చిత్ర దర్శకుడు పరశురామ్ శ్రీనివాస్, నటుడు సమ్మెట గాంధీ, చిత్ర హీరో ధర్మ, హీరోయిన్ చాందిని, మరో హీరోయిన్ అభిరామి, కెమెరామెన్ జాస్టి బాలాజీ, ఆకాశ వీధుల్లో హీరో గౌతమ్ తదితరులు మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ



యంగ్ ప్రామిసింగ్ హీరో విశ్వక్‌సేన్ తొలిపాన్ ఇండియా మూవీ 'దాస్ కా ధమక్కీ'.. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది.. ఈచిత్రాన్ని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని నిర్మాతలు ఇదివరకే వెల్లడించారు. కాగా గురువారం మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వచ్చే ఏడాది ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 17న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్టు తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ లుక్ ఆకట్టుకుంది.. ఆయన టైటిల్ రోల్ పోషించటంతోపాటు చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వన్మయే క్రియేషన్స్, విశ్వక్ సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. ఈసినిమాలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ డైలాగులు అందిసు న్నారు. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. యాక్షన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ కూడిన రోమ్-కామ్‌గా రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్నారు.

# చక్కటి ప్లానింగ్‌తో 'మణిశంకర్'


శివ కంఠమనేని, సంజన గల్రాని , ప్రియా హెగ్డే చాణక్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మణిశంకర్.. డబ్బు చూట్టూ తిరిగే ఒక ఆసక్తికరమైన కథ, కథనాలతో యాక్షన్ ఎలిమెంట్స్ తో ఒక డిఫరెంట్ మూవీగా తెరకెక్కింది. ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలను జివికె నిర్వహించారు. లైట్ హౌస్ సినీ క్రియేషన్స్ పతాకంపై కెఎస్ శంకరరావు, ఆచార్య శ్రీనివాసరావు, ఎం.ఫణిభూషణ్ సంయుక్తంగా నిర్మించారు. ఈచిత్రం యూనిట్ మీడియాతో



మాట్లాడింది.. హీరో శివ కంఠమనేనిమాట్లాడుతూ, సినిమా బాగా వచ్చింది.. ఒక సంఘటన చుట్టూనే ఈసినిమా అంతా తిరుగుతుందన్నారు. ఇందులో ఓ ఫిలాసఫీ కూడ ఉంటుందన్నారు. సినిమా ఫస్ట్‌సీన్ నుంచి చివరి సీన్ వరకు ప్రేక్షకుడు లీనమయ్యేలా ఉంటుం దన్నారు. సినిమా రెడీగా ఉందని, జనవరి మొదటివారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోం దన్నారు. సంజన మాట్లాడుతూ, కరోనా తర్వాత తనకు ఈ ఆఫర్ వచ్చిందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అని అన్నారు. శివ కంఠమనేని గారు ఎంతో బాగా నటించారన్నారు. ఆయన ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నానని, ప్రభాకర్‌రెడ్డిగారితోపనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. మా నిర్మాతలు చక్కటి ప్లానింగ్‌తో సినిమాను నిర్మించినట్టు తెలిపారు. దర్శకుడు టి.వెంకట్ కృష్ణన్ మాట్లాడారు.

# 'మట్టి కుస్తీ' నుంచి అందమైన పెళ్లిపాట

విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'మట్టి కుస్తీ'.. ఆర్‌టి టీం వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల నిర్మించిన ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మట్టికుస్తీలో విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే



విడుదలైన ఈచిత్రం ట్రైలర్‌కు అద్భుతమై స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి చల్ చక్కటి చిలక ..పాటను విడుదల చేశారు. విష్ణు విశాల్ , ఐశ్వర్యలక్ష్మి ల అందమైన పెళ్లిపాట ఇది.. జస్టిస్ ప్రభాకరన్ ఈ పెళ్లి పాటను మళ్లీ మళ్లీ వినాలన్పించే క్యాచీ ట్యూన్‌గా కంపోజ్ చేశారు.. రెహమాన్ పాటకు చక్కని సాహిత్యం అందించారు. హేమచంద్ర వాయిస్ పాటకు మరింత ఆకర్షణ తెచ్చింది. ఈ పెళ్లి పాటలో విష్ణు విశాల్, ఐశ్వర్యలక్ష్మిల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది..

# అందరూ చూడాల్సిన సినిమా

అల్లరి నరేష్ తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' ఈనెల 25న విడుదల కానుంది. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహించారు. ఆనంది హీరోయిన్‌గా నటించింది. ఈ సందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. అల్లరి నరేష్ మాట్లాడుతూ, ఈచిత్రం ఒక నిజాయితీగల సినిమా అన్నారు. మన చుట్టూ జరిగే కథ అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. దర్శకుడు మోహన్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ అందరూ మంచి వర్క్‌చేశా



రన్నారు. చివరి 20 నిముషాల్లో చాలా కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయన్నారు. నిర్మాతగా రాజేష్‌కుమంచి పేరొస్తుందని అన్నారు. అందరూ కష్టపడి ఇష్టపడి చేసిన సినిమా అన్నారు. కొత్త ప్రయత్నంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో ఆనంది, నిర్మాత రాజేష్ దండా, దర్శకుడు ఏఆర్ మోహన్, నిమ్మకాయల ప్రసాద్, శ్రీచరణ్ పాకాల, అబ్బూరి రవి తదితరులు ప్రసంగించారు.

# చలిలో చర్మకాంతికి వెన్న

శీతగాలుల ప్రభావం చర్మంపై ఎక్కువగా ఉంటుంది. పొడారి, దురద, దద్దుర్లు వంటి సమస్యలు మొదలవుతాయి. అందుకే దీని పరిరక్షణ విషయంలో మొక్కల ఆధారిత బటర్‌ను



ఎంచుకుంటే మంచిదంటున్నారు నిపుణులు.

మొక్కల ఆధారిత బటర్‌లో ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా ఉంచుతూ, చల్లగాలి నుంచి చర్మం పొడారనివ్వకుండా కాపాడతాయి. వాటిలో షియాబటర్ ఒకటి. ఇది అన్ని చర్మతత్వాలకూ నప్పుతుంది.

**కోకోవా బటర్..** బటర్స్ అన్నింటిలోకీ తేలికగా, చర్మంలో త్వరగా ఇంకిపోవడం కోకోవా బటర్ ప్రత్యేకత. సున్నిత లేదా జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి కూడా ఇది మంచి ఫలితాలనిస్తుంది. పొడారడం, జీవం లేనట్లుగా అనిపించడం, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలకు ఈ బటర్ పరిష్కారాన్నిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మచ్చలనూ మాయం చేస్తాయి. చర్మాన్నీ తళుకులీనేలా మార్చేసే శక్తి కోకోవా బటర్‌కుంది. ఇది చర్మంపై ఏర్పడే స్ట్రెచ్ మార్కులను పోగొడుతుంది. ఇందులోని యాటీ ఆక్సిడెంట్స్ చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

**మ్యాంగో సీడ్ బటర్..** మామిడి గింజల నుంచి తయారుచేసే ఈ బటర్‌ను ఎక్కువగా ఫేస్‌క్రీం, మాయిశ్చరైజర్లలో వినియోగిస్తారు. జిడ్డును దూరం చేసి తేమగా ఉంచే చేసే శక్తి ఈ బటర్‌లో పుష్కలంగా ఉంటుంది. ఎ,సి, ఈ విటమిన్లు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలతో ఈ బటర్ చర్మానికి మెరుపునిచ్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. మొటిమలూ, మచ్చల్ని తగ్గిస్తుంది. దీన్ని రోజూ రాసుకుంటుంటే.. క్రమంగా ముఖంపైన ముడతలూ, గీతలూ మాయివుతాయి. ❑

# ఆరోగ్య, ఔషధ రంగాల్లో కృషి



'ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలం.. విజయం సాధించగలం..' అంటారు ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త, పిరమల్ గ్రూప్ వైస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ స్వాతి పిరమల్. ఆరోగ్యం, ఔషధ రంగాల్లో ఎన్నో సరికొత్త ఆవిష్కరణలకు తెరతీసిన ఆమె.. బాలికలు, మహిళల్లో సంపూర్ణ ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి విభిన్న కార్యమ్రకాలు నిర్వహిస్తుంటారు. నిరాడంబరతకు మారుపేరుగా నిలిచే ఆమె.. వక్తగా, రచయిత్రిగానూ ఎంతోమందికి సుపరిచితం! ఇలా వైద్య, ఆరోగ్య రంగాల్లో తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఇదివరకే ఎన్నో పురస్కారాలు అందుకున్న స్వాతి సిగలో ఇటీవలే మరో ప్రతిష్ఠాత్మక అవార్డు చేరింది. అదే.. ఫ్రాన్స్ అత్యున్నత పౌర పురస్కారం! పైగా ఇది ఆ దేశ ప్రభుత్వం ఆమెకు అందించిన రెండో పౌర పురస్కారం కావడం విశేషం. ఈ నేపథ్యంలో ఆరోగ్య, ఔషధ రంగాల్లో స్వాతి చేసిన కృషి గురించి తెలుసుకుందాం !

గుజరాతీ సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన స్వాతి పిరమల్ది వ్యాపార నేపథ్యమున్న కుటుంబం. ఆమె తల్లిదండ్రులిద్దరూ వ్యాపారవేత్తలే. దాంతో తానూ ఈ రంగంలోనే స్థిరపడాలని కోరుకున్నారు స్వాతి. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి పబ్లిక్ హెల్త్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన ఆమె.. ముంబయి యూనివర్సిటీ నుంచి ఎంబిబిఎస్ పట్టా అందుకున్నారు. 1976 ప్రముఖ వ్యాపారవేత్త అజయ్ పిరమల్ను పెళ్లి చేసుకున్నాకే ఎంబిబిఎస్ పూర్తిచేశారు స్వాతి. వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఆమె. 'గోపాల్‌కృష్ణ పిరమల్ హాస్పిటల్‌ను నెలకొల్పారు. 1992 నుంచి 'పిరమల్ గ్రూప్'కు వైస్ ఛైర్‌పర్సన్‌గానూ కొనసాగుతున్నారు.

**అవగాహనతోనే చైతన్యం !** 'ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలం' అంటారు స్వాతి. మూడు దశాబ్దాలకు పైగా తన సంస్థ అభివృద్ధిలోనూ ఇదే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారామె. ఓ శాస్త్రవేత్తగా తన పరిశోధనలు, అనుభవం, వ్యాపార దక్షతతో ప్రపంచంలోనే అతిపెద్ద ఔషధ తయారీ ఉత్పత్తి సంస్థగా పిరమల్ గ్రూప్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు స్వాతి. తాను నెలకొల్పిన ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెంచడానికి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారామె. ఇందులో భాగంగానే.. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్టియోపొరోసిస్, మలేరియా, మధుమేహం, ట్యూబర్‌క్యులోసిస్, ఎపిలెప్సీ, పిల్లలకు టీకా ప్రాధాన్యం.. వంటి అంశాలపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఇలా ఆరోగ్యాన్ని అందరికీ చేరువ చేయడానికి అనుక్షణం పరితపిస్తుంటారు స్వాతి.

**అది చూసి చలించిపోయా !....** వక్తగా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై ప్రసంగించే స్వాతి.. రచయిత్రి కూడా! పోషకాహారం, ఆరోగ్యానికి సంబంధించి పలు పుస్తకాలు రాసిన ఆమె.. మీడియాకు కథనాలు రాస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ఆర్టికల్‌లో తనకు ఎదురైన ఓ అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'నేను మెడిసిన్ చదివే సమయంలో ఓ ప్రాంతానికి వెళ్లాను. అక్కడ పోలియో కారణంగా శరీరం కింది భాగం పక్షవాతానికి గురైన ఓ అమ్మాయిని చూశా. చాలా బాధనిపించింది. అప్పుడే టీకాల గురించి తల్లుల్లో అవగాహన పెంచాలనిపించింది. ఇదే 'నో పోలియో జోన్' అనే కార్యక్రమానికి తెర తీసింది. నాతో పాటు మెడిసిన్ చదువుతున్న స్నేహితులతో కలిసి వీధి నాటకాలు, ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ టీకాల ప్రాధాన్యం గురించి అవగాహన కల్పించడం మొదలు పెట్టాం. టీకా డోసులు తీసుకోని చిన్నారుల్ని గుర్తించి వారికి ఇప్పించాం. ఆ తర్వాత కూడా హెచ్ఐవి/ఎయిడ్స్, అమ్మాయిల్లో రక్తహీనతను నివారించడం, వ్యాయామాలు.. వంటి అంశాలపై అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించాం..' అంటూ చెప్పుకొచ్చారు స్వాతి.

**మహిళల కోసం 'హెల్ప్‌లైన్'** గ్రామీణ/గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు టెలిమెడిసిన్ సేవలతోపాటు వారికి సురక్షిత గర్భనిరోధక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 'ఐ-కెన్‌హెల్ప్' అనే హెల్ప్‌లైన్ సేవలూ అందుబాటులోకి తెచ్చారు స్వాతి. ఇక అమ్మాయిల్లో అవాంఛిత గర్భధారణ, అసురక్షిత గర్భస్రావ పద్ధతుల గురించి వివరించడానికి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం మరోవైపు 'పిరమల్ ఫౌండేషన్' డైరెక్టర్‌గా గ్రామీణ ప్రాంత మహిళల సాధికారతకు కృషి చేస్తున్నారామె. ఇలా తన సేవలతో సమాజంలో ఆరోగ్య స్పృహ పెంచే దిశగా కృషి సలుపుతోన్న స్వాతి. ప్రస్తుతం హార్వర్డ్ బిజినెస్ స్కూల్ డీన్ అడ్వైజర్స్ బోర్డు సభ్యురాలిగా కొనసాగుతున్నారు. గతంలోనూ పలు సంస్థల్లో బోర్డు మెంబర్‌గా ఉన్నారీ సూపర్ ఉమన్.

**సేవకు సత్కారం ...**
వైద్యారోగ్య, ఔషధ రంగాల్లో చేస్తోన్న కృషికి గుర్తింపుగా ఇదివరకే ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు స్వాతి. ❑

# క్యాప్సికంలో పోషకాలెన్నో..

చాలామంది మొహం చిట్లించుకుంటూ తినే కూరగాయల్లో 'క్యాప్సికం' కూడా ఒకటి. ఇది పెద్ద సైజు మిరపకాయను పోలి ఉండడంతో కొంతమంది కారంగా ఉంటుందేమోనని తినకుండా ఉండిపోతారు. కానీ క్యాప్సికం అసలు కారమే ఉండదు. పైగా ఇందులో శరీరానికి కావలసిన విటమిన్ సి,



పీచు, యాంటీఆక్సిడెంట్లు.. తదితర పోషకాలు, ఇతర ఖనిజాలు అధికంగా లభిస్తాయి. కాబట్టి కనీసం ఇప్పటి నుంచైనా ఇంట్లో క్యాప్సికం కూర చేసినప్పుడు మొహం చిట్టించకుండా హ్యాపీగా తినేయండి. ఇంతకీ ఇందులో ఉండే పోషకాలేంటో చూద్దాం రండి..

**క్యాలరీలు తక్కువ...**
క్యాప్సికంలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి ఇది తింటే బరువు పెరుగుతామనే భయం ఉండదు. అలాగే ఇది శరీరంలోని కొవ్వును కరిగించి జీవక్రియల్ని వేగవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. కాబట్టి దీన్ని సలాడ్ల రూపంలో, కూరల్లో వేసుకుని తినడం మంచిది.

**గుండెకు రక్షణగా...** గుండె ఆరోగ్యాన్ని పెంచడంలోనూ క్యాప్సికం పాత్ర కీలకమే. కొవ్వు పేరుకుపోవడం వల్ల రక్తనాళాల్లో, ధమనుల్లో బ్లాకేజ్‌లు ఏర్పడకుండా గుండెకు రక్షణనిస్తుంది. గుండెను సురక్షితంగా ఉంచుకునేందుకు ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ప్రతిరోజూ తింటే బోర్ కొడుతుంది కదా! అంటారా?



అయితే ఇతర కూరగాయల్లో కూడా దీన్ని వేసుకుని తినచ్చు. అలాగే క్యాప్సికంలో ఉండే క్యాప్సాయిసిన్స్ అనే సమ్మేళనం శరీరంలో కార్సినోజెన్ అభివృద్ధిని నిరోధిస్తుంది. ఫలితంగా క్యాన్సర్ రాకుండా జాగ్రత్తపడచ్చు.

**అదుపులో మదుమేహం....** మదుమేహం సమస్యతో బాధపడుతున్న వారికి రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉండవు. ఇది చాలా ప్రమాదకరం. మరి దీన్ని వెంటనే అదుపు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. క్యాప్సికం రక్తంలోని చక్కెర స్థాయుల్ని.. తద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుంది. అలాగే ఇందులో క్యాలరీలు, కొవ్వులు చాలా తక్కువ మొత్తంలో ఉండడం వల్ల



శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయులు పెరుగుతాయనే బయం ఉండదు.

**ఆందోళనను తగ్గిస్తుంది....** కొంతమంది చిన్న చిన్న విషయాలకే ఆందోళన చెందుతుంటారు. దీంతో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది తగ్గాలంటే క్యాప్సికం తినాలి. ఎందుకంటే ఇందులో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం ఆందోళనను, ఉద్రేకాన్ని తగ్గించి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తాయి.

**కంటికి మంచిది...** క్యాప్సికంలో ఉండే విటమిన్ ఎ వల్ల కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే చర్మంపై ఏర్పడే దద్దుర్లు, మొటిమలు వంటివి తొలగించడంలో కూడా ఇది.

**కండరాలు దృఢంగా...**
పొటాషియం అధికంగా లభించే ఆహార పదార్థాల్లో క్యాప్సికం ఒకటి. ఈ ఖనిజం శరీరంలో ఖనిజాల స్థాయుల్ని బ్యాలన్స్ చేయడంలో సహకరిస్తుంది. అలాగే పొటాషి యం వల్ల బిపి అదుపులో ఉండడంతోపాటు కండరాల పనితీరు మెరుగుపడుతుంది.

**జీర్ణవ్యవస్థ పటిష్టం..**
కొంతమందికి తిన్న ఆహారం జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్య.. లాంటి జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వాళ్లు క్యాప్సికంను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. ఎందుకంటే దీనికి జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఏ సమస్యనైనా నయం చేసే శక్తి ఉంది. ❑


# మంగళూరు బోండా



**కావలసిన పదార్థాలు :**
మైదా-కప్పు, వరిపిండి-అర స్పూను, అల్లం ముక్కలు-స్పూను, పచ్చిమిర్చి ముక్కలు-అరస్పూను, కరివేపాకు, కొతిమీర తరుగు- రెండు స్పూన్లు, పచ్చి కొబ్బరి తురుము-కప్పు, పుల్ల పెరుగు - అరు స్పూన్లు, చక్కెర-స్పూను, సోడా-చిటికెడు, నీళ్లు, నూనె.

**తయారు చేసే విధానం :** ఓ గిన్నెలో మైదా, వరిపిండి, పుల్ల పెరుగు, అల్లం ముక్కలు, కొత్తిమీర, కరివేపాకు, అల్లం, కొబ్బరి, ఉప్పు, చక్కెర బాగా కలపాలి. కాస్త జోరుగా ఉండేందుకు కొద్దిగ నీళ్లను కలిపి మూత పెట్టి మూడు గంటలు పక్కన బెట్టాలి. ఆ తరవాత పాన్‌లో నూనెను కాచి ఈ పిండిని బోండాల్లా నూనెలో వేసి తీస్తే సరి.

**చెలి చిట్కా**
చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.



# పిల్లలకు కోపం వచ్చిందా..

కొంత మంది పిల్లలు తల్లిదండ్రుల మాట లెక్క చేయకపోయినా పట్టలేని కోపమొస్తుంది. వెంటనే చేతిలో ఉన్న ఏ వస్తువునైనా విసిరి కొడతారు. అంతలోనే బాధ పడతారు కోపాన్ని ఎలా అదుపు చేయాలో తెలుసుకోవాలంటున్నారు నిపుణులు.



ఎదుటి వ్యక్తులు మర్యాదనివ్వకపోయినా, నిర్లక్ష్యం చేసినా, మాట వినకపోయినా వెంటనే కోపమొస్తుంది. సకాలంలో దీన్ని సమన్వయం చేయలేకపోతే ఎన్నో అనర్థాలకు దారి తీసే ప్రమాదం ఉంది. కోపం అనేది భావోద్వేగాలకు ప్రతిరూపం. ఇలా కోపం రాకపోయినా అది మరొక అనారోగ్యంగా మారే అవకాశం ఉంది. కోపాన్ని నియంత్రించుకోవడం కన్నా, దాన్ని హుందాగా వ్యక్తీకరించే మార్గాల్ని తెలుసుకుని ఆచరించడం మంచిదంటున్నారు నిపుణులు. అవధుల్లేని ఆవేశం, గోడకేసి చేతిని గుద్దుకోవడం, చేతిలో ఏదుంటే దాన్ని విసిరి కొట్టడం, నోటికొచ్చినట్టు మాట్లాడటం వంటివి చేయకపోతే మంచిది.

**గుర్తించాలి..** ఎటువంటి సందర్భాల్లో కోపం వస్తుందో గుర్తించాలి. అటువంటప్పుడు సంభాషణ పొడిగించద్దు. ఆ కాసేపు మౌనంగా ఉండాలి అక్కడి నుంచి నాలుగడుగులు దూరంగా వెళ్తే, ఎమోషనల్ ఎనర్జీ తగ్గుముఖం పడుతుంది. ఆ తర్వాత ఒంటరిగా, ప్రశాంతంగా ఆలోచించాలి. అసలు సమస్య ఎక్కడ పుట్టింది. చర్చ ఎలా సాగింది, పరిస్థితి ఇలా మారడానికి కారణాలు.. వంటివన్నీ సమీక్షించుకోవాలి. ఈ విరామం మనసును లోతుగా ఆలోచించేలా చేసి, కోపానికి సరైన కారణాన్ని తెలిసేలా చేస్తుంది. తప్పు ఎవరివైపు ఉందో తెలుసుకోవచ్చు. ఆవేశాన్ని ప్రదర్శించినందుకు అవతలి వారిని క్షమించమని అడగడంతో ఆవేశం చోటులో ప్రశాంతత నెలకొంటుంది.

**భావాలను..**
ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కోపం నియంత్రణలోకి రావడం లేదంటే మనసు ఆలోచించే స్థాయికి చేరుకోలేదని అర్థం. ఆ సమయంలో వచ్చే ఆలోచనలు, భావోద్వేగాలను ఓ కాగితంపై రాయాలి. ఎవరిపై కోపం వచ్చిందో, ఎందుకొచ్చిందో వంటి వాటికి అక్షర రూపమివ్వాలి. ఇలా చేసినప్పుడు కోపం స్థాయి తగ్గి, మెదడు ప్రశాంతంగా ఆలోచించే స్థితికి చేరుతుంది.

**నిర్ణయాలొద్దు..** సందర్భమేదైనా కోపం వచ్చినప్పుడు ఎదుటి వారితో చర్చ కొనసాగించొద్దని, కాసేపాగి మాట్లాడదామని చెప్పాలి. ఆ కొంతసేపు ఒంటరిగా ఉండటానికి ప్రయత్నించాలి. నెమ్మదిగా ఒత్తిడి దూరమవుతుంది. ఇటువంటప్పుడు ఆత్మనింద వద్దు. మనసుతో మాట్లాడటానికి ప్రయత్నిస్తే, పరిష్కారం దొరుకుతుంది. కోపంలో నిర్ణయాలు తీసుకోకుండా, కొస్తంత విరామం తర్వాత తిరిగి ఆలోచించి అడుగేయాలి. ❑

# సకాలంలో నిర్ణయం..

**ఆఫీస్‌లో ఉద్యోగుల ఎంపికలో కొంత మంది మహిళలు చేసే తాత్సారంతో సంస్థకు ఇబ్బంది కలుగుతూ ఉంటుంది. ఇలా నిర్ణయం తీసుకోవడానికి గంటలూ, రోజులు వెచ్చిస్తే, అది స్థాయిని తగ్గించడమే కాదు, ఉద్యోగానికే ప్రమాదం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.**

**ఉద్యోగ బాధ్యతలు** నిర్వర్తించేటప్పుడు వేసే ప్రతి అడుగూ అప్రమత్తంగా ఉండాలి. అంతే వేగంగానూ.. అడుగులేయాలి. ఎక్కువ సమయాన్ని వృథా కానివ్వకుండా విలువైన నిర్ణయాన్ని అందించాలి. అప్పుడే సామర్థ్యం ఉన్న ఉద్యోగిగా పేరు పొందొచ్చు. విధుల్లోనూ నిరూపించుకోవచ్చు. ఉద్యోగులను ఎంపిక చేసే మేజర్ స్థాయిలో మీరున్నప్పుడు అర్హతతోపాటు నైపుణ్యాలున్న వారిని తేలికగా గుర్తించి వారిని చేర్చుకోవడంలో ఆలస్యం చేయకూడదు. వేగంగా ఆలోచిస్తూ, అవతలి వారి సామర్థ్యాలను వెంటనే గుర్తించగలిగేలా ఉంటేనే మీవల్ల సంస్థకు ప్రయోజనమెక్కువ.

**ఆలోచనలో...** సమయానికి తగినట్లుగా, విశ్లేషణాత్మకంగా అలాగే వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కొత్తగా చేపట్టే ప్రాజెక్టును తీసుకోవాలా వద్దా అనే అధికారం మీకిచ్చినప్పుడు వీలైనంత త్వరగా నిర్ణయం చెప్పగలగాలి. ఆ అంశంపై కూలంకషంగా పరిశోధన చేస్తే పూర్తి అవగాహన పొందొచ్చు. దీంతో ధైర్యంగా ముందడుగు వేయొచ్చు. అలాగే బృందంతో కలిసి ఆలోచించడం మంచిది. ఎందుకంటే ఈ ప్రాజెక్టును వాళ్లతోనే కలిసి చేయాల్సి ఉంటుంది. అందుకే వారేం చెబుతున్నారో వినాలి. మీ అభిప్రాయమే కాకుండా, కొన్ని చోట్ల సహచరుల అభిప్రాయాల్నీ, ఆలోచనల్నీ తీసుకుంటూ ఉండాలి. ఏదైనా అంశంపై



త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సినప్పుడు గడువుని నిర్దేశించుకోవాలి. దాని ప్రకారం ఓ ప్రణాళిక వేసుకోవాలి. సంస్థకు సంబంధించి బయట నుంచి ఏదైనా ఆర్డరు తీసుకోవాల్సినప్పుడు దాని వల్ల ప్రయోజనాలు ఎక్కువా, తక్కువా అని వేగంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత ఆర్డరు దొరకకపోవచ్చు. దీనివల్ల సంస్థకు నష్టం రావొచ్చు. ఇటువంటప్పుడు ఆ ఆర్డరు ఎంతవరకు ఉపయోగపడుతుందో గుర్తించగలగాలి. దీనికి నిపుణులతో చర్చించాలి. మీ బృందంతో మాట్లాడి, మీ నిర్ణయాన్ని త్వరగా చెప్పగలగాలి. అప్పుడేన సామర్థ్యం, వేగంగా ఆలోచించగలిగే నైపుణ్యాలు అలవడతాయి. ❑

# శ్రీమహాలక్ష్మి అనుగ్రహం


ఆధ్యాత్మికం



సంపదలకు అధినేత్రి శ్రీ మహాలక్ష్మి. ఆ అమ్మవారి అనుగ్రహం ఎవరిపై వుంటుందో వారి జీవితాలు సాఫీగా నడిచిపోతాయన్నది భక్తుల విశ్వాసం. ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా వుంటాయి. సంపద వుంటే ఆరోగ్యంతో పాటు అన్ని సుగుణాలు కలుగుతాయి. సాగరమథనంలో ఉద్భవించిన లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువు తన హృదయేశ్వరిగా చేసుకున్నాడు. ఆమె కటాక్షం కోసం మనం అనేక పూజలు, వ్రతాలు చేస్తుంటాం. శుచి, శుభ్రత, నిజాయితీ కలిగిన ప్రదేశాల్లోకి ఆమె ప్రవేశిస్తుంది. శ్రీమహావిష్ణువును పూజించే వారిని అనుగ్రహిస్తుంది. అందుకనే శ్రీరామ అవతారంలో కొదండరామునికి ఇతోధిక సేవలందించిన విభీషణుడు, హనుమంతుడికి భవిష్యత్ బ్రహ్మ వరాన్ని ఇచ్చింది. అమ్మవారు కావడం విశేషం. గృహంలో ప్రశాంతత, మహిళలను గౌరవించడం, తెల్లవారు ఝామునే లేవడం, పూజాధికాలను క్రమం తప్పకుండా జరపడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహానికి పాత్రులు కావచ్చు. ఇంటికి సిరి ఇల్లాలు ఆమె వయనస్సును ఎటువంటి పరిస్థితుల్లో నొప్పించకూడదని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి. ఆమె కంట తడి పెడితే లక్ష్మి వెళ్లిపోతుంది. అమ్మ కటాక్షం కోసం అగస్త్యచ మహాముని ప్రవచించిన లక్ష్మీదేవి స్తోత్రం, ఆదిశంకరాచార్యులు ఐదేళ్ల వయస్సులో పఠించిన కనకధార స్తోత్రాం, లక్ష్మీదేవి అష్టోత్తరాలను ప్రార్థన చేయాలి. మనకున్న దానిలో దానం చేయాలి ఇలా చేసేవారికి శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం ఎల్లప్పుడూ వుంటుంది. ❑

# మేకులు కొట్టకుండానే ..

హ్యాండ్ బ్యాగులు, దుస్తులు మరేవైనా వస్తువులు గోడ లేదా తలుపులకు తగిలిస్తే అడ్డు లేకుండా ఉంటాయి. కానీ




మేకులు కొట్టడం పెద్ద సమస్య. కొడితే గోడలు అందమూ తగ్గుతుంది. దీనికి పరిష్కారమే 'డోర్ హుక్ హ్యాంగర్'. దీనికోసం మేకులు కొట్టక్కర్లేదు. ఎదురుగా కనిపిస్తూ చిరాగ్గానూ ఉండవు. తలుపునకు తగిలిస్తే సరిపోతుం ది. దీనికి 6 నుంచి 9 కొక్కే లుంటాయి. తలుపు వెనుక ఉంటుంది కనుక గది శోభ తగ్గదు. అవసరమూ తీరుతుంది. ❑

## కేన్‌మామను కొనేవారెవరు?



**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు టి20ల సిరీస్‌లో కివీస్‌జట్టు ఓడిపోయిన నేపథ్యంలో వచ్చేనెల 23వ తేదీ జరిగే ఐపిఎల్ మినీ వేలంలో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్‌విలియమ్సన్‌ను ఎవరు కొంటారన్న సందేహాలు పెరుగుతున్నాయి. ఐపిఎల్ గురించి కేన్‌మామనే మీడియా ప్రతినిదులు ప్రశ్నిస్తే స్పందించిన కేన్ విలియమ్సన్ అదంతా నాచేతుల్లో ఉండదుకదా ఆజట్లు తమకు తమ జట్టుకు ఏంకావాలో అదే వెదుక్కొంటారు. ఆస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుంటారు. అలాంటివన్నీ అక్కడేజరుగుతాయి. నేను వేచి చూడటం తప్ప ఏమీ చెయ్యలేను కదా అని జవాబిచ్చాడు. మినీవేలానికిముందు కేన్‌మామను సన్‌రైజర్స్ జట్టు వేలానికి వదిలేసింది. తన కెప్టెన్సీలో గత ఏడాది ఆరెంజ్ ఆర్మీ పెద్దగా రాణించలేదు. ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరింటిలోనే నెగ్గింది. కేన్‌మామకూడా అంతగా రాణించలేదు. జట్టును నడిపించాల్సిన కెప్టెన్ అయినా 19.64 సగటుతో కేవలం 216 పరుగులుమాత్రమేచేసాడు. వీటిలో ఒక అర్ధశతకం ఉంది. మిగిలినమ్యాచ్‌లన్నీ కలిపి కేన్‌మామచేసింది 160ప్లస్‌పరుగులే. పేలవంగా ఆడటం వల్లనే ఆతడిని సన్‌రైజర్స్ వదిలించుకుంది. ఆతనితో పాటు రూ.10 కోట్లుపెట్టి కొన్న నికోలస్ పూరన్‌ను కూడా వదిలేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో ఎంతమాత్రం నికోలస్ రాణించలేదు.



## జిమ్‌లో బోల్డ్‌గా కోహ్లీ కసరత్తులు

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌తర్వాత విశ్రాంతి తీసుకున్న విరాట్‌కోహ్లీ కొద్దిరోజులపాటు కుటుంబంతో సంతోషంగా గడిపి త్వరలోనే బంగ్లాదేశ్ టూర్‌కు సిద్ధం అవుతున్నాడు. ఈనేపథ్యంలో జిమ్‌లో కోహ్లీ చెమటోడుస్తూ ఫిట్‌నెస్‌పై శ్రద్ధపెట్టాడు. జిమ్‌సెషన్‌లో పాల్గొన్న విడియోను విరాట్ ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. ట్రెడ్‌మిల్‌పై పరిగెడుతూ చొక్కా విప్పి బరువులను లాగుతున్న దృశ్యాలను కోహ్లీ అభిమానులకు చూపించాడు. ఈ విడియోకు కోహ్లీ ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. కోహ్లీ సహచరుడు సూర్యకుమార్ యాదవ్‌అయితే చిరుత ఎమోజీని పోస్టుచేసి మాజీ కెప్టెన్‌ను చిరుతతో పోల్చాడు. కండలు తిరిగే దేహం సొంతంచేసుకున్న కోహ్లీ శాకాహారి కావడం గమనార్హం. ఒకప్పుడు బటర్‌చికెన్‌ను ఇష్టంగా ఇనత్న విరాట్ నాన్‌వేజ్‌మానేశాక కూరగాయలు ఎక్కువ తింటున్నాడు. గుడ్లు, రెండుకప్పుల కాఫీ, క్వినోవా, స్పినాక్‌తోపాటు దోసెలు ఆహారంగా తీసుకుంటున్నట్లు తెలిపాడు. 2018 దక్షిణాఫ్రికా పర్యటనలో కోహ్లీకి సెర్వికల్ స్పైన్ సమస్య వచ్చింది. ఈ సమస్య తీవ్రంగా ఇబ్బందిపెట్టి సరిగా నిద్రపట్టేదికాదని అందువల్లనే మాంసాహారం మానేసానని ఎంతో ఉపకరించిందన్నాడు.



# కెనడాపై బెల్జియం విజయభేరి

### గెలిచే ఛాన్స్ వినియోగించుకోలేని కెనడా

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో కెనడా బెల్జియం జట్లమధ్య జరిగిన పోటీలో బెల్జియం విజేతగా నిలిచింది. ఆట ప్రారంభంనుంచీ తన జోరుచూపించిన కెనడా జట్టు చివరికి వాటిని గోల్స్‌గా మలుచుకోలేకపోయింది. అదేసమయంలో తమకు దక్కిన ఛాన్స్‌ను బెల్జియం ప్లేయర్ మిచీ బాట్సుషాయి గోల్స్‌గా మలిచాడు. దీనితో తొలి అర్ధభాగం చివరికి బెల్జియం 1:0తో ఆధిక్యతంతో నిలిచింది. అంతకుముందు బెల్జియం ఆటగాడు యానిక్ కారస్కో బాక్సులోచేసిన తప్పువల్ల ఆతనికి ఎల్లోకార్డుచూపించడంతో కెనాడాకు పెనాల్టీకిక్‌కూడా లభించింది. అయితే బెల్జియం గోల్‌కీపర్ థిబాట్ కర్టాయిస్ ముందుకు ఉరికి గోల్ అడ్డుకున్నాడు. ఈ ఛాన్స్‌ను కెనడా ఉపయోగించుకోలేకపోయింది. తొలి అర్ధభాగంలో అధిక్యంతోనిలిచిన బెల్జియం జట్టు రెండో హాఫ్‌లో కూడా అదే రెట్టించిన ఉత్సాహంతో నిలిచింది. ఫస్టాఫ్‌తో పోలిస్తే ఆటతీరుకూడా మెరుగుపరుచుకున్నారు. కెనడా కూడా తీవ్రస్థాయిలోనే పోరాడింది కానీ గోల్స్ చేయలేకపోయింది. ఈవిజయంతోగ్రూప్‌ఎఫ్‌లో తొలివిజయంసాధించిన జట్టుగా బెల్జియం నిలిచింది. ఫిఫా వరల్డ్‌కప్ గ్రూప్‌దశలో వరుసగా ఎనిమిది విజయాలు సాధించిన జట్టుగా బ్రెజిల్ రికార్డును బెల్జియం సమంచేసింది. జట్టు మిడ్‌పీల్డర్ డిబ్రూన్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. ఈగ్రూప్లఓమూడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు ఈగ్రూప్‌లో క్రోయేషియా, మొరాకోలు కూడా తలపడ్డాయి. కానీ ఈ మ్యాచ్‌డ్రాగా ముగిసింది. దీనితో రెండుజట్లకు చెరొకపాయింట్ లభించింది.

# కామెరూన్‌పై స్విట్జర్లాండ్ గెలుపు



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ పోటీల్లో స్విట్జర్లాండ్ బోణీ కొట్టింది. గ్రూప్‌జిలో భాగంగా గురువారం కామెరూన్‌తోజరిగిన మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ 1:0తో విజయంసాధించింది.మ్యాచ్‌లో తొలి అర్ధభాగం ఎలాంటి గోల్‌లేకుండానే ముగిసింది. అయితే రెండో అర్ధభాగం మొదలైన కాసేపటికే ఆట 47వ నిమిషంలో స్విట్జర్లాండ్ ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సహచర ఆటగాడినుంచి వచ్చిన సూపర్‌పాస్‌ను చక్కగా వినియోగించుకుని గోల్‌చేసాడు. దీనితో స్విట్జర్లాండ్ 1:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత పలుమార్లు రెండుజట్లు అటాకింగ్ స్థాయిలో ఆడినా మరో గోల్‌రాలేదు. నిర్ణీత సమయం ముగిసాక ఇచ్చినఅదనపు సమయంలోకూడా స్విట్జర్లాండ్‌కు గోల్‌ఛాన్స్ వచ్చినా మిస్‌చేసుకుంది. ఈలోగా గడువుపూర్తికావడంతో స్విట్జర్లాండ్ విజేతగా నిలిచింది. అయితే మ్యాచ్‌లో గోల్ కొట్టినా జట్టులోని ఆటగాడు బ్రీల్ ఎంబోలో తన సక్సెస్‌ను ఎంజాయ్‌చేయలేకపోయాడు. కారణం ఆతడు కామెరూన్ వాస్తవ్యుడు కావడం. తన సొంతదేశంపైనే గోల్‌కొట్టిన ఎంబోలో కామెరూన్‌లోనే పుట్టిపెరిగాడు. పరిస్థితుల ప్రభావంతో స్విట్జర్లాండ్‌కు వచ్చాడు. అక్కడే ఫుట్‌బాల్‌కెరీర్‌ప్రారంబించి ఇపుడు స్విట్జర్లాండ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అందుకే గోల్‌చేసినా సొంతదేశంపై గోల్‌రావడంతో సెలబ్రేట్‌చేసుకోలేకపోయాడు.

# కివీస్‌తో నేడు వన్డేసిరీస్‌కు భారత్‌జట్టు రెడీ



**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌కోసం భారత్ జట్టు సిద్ధం అవుతోంది. కెప్టెన్‌గా శిఖర్‌ధావన్‌సేన ఇప్పటికే ఆక్లాండ్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించింది. టి20లకు కెప్టెన్‌గా ఉన్న హార్థిక్ పాండ్యా వన్డేలకు ఎంపిక కాలేదు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్‌లకు వన్డేజట్టులో స్థానం ఇవ్వలేదు. వన్డేసిరీస్‌లో భారత జట్టును శిఖర్‌దావన్ నడిపిస్తున్నాడు. ఈనేపథ్యంలో ఓపెనర్లుగా ధావన్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌లు వస్తారనిఅంచనా. ఇక బౌలింగ్‌లోకూడా మార్పులు జరుగుతాయి. భువీ, హర్షల్‌పటేల్‌ల స్థానాల్లో శార్థూల్ ఠాకూర్, దీపక్‌చాహర్‌లు ఉంటారని చెపుతున్నారు. అదేసమయంలో ఉమ్రాన్ మాల్లిక్ వన్డేల్లో అరంగేట్రంచేయవచ్చనికూడా అంచనా. ప్రధాన స్పిన్నర్‌గాయుజువేంద్రచాహల్ ఉంటాడు. రెండోస్పిన్నర్‌గా దీపక్ హుడాను ఆడిస్తారని చెపుతున్నారు. దాంతో వాషింగ్టన్‌సుందర్‌కు నిరాశతప్పదు. సంజుశాంసన్ తన చివరి అంతర్జాతీయ సిరీస్‌ను దక్షిణాఫ్రికాతోజరిగే వన్డేసిరీస్‌లో ఆడాడు. మూడు మ్యాచ్‌ల్లోనూ నాటౌట్‌గా నిలిచాడు. అయినా శాంసన్‌కు మళ్లీ ఛాన్స్ రాలేదు. కివీస్‌తోముగిసిన మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో బెంచ్‌కే పరిమితం అయ్యాడు. అదేసమయంలో వరుసగా విఫలం అవుతున్న రిషబ్‌పంత్‌కు ఛాన్స్‌లు ఇస్తున్నారు. ఇదే ఇపుడు విమర్శలకు తావిస్తోంది. కనీసం వన్డేసిరీస్‌లో అయినా శాంసన్‌కు ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈక్రమంలో పంత్‌వైపే ఉంటారా లేక శాంసన్‌ను ఆడిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. ఆక్లాండ్‌లో వర్షం పడేసూచనలున్నాయి. అయితేశుక్రవారం అంతగా ఉండకపోవచ్చని వాతావరణ శాఖప్రకటించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్‌అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, సంజూసామ్సన్, రిషబ్‌పంత్, దీపక్‌హుడా, శార్థూల్‌ఠాకూర్; దీపక్ చాహర్, అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని అంచనా.

# పసికూనపై చెలరేగిన స్పెయిన్

### 7:0తో మ్యాచ్ గెలుపు



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచ కప్‌పోటీల్లో స్పెయిన్‌జట్టు చెలరేగింది. పసికూన కోస్టారికాను 7 గోల్స్‌తో చిత్తుచేసింది. అంతకుముందు ఇదే గ్రూప్‌లో బలమైన జర్మనీకి జపాన్‌షాకిచ్చింది. ఈ తర్వాత జరిగిన మ్యాచ్‌ను స్పెయిన్ సీరియస్‌గా తీసుకుంది. కోస్టారికాకు ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకూడదని ముందునుంచే చెలరేగింది. మ్యాచ్ మొదటి అర్థభాగంలో బంతి 85శాతం స్పెయిన్ ఆటగాళ్లవద్దనే ఉందంటే వాళ్లు ఎంత దూకుడుచూపించారో తెలుస్తోంది. స్పెయిన్ చివరగా ఆడిన ఐదు మ్యాచ్‌లో నాలుగు విజేతగా నిలిచి ఒక్కమ్యాచ్‌లో ఓడింది. అదేజోరును ప్రపంచకప్‌లోకూడా కొనసాగించేందుకు నిర్ణయించింది. కోస్టారికా కూడా తక్కువేమీ తినలేదు. చివరి ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింట గెలిచి ఒకటి డ్రాచేసుకుంది. ఈ ప్రపంచకప్‌లోకూడా పెద్ద ఆఫ్‌సెట్‌లు చూపించాలని భావించినా వారి జోరుకు స్పెయిన్ కళ్లెంవేసింది. స్పెయిన్‌కెప్టెన్ లూయిస్ ఎన్రిక్ ఆలోచించిన తర్వాతనే ఆడేజట్టును ఎంపికచేసుకున్నాడు. జట్టును వరల్డ్‌కప్ చివరిదశకు తీసుకెళ్లేందుకు వ్యూహాత్మకంగా ఉన్నాడు. ఆటమొదలైన 11 నిమిషాల్లోనే స్పెయిన్ తొలిగోల్‌చేసింది. కోస్టారికా తేరుకునేలోపే మరో రెండు గోల్స్‌చేసింది. తొలి అర్థభాగం 3:0తో ఆధిక్యంలో ఉంది. భారీ ఆధిక్యం సాధించాక స్పెయిన్ కొంత నెమ్మదిస్తుందని కోస్టారికాకు ఊరటకలుగుతుందని భావించినా స్పెయిన్‌జట్టు వేరే ప్లాన్‌తో బరిలోకి దిగింది. రెండో అర్థభాగంలో ఎడాపెడా గోల్స్‌కోసం ప్రయత్నించింది. ఒకరితర్వాత ఒకరుగా స్పెయిన్ ఆటగాళ్లు గోల్స్‌కోసం ప్రయత్నించారు. చివరకు రెండో అర్థభాగంలో మరో నాలుగు గోల్స్ పూర్తిచేసారు. మ్యాచ్‌ను 7:0తో ముగించి మిగిలిన జట్లకు హెచ్చరికలు పంపించింది. స్పెఇయన్ ఆటగాళ్లలో ఆరుగురు ఈఏడు గోల్స్‌చేసారు.

# విక్రయానికి బిస్లరీ కంపెనీ



**న్యూఢిల్లీ, నవంబరు 24:** ప్రముఖ ప్యాకేజ్డ్ వాటర్ వ్యాపార సంస్థ బిస్లరీని విక్రయించనున్నట్లు ఆ కంపెనీ ఛైర్మన్ రమేష్ చౌహాన్ తెలిపారు. కొనుగోలుదారుల కోసం అన్వేషణ జరుగుతోందన్నారు. అందులో భాగంగా టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సహా మరికొన్ని కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే ఇప్పటికే టాటా గ్రూప్‌తో రూ.7వేల కోట్లకు డీల్ ఖరారైందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని ఆయన తేల్చి చెప్పారు. బిస్లరీ విక్రయానికి గత కారణాన్ని వివరిస్తూ తన కుమార్తె వ్యాపార నిర్వహణపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని, అందుకే దీన్ని నిర్వహించడానికి ఎవరో ఒకరి చేతుల్లో పెట్టాలి కాబట్టి అమ్మాలనుకుంటున్నట్లు కూడా ఆయన తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం చౌహాన్ తమ సాఫ్ట్ డ్రింగ్స్ వ్యాపారాన్ని బెవరేజెస్‌లో దిగ్గజ సంస్థ కోకా-కోలాకు విక్రయించారు. థమ్సప్, గోల్డ్ స్పాట్, సిట్రా, మాజా, లిమ్‌కా బ్రాండ్లను 1993లో కోకా-కోలాకు బదలీ చేశారు. ఇందులో థమ్సప్ ఇప్పటికే బిలియన్ డాలర్ బ్రాండ్‌గా అవతరించింది. 2024 నాటికి కల్లా మాజా కూడా ఈ మైలురాయిని అధిగమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2016లో బిస్లరీ ద్వారా చౌహాన్ తిరిగి సాఫ్ట్ డ్రింక్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టారు.

# ఉద్యోగులకు అమెజాన్ బెదరింపులు

**వాషింగ్టన్, నవంబరు 24:** భారత్‌లో తమ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను అమెజాన్ వేగవంతం చేసింది. ఈ నెల 30వ తేదీలోపు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కొంతమంది ఉద్యోగులను కోరింది. తద్వారా కంపెనీ అందించే బెనిఫిట్స్‌తో అమెజాన్‌ను విడిచి వెళ్లిపోవాలని చెప్పింది. అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా ఈ వారం దాదాపు 10వేల మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. భవిష్యత్తులో మరింత మందికి ఉద్వాసన పలికే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కంపెనీలో పని చేస్తున్న అనేక మంది భారతీయ ఉద్యోగులు స్వచ్ఛంద విభజన కార్యక్రమం (వీఎస్పీ)కోసం ప్లాన్ చేస్తున్నారు. కంపెనీ వారి ఒప్పందాన్ని ముగించే బదులు స్వచ్ఛందంగా రాజీనామా చేయ వలసిందిగా అమెజాన్ కూడా కోరుతోంది. అమెజాన్



ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ టీమ్‌లో ఎల్1 నుంచి ఎల్7 బ్యాండ్‌లో పని చేస్తున్న కొంతమంది భారతీయ ఉద్యోగులు కంపెనీ స్వచ్ఛంద విభజన కార్యక్రమానికి అర్హులు అంటూ ఒక నోటీసు అందుకున్నారు. దీన్ని కోరే ఉద్యోగులు ఈ నెల 30వ తేదీలోపు సంతకం చేయాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులోపు తమ సమ్మతి తెలిపేఉద్యోగులు కంపెనీ అందించేఇతర ప్రయోజనాలు పొందేందుకు కూడా అర్హులు అవుతారు. భారత కాలమానం ప్రకారం నవంబరు 30వ తేదీ ఉదయం 6.30 గంటలలోపు స్మార్ట్ ఫారమ్‌ల వచ్చే వీఎస్పీ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని అమెజాన్ స్పష్టంచేసింది. ఉద్యోగులు వీఎస్పీపై సంతకం చేసినట్లయితే వారు 22వారాల వరకు మూల వేతనం పొందేందుకు అర్హులు. అలాగే ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు ఒక వారం మూల వేతనం అందుకుంటారు. ఇన్సూరెన్స్ బెనిఫిట్ పాలసీ ప్రకారం ఆరు నెలల పాటు మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజీని లేదా దాని బదులుగా సమానమైన బీమా ప్రీమియం మొత్తాన్ని పొందేందుకు ఉద్యోగులు అర్హులు అవుతారు.

# భారత్‌కు అప్పగింతపై సుప్రీంకు వెళతా: నీరవ్ మోడీ!



**లండన్, నవంబరు 24:** పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ తనను భారత్‌కు అప్పగించాలన్న తీర్పును యుకే సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవడానికి అనుమతి కోరుతూ లండన్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. మానసిక అనారోగ్యం దృష్ట్యా తనను భారత్‌కు అప్పగించొద్దంటూ ఆయన చేసుకున్న విన్నపాన్ని ఇటీవలే కోర్టు తిరస్కరించిన విషయం విదితమే. ఆత్మహత్య చేసుకునే ముప్పు ఉందన్న కారణంతో నీరవ్‌ను భారత్‌కు అప్పగించకుండా ఉండడం సరికాదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.11వేల కోట్ల మేరకు మోసగించి నీరవ్ మోడీ బ్రిటన్‌కు పారిపోయిన విషయం విదితమే. నీరవ్‌ను భారత్‌కు అప్పగించడానికి సమ్మతిస్తూ గతేడాది అప్పటి హోంమంత్రి ప్రీతి పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నీరవ్ లండన్ హైకోర్టులో అప్పీల్ చేసుకున్నారు. ఈ అప్పీల్‌పై ఈ యేడాది ఆరంభం నుంచి విచారణ జరిపిన న్యాయస్థానం ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే హైకోర్టు తీర్పును 14 రోజుల్లోగా నీరవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉండడంతో తాజాగా ఆయన అందుకు అనుమతి కోరారు. అక్కడ కూడా ఆయనకు ప్రతికూల నిర్ణయం వెలువడితే యూరోపియన్ కోర్టు ఆఫ్ హ్యూమన్ రైట్స్ నుంచి 39వ రూల్‌ను కోరుకునే అవకాశం కూడా ఉంటుంది.

# ఐపిఓకు ధర్మజ్ కార్ప్ గార్డ్

**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఆగ్రో కెమికల్స్ తయారీ సంస్థ 'ధర్మజ్ కార్ప్ గార్డ్' ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ ఈ నెల 28 నుంచి మొదలు కానుంది. 30వ తేదీన ఇష్యూ ముగుస్తుంది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిగా3 రూ.216-237ను ప్రకటించింది. గరిష్ట ధర ప్రకారం చూస్తే ఈ ఐపిఓ ద్వారా కంపెనీ రూ.251 కోట్ల వరకు సమీకరించనుంది. రూ.216 కోట్ల విలువ చేసే షేర్లను తాజా జారీ ద్వారా, మరో 14.83 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనుంది. ఐపిఓ రూపంలో కంపెనీకి సమకూరే రూ.216 కోట్లను గుజరాత్‌లోని బరూచ్‌లో తయారీ కేంద్రం ఏర్పాటుకు వినియోగించనుంది. అలాగే మూలధన అవసరాలకు, రుణాలను చెల్లించేందుకు ఉపయోగించుకోనుంది. పురుగు మందులు, శిలీంధ్ర సంహారిణి రసాయనాలు, సూక్ష్మ ఎరువులు తదితర ఉత్పత్తులను ధర్మజ్ తయారు చేస్తోంది. 25కుపైగా దేశాలకు తన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.



# బీమా కంపెనీలకు ఐఆర్‌డిఎఐ ఆదేశాలు



**న్యూఢిల్లీ, నవంబరు 24:** ఔట్ పేషెంట్ (ఒపిడి), ఇతర సేవలను అందించేందుకు డాక్టర్ల నెట్‌వర్క్, ఇతర ఆరోగ్య రంగ నిపుణులతో రిజిస్ట్రీ ఏర్పాటు చేసుకోవాలని, బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డిఎఐ) కోరింది. 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద నేషనల్ హెల్త్ అథారిటీ ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ(హెచ్‌పిఆర్)ని ఏర్పాటు చేసింది. ఇందులో నమోదిత డాక్టర్లు, ఇతర ఆరోగ్య రంగ నిపుణుల వివరాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఆధునిక, సంప్రదాయ ఆరోగ్య సేవలను అందించేందుకు ఇది సాయపడుతుంది. సాధారణ, ఆరోగ్య బీమా కంపెనీలు కూడా పాలసీదారులకు ఒపిడి, ఇతర సేవలు అందించేందుకు వీలుగా, ఈ హెచ్‌పిఆర్ సాయంతో డాక్టర్లు లేదా ఆరోగ్య రంగ నిపుణులతో నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఐఆర్‌డిఎఐ తన ఆదేశాల్లో పేర్కొంది. మెడికల్ ప్రాక్టీషనర్ల గుర్తి, ధృవీకరణకు హెచ్‌పిఆర్ ఐడిని ఉపయోగించుకోవాలని సూచించింది.

# రిలయన్స్, టిసిఎస్, ఐటిసి కొనుగోళ్ల మద్దతు

**ముంబై, నవంబరు 24:** అంతర్జాతీయ సానుకూల సందేశాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు లాభాలతో రికార్డుల మోత మోగించాయి. సెన్సెక్స్ 62,252 పాయింట్ల వద్ద రికార్డు గరిష్టానికి చేరింది. నిఫ్టీ కూడా యేడాది గరిష్టానికి చేరింది. అలాగే బ్యాంకింగ్ షేర్లు లాభాలంతో బ్యాంకు నిఫ్టీ రికార్డు హైకి చేరింది. చివరి నిమిషాల్లో రిలయన్స్, టిసిఎస్, ఐటిసిల్లో కొనుగోళ్లు జోరందుకోవడంతో కూడా మార్కెట్లకు ఊతమిచ్చినట్లయింది. చివరికి సెన్సెక్స్ 762 పాయింట్లు పెరిగి 62,272 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 247 పాయింట్ల లాభంతో 18,514 పాయింట్ల వద్ద నిలిచింది. ముఖ్యంగా ఐటి, ఎఫ్ఎంసిజి రంగాల షేర్లు లాభాలతో సెన్సెక్స్ 62 వేల పాయింట్లు సునాయాసంగా అధిగమించింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అపోలో హాస్పిటల్స్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టిసిఎస్ వంటి షేర్లు లాప్ విన్నర్స్‌గా నిలిచాయి. బిస్లరీ కొనుగోలు వార్తలతో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ దాదాపు 4శాతం పెరిగింది. సిప్లా, కోల్ ఇండియా, కోటక్ మహీంద్రా, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. డాలరుతోమారకంలో రూపాయి విలువ 26పైసలు పెరిగి రూ.81.63 వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## కీస్టోన్‌కు లిస్టింగ్ జోష్

**ముంబై, నవంబరు 24:** గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టిన కీస్టోన్ రియల్టర్స్ రియాల్టీ రంగంలో వ్యాపారం నిర్వహిస్తోంది. ఈ కంపెనీ 'రుస్తోమ్‌జీ' బ్రాండ్ పేరుతో ఆస్తులను విక్రయిస్తోంది. ఈ నెల 14న ప్రారంభమైన ఈ ఐపిఓ 16న ముగిసింది. ఐపిఓలో కంపెనీ 86,47,858 షేర్లను ఆఫర్ చేయగా, 1,73,72,367 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. కీస్టోన్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఓ స్టాక్ మార్కెట్లలో గురువారం లిస్ట్ చేయబడింది. లిస్టింగ్‌తో పాటు ఇన్వెస్టర్లకు కంపెనీ మంచి లాభాలను అందించింది. ఎన్ఎస్ఇలో ఒక్కో




షేరు రూ.555 చొప్పున, బిఎస్ఇలో షేర్ రూ.541 చొప్పున లిస్టయింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో స్టాక్ రూ.568 మార్కుకు చేరింది. మార్కెట్లో లిస్టయిన తర్వాత స్టాక్ ప్రస్తుతం ఫ్లాట్‌గా కొనసాగుతున్నాయి. కీస్టోన్ రియల్టర్లు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.190 కోట్లకుపైగా సేకరించారు. యాంకర్ ఇన్వెస్టర్లు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, మోర్గాన్ స్టాన్లీ, సెంట్ కేపిటల్ ఒక్కొక్కటి 35శాతం వాటా కలిగి ఉన్నారు. యాంకర్ ఇన్వెస్టర్ పోర్షన్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్స్ ఆదిత్య బిర్లా మ్యూచువల్ ఫండ్, ఐడిఎఫ్‌సి మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేశాయి. వీటితోడు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా యాంకర్ ఇన్వెస్టర్లలో భాగంగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.